

ESTD: 1999

వుదయం

www.voodayam.com

సంబరాల జీవితం సౌభాగ్యాల సారభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
46 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

ఖమ్మం | 18-11-2026 బుధవారం | సంపుటి : 14 | సంచిక :37 | SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 1.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously published from Khammam, Hyderabad, Adilabad, Karimnagar, Guntur & Warangal | Follow us on

సాగునీటి ప్రయోజనాల దృష్ట్యా అనుమతులివ్వాలి

సమ్మక్క సాగర్ పూర్తికి మరో అడుగు

బ్యారేజీకి నిరభ్యంతర పత్రం జారీ చేయండి

సమ్మక్క సాగర్‌కు త్వరగా అనుమతులివ్వండి

విష్ణుదేవ్ సాయికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



రాయ్‌పూర్, నవంబర్ 17 (ఎఎంస్) :

ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై నిర్మించిన బహుళ ప్రయోజనాల సమ్మక్క సాగర్ బ్యారేజీకి వెంటనే నిరభ్యంతర పత్రం జారీ చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయిని కోరారు. నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి రాయ్‌పూర్‌లో విష్ణుదేవ్ సాయితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించి, అనుమతులు త్వరగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన విష్ణుదేవ్ సాయి నిరభ్యంతర పత్రం జారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశమున్న నేపథ్యంలో తెలంగాణలో నీటి అవసరాలు మరింత పెరుగుతాయని రేవంత్ రెడ్డి వివరించారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో గోదావరి జలాలను నిల్వ చేసుకునేందుకు అనుమతించడంతో పాటు, ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఇతర అనుమతుల మంజూరులోనూ సహకరించాలని కోరారు. తొలుత కాంతనపల్లి వద్ద ఈ ప్రాజెక్టును నిర్మించాలని ప్రతిపాదించగా, అక్కడ 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని అంచనా వేశారు. దీంతో 17 ఆదివాసీ గ్రామాలు ప్రభావితమయ్యే అవకాశం ఉండటంతో పాటు భద్రత, మౌలిక సదుపాయాలపైనా ప్రతికూల ప్రభావం పడుతుందని గుర్తించారు. ఈ సమస్యలను అధిగమించి ముంపు విస్తీర్ణాన్ని తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని తుపాకులగూడెంకు మార్చారు.

ప్రాజెక్టుపై అధ్యయనం నిర్వహించాలని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరడంతో తెలంగాణ ప్రభుత్వం గత ఏప్రిల్‌లోనే రూ.9.883 కోట్లను చెల్లించింది. ఐఐటీ ఖరగ్‌పూర్ తన అధ్యయన నివేదికను జూలై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి అందజేసింది. తుపాకులగూడెం వద్ద బ్యారేజీ నిర్మాణం వల్ల ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 33 ఎకరాలు మాత్రమే ముంపునకు గురవుతాయని ఈ నివేదికలో వెల్లడైంది. భారీ వరదలు సంభవించినప్పటికీ ముంపు ప్రాంతం వంద ఎకరాలకు మించదని అధ్యయనం స్పష్టం చేసింది. తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. పూర్తిస్థాయి నీటిమట్టం +83 మీటర్ల వద్ద 6.94 టీఎంసీల నీటిని నిల్వ చేసే సామర్థ్యం దీనికి ఉంది. కరువు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల్లో సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు గోదావరి జలాలను వినియోగించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి వివరించారు. ఛత్తీస్‌గఢ్ పరిధిలో అవసరమైన భూసేకరణ, పరిహారం, పునరావాసానికి సంబంధించిన వ్యయాన్ని నిబంధనల మేరకు భరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బ్యారేజీ నిర్మాణం పూర్తయినందున ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిరభ్యంతర పత్రాన్ని త్వరగా జారీ చేయాలని, మిగిలిన అనుమతుల ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని విష్ణుదేవ్ సాయిని కోరారు.

క్వాడ్ వేదికగా మోదీకి ట్రంప్ కితాబు



మనిలా: భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు కురిపించారు. మోదీ అత్యుత్తమ నాయకుడని, అవసరమైన సమయాల్లో కఠిన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఆయనకు ఉందని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా ఆయనకు విశేష గౌరవం ఉందని పేర్కొన్నారు. ఫిలిప్పీన్స్ రాజధాని మనిలాలో జరుగుతున్న క్వాడ్ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, జపాన్ ప్రధాని సనాయే తకాయిచి పాల్గొన్నారు. నలుగురు నేతలు కలిసి ఛాయాచిత్రం దిగిన అనంతరం ట్రంప్ మాట్లాడారు. కూటమిలోని దేశాలతో పాటు ఆయా దేశాల ప్రజలతోనూ తమకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ముగ్గురు దేశాధినేతలతో తనకు చాలాకాలంగా స్నేహం ఉందని చెప్పారు. మోదీ గొప్ప వ్యక్తి అని, పరిస్థితులకు అనుగుణంగా కఠినంగా వ్యవహరిస్తారని ప్రశంసించారు. జపాన్ ప్రధాని సనాయే తకాయిచి మరింత కఠినమైన నాయకురాలని వ్యాఖ్యానించారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ వైపు చూస్తూ, తామిద్దరం కూడా బాగానే ఉన్నామంటూ సరదాగా నవ్వించారు. క్వాడ్ దేశాల మధ్య పరస్పర స్నేహం, సహకారం మరింత బలపడిందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ బంధం భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. కూటమిలో భాగస్వాములుగా ఉన్న దేశాలు ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన దేశాల సరసన నిలుస్తున్నాయని అన్నారు. ఆస్ట్రేలియా, భారత్, జపాన్, అమెరికా దేశాలు క్వాడ్ కూటమిలో సభ్యులుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.

ఒలింపిక్స్ పతకాలే లక్ష్యంగా క్రీడా ప్రణాళికలు

ఖేలో ఇండియా విజయంతో క్రీడా రంగానికి కొత్త ఊపు

గ్రామీణ క్రీడా ప్రతిభకు ఖేలో ఇండియా వేదిక

తెలంగాణను దేశంలోనే అగ్రగామి క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దుతాం



హైదరాబాద్, నవంబర్ 17 (వుదయం) :

తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఖేలో ఇండియా యువజన క్రీడలు-2026 నిర్వహణ రాష్ట్ర క్రీడా రంగానికి గొప్ప అవకాశమని, గత ఏడు విడతల కంటే మెరుగ్గా ఎనిమిదో విడత పోటీలను నిర్వహించి తెలంగాణ ప్రత్యేకతను చాటాలని పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇన్వెస్ట్ తెలంగాణ, ఖేలో ఇండియా క్రీడల నిర్వహణపై ప్రముఖ క్రీడాకారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో క్రీడా ప్రాధికార సంస్థ అధ్యక్షుడు శివసేన రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్, క్రీడా ప్రాధికార సంస్థ ఉపాధ్యక్షురాలు, నిర్వహణ సంచాలకురాలు సోనిబాలాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ప్రముఖ క్రీడాకారులు జె.జె. శోభ, నీతా ఎల్. దాడ్వే, ఇస్మాయిల్ బేగ్, ఈషా సింగ్, అంబటి తిరుపతి రాయుడు, అగసర నందిని, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా, కల్నల్ నచ్‌తర్ సింగ్ జోహల్, బోరియా మజుందార్, నిఖత్ జరీన్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. ఖేలో ఇండియా పోటీలను తెలంగాణలో నిర్వహించే అవకాశం రావడం ఎంతటి గౌరవమో, వాటిని దేశంలోనే అత్యుత్తమంగా నిర్వహించడం అంతటి బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు ప్రధాన వేదికగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి గ్రామం నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎదిగేలా ప్రోత్సహించడంతో పాటు, అన్ని జిల్లాల్లో అత్యుత్తమ క్రీడా సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఒలింపిక్స్ పతకాలు సాధించే క్రీడాకారులను తయారు చేసే కేంద్రంగా తెలంగాణను నిలపాలన్నదే ప్రభుత్వ సంకల్పమని వివరించారు.

క్రీడా రంగానికి పెట్టుబడుల ఆకర్షణ

ఇన్వెస్ట్ తెలంగాణ కార్యక్రమం ద్వారా క్రీడా రంగానికి భారీగా పెట్టుబడులు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. ఆధునిక శిక్షణ కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మైదానాలు, క్రీడా పరికరాలు, క్రీడా శాస్త్రం, అనుబంధ రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు కల్పిస్తామన్నారు. క్రీడా రంగాన్ని కేవలం ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా ప్రైవేటు పెట్టుబడులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అంతర్జాతీయ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.


రూ.203.36 కోట్లతో మౌలిక వసతులు

ఖేలో ఇండియా పోటీల నిర్వహణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.203.36 కోట్లు కేటాయించడం పట్ల మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మకథ ఆవిష్కరణలో రాహుల్ చమత్కారాలు



న్యూఢిల్లీ, నవంబర్ 17 (ఎఎంస్) : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ ఆసక్తికర అనుభవాన్ని వెల్లడించారు. తన తల్లిదండ్రులు సోనియాగాంధీ, మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ తొలిసారి పరిచయమైన కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలోని ఓ భోజనశాలను తన ప్రేయసితో కలిసి సందర్శించినట్లు తెలిపారు. అయితే అక్కడి ఆహారం మాత్రం తనకు ఏమాత్రం నచ్చలేదని నవ్వులు పూయించారు. సోమవారం దిల్లీలో జరిగిన సోనియాగాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రాహుల్‌గాంధీ ఈ విషయాలను పంచుకున్నారు. చాలా ఏళ్ల తర్వాత కేంబ్రిడ్జ్‌కు వెళ్లినప్పుడు తన ప్రేయసిని విశ్వవిద్యాలయ భోజనశాలకు తీసుకెళ్లినట్లు చెప్పారు. అక్కడికి ఎందుకు తీసుకెళ్తున్నారో ఆమెకు తెలియదని, తన తల్లిదండ్రులు తొలిసారి కలుసుకున్న ప్రదేశాన్ని ఆమెకు చూపించాలన్నదే తన ఉద్దేశమని వివరించారు. అక్కడి సిబ్బందికి తన తల్లిదండ్రులు ఈ భోజనశాలలోనే పరిచయమయ్యారని చెప్పగా, వారు వెంటనే గుర్తుపట్టారని తెలిపారు. ప్రేమలో పడాలనుకునేవారు ఆ విశ్వవిద్యాలయ భోజనశాలకు వెళ్లవచ్చని, అయితే అక్కడి కోడి మాంసపు వంటకానికి మాత్రం దూరంగా ఉండాలని రాహుల్ సరదాగా సూచించారు. తన తల్లిదండ్రులకు అక్కడి భోజనం ఎంతో రుచిగా అనిపించిందని, కానీ తనకు మాత్రం ఏమాత్రం నచ్చలేదని చమత్కరించారు.



తెలంగాణ ప్రజల పోరాట ఫలితమే రాష్ట్ర ఏర్పాటు

సోనియా ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన ఏదీ?

కాంగ్రెస్ హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు



హైదరాబాద్, నవంబర్ 17 (వుదయం) :

సోనియాగాంధీ ఆత్మకథలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రస్తావన లేకపోవడంపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో ఆయన కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్రం సోనియాగాంధీ ఇచ్చిన భిక్ష కాదని, ప్రజల సుదీర్ఘ పోరాటం, త్యాగాల ఫలితమని స్పష్టం చేశారు. ఉద్యమ తీవ్రతకు భయపడే కాంగ్రెస్ రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించిందని, తెలంగాణ ఆకాంక్షలను ఆ పార్టీ ఎప్పుడూ రాజకీయ ప్రయోజనాల కోణంలోనే చూసిందని విమర్శించారు. రాష్ట్ర ఉద్యమ చరిత్రను కాంగ్రెస్ ఎన్నటికీ చెరిపివేయలేదన్నారు. మూసీ నదిలో పది టీఎంసీల నీటిని పారిస్తామని చెబుతున్న ప్రభుత్వం, ఆ నీటిని హైదరాబాద్ ప్రజల అవసరాలకు ఎందుకు వినియోగించకూడదని ప్రశ్నించారు. కరవు పరిస్థితులు నెలకొన్న సమయంలో మూసీ సుందరీకరణకు ప్రాధాన్యమివ్వడం అవసరమా అని నిలదీశారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు కాంగ్రెస్ నేతలకు గుర్తున్నాయో లేదోనని ఎద్దేవా చేశారు. ప్రజలు ప్రభుత్వ వైఖరిని నిశితంగా గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన సమాధానం చెబుతారని అన్నారు. చివరి వంద రోజుల్లో హడావుడి చేసి ప్రజలను మభ్యపెట్టవచ్చనే ధోరణితో కాంగ్రెస్ వ్యవహరిస్తోందని విమర్శించారు. గతంలో ఇలాంటి వైఖరికి ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వ సమర్పించిన ప్రాజెక్టుల సమగ్ర నివేదికలు వెనక్కి రావడమే పాలనా సామర్థ్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ మూడేళ్లలో పూర్తి చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ మాత్రమే సాధించగలిగిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి తనపై ఆరోపణలు చేసి రెండు నెలలు గడుస్తున్నా, తాను కోరిన ఎనిమిది వేల ఎకరాల వివరాలు ఇప్పటివరకు వెల్లడించలేదని అన్నారు. ముఖ్యమంత్రి మాటలకు ఇక ఎంతమాత్రం విలువ ఉంటుందని ప్రశ్నించారు. ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో ఉందని ప్రచారం చేసిన ముఖ్యమంత్రి, చివరకు అది 67 ఎకరాలేనని అంగీకరించారని గుర్తుచేశారు. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీయే ప్రధాన శత్రువని, ఆ పార్టీనే ప్రథమ విలన్‌గా అభివర్ణించారు.



వుదయం



యువత సామాజిక సేవలు, దైవభక్తికి ప్రాధాన్యత ఇవ్వాలి: కె. యమున

తార్నాక, నవంబర్ 17 :
యువత నిత్యజీవితంలో విద్య, ఉద్యోగ, ఇతర దైనందిన కార్యక్రమాలతో పాటు సామాజిక సేవలు, దైవభక్తికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ప్రముఖ న్యాయవాది, సామాజిక సేవకురాలు, జ్ఞాన నిధి సేవ ట్రస్ట్ అధ్యక్షురాలు కె. యమున కోరారు.కార్తీక మాసాన్ని పురస్కరించుకుని,16నవంబర్, 2026, న , నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, తార్నాక, లో, కార్తీక దీపోత్సవాన్ని, కె. యమునా అధ్వర్యంలో, అత్యంత ఘనంగా జరుపుకున్నారు.
ఈ సందర్భంగా కార్తీక మాసం విశిష్టతను, దీపారాధన ప్రాముఖ్యతను వివరించారు.కార్తీక మాసంలో శివకేశవులకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, నోములు, వ్రతాలు నిర్వహించడం వల్ల కోరుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమని తెలిపారు.
ఈ మాసములో మాత్రమే, విశిష్టమైన, వన భోజన కార్యక్రమాలు, సామూహకంగా, జరుపుకునే, సాంప్రదాయము ఉన్నది.
ఈ మాసంలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడంతో పాటు ఆకాశదీపం వెలిగించడం ఎంతో విశిష్టమైన ఆచారమని పేర్కొన్నారు.ఆకాశదీపం వెలిగించడం వల్ల పక్షులు, కీటకాలు సైతం ఆ దీపకాంతిని దర్శించుకుంటాయని పురాణ సంప్రదాయాల్లో పేర్కొనబడిందని వివరించారు. కార్తీక మాసంలో భక్తిశ్రద్ధలతో పూజలు, దీపారాధనలు చేయడం వల్ల పాపకర్మల నుంచి విముక్తి లభిస్తుందని పురాణ విశ్వాసమని తెలిపారు.
ఈ మాసంలో శివకేశవులను ఆరాధించడం వల్ల కీర్తి, ప్రతిష్ట, వివేకం, విజ్ఞానం, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల నమ్మకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మసన చెన్నప్ప, ప్రొఫెసర్ . టి. తిరుపతి రావు, , డా . మోహన్ రావు, జ్ఞాన నిధి సేవ ట్రస్ట్ , సభ్యులు ప్రేమలత, మంజుల, శ్రీదేవి, కుముదిని గారు, రమ, కామాక్షి , తదితరులు పాల్గొన్నారు.

కన్నవారికి కడుపుకోత, 17 సం,, ఉడుత లావణ్యకు కన్నీటి వీడ్కోలు!

- పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ప్రజా ప్రతినిధులు,
- మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణ చిన్నారెడ్డి
- మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి

మాజీ మండల అధ్యక్షులు గజ్జె ఈదన్న యాదవ్



చిన్నంబావి మండలం 17
వుదయం రిపోర్టర్
చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో ఉడుత లావణ్య (17) మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఉడుత లావణ్య అకాల మరణ వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గజ్జే ఈదన్న యాదవ్ ఉడుత లావణ్య పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మాజీ సర్పంచ్ సువర్ణ కురుమయ్య, మల్లికార్జున్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య, డేగ శేఖర్ యాదవ్, రామ్ చందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొని ఉడుత లావణ్య మృతికి సంతాపం ప్రకటించారు. చిన్న వయసులోనే తీరని విషాదం! కన్నవారికి కడుపుకోత మిగిల్చి 17 ఏళ్ల ప్రాయంలోనే లావణ్య మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. నిండు నూరేళ్లు జీవించాల్సిన యువతి అకాల మరణం అందరినీ కలచివేసింది. ఈ విషాద సమయంలో లావణ్య కుటుంబ సభ్యులకు వారి బంధు మిత్రులకు బీఆర్ఎస్ నాయకులు అండగా నిలిచి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మానూర్ మండలానికి 307 చేయూత పింఛన్లు మంజూరు..

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





మనూర్ వుదయం
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న చేయూత సామాజిక భద్రతా పింఛన్ పథకంలో భాగంగా మానూర్ మండలానికి మంజూరైన పింఛన్ మంజూరు పత్రాలను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసే పార్టీ అని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు అత్యధిక సంఖ్యలో చేయూత పింఛన్లు మంజూరు కావడం, అందులోనూ నారాయణఖేడ్ నియోజకవర్గానికి జిల్లాలోనే అత్యధికంగా పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమైన విషయమని తెలిపారు.నియోజకవర్గంలోని ప్రతి మండలంలో అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఇతర అర్హులకు పింఛన్లు అందించాలనే లక్ష్యంతో అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నామని పేర్కొన్నారు. పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మానూర్ మండలానికి మొత్తం 307 చేయూత పింఛన్లు మంజూరు కావడం ఆనందకరమని, గతంలో పింఛన్ల కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద కుటుంబాలకు ఈ పింఛన్లు ఎంతో ఆర్థిక భరోసా కల్పిస్తాయని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, అర్హులైన రైతులకు పెట్టుబడి సాయం, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం, సామాజిక భద్రతా పింఛన్లు, పేద కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు వంటి పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తోందని వివరించారు.అలాగే గృహజ్యోతి పథకం ద్వారా విద్యుత్ బిల్లుల భారం తగ్గించడం, ప్రభుత్వ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్య అందించడం, మహిళా సంఘాలకు రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, ఉద్యోగ నియామకాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతకు అవకాశాలు కల్పించడం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు మానూర్ మండలంలో రహదారులు, విద్యుత్, తాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఇంకా ఎవరైనా అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉంటే వారిని గుర్తించి, నిబంధనల ప్రకారం పథకాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ లక్ష్యమని, నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మానూర్ మండల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పింఛన్ లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఝరాసంగం మండలంలో నూతన చేయూత

పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ





ఝరాసంగం నవంబర్-17(వుదయం ప్రతినిధి. బి.యాదయ్య)
ఝరాసంగం మండలం లోని రైతువేదికలో మంగళవారం రోజు మండల పరిధిలో లోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు నూతన చేయూత పింఛనుల మంజూరి పత్రాల పంపిణి కార్యక్రమం జరిగింది. మండల కార్యాలయంకు 612 అప్లికేషన్ రాగా అందులో అర్హులైన 586మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరి పత్రాలు ఇవ్వడం జరిగింది. లబ్ధిదారుల వివరాల్లో దివ్యంగులు 85 మంది,వితంతువులు 421మంది,గీత కార్మికులు 4మంది,ఒంటరి మహిళలు 76మందికి,ఇవ్వడం జరిగింది. పింఛను పత్రాలు అందుకొన్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ మంజూల. మేడం, MRO భాస్కర్.సార్,ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు హన్మంత్ రావ్ పాటిల్,మండల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచ్ లు,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

658 మందికి చేయూత పెన్షన్ ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి





బాలనగర్, నవంబర్ 17: వుదయం
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వర్గాలకు అండగా నిలుస్తూ చేయూత పింఛన్లను అందిస్తోందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. బాలనగర్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నవాబుపేట మండలానికి చెందిన నూతనంగా చేయూత పింఛన్లు మంజూరైన 658 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం పింఛన్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొత్తగా పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమైంది. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర అర్హులైన వారికి పింఛన్లు ఆర్థికంగా తోడ్పడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

ఇది ప్రజా పాలన కాదు.. ప్రచార పాలన

హామీలపై సమాధానం ఇవ్వాలి : మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



నాగర్ కర్నూల్, నవంబర్ 17 (వుదయం బ్యూరో) :
420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో ప్రజలకు చూపించింది మాత్రం 420 రాజకీయా లేనని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి
విమర్శించారుఆరు గ్యారెంటీల పేరుతో ఆరు దిక్కులా ప్రచారం చేశారని, కానీ ప్రజల జీవితాల్లో మాత్రం మార్పు తీసుకురాలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో చూసి ప్రజలు తెలంగాణ స్వర్గధామం అవుతుందని అనుకున్నారని, అధికారంలోకి వచ్చాక చూస్తే అది కేవలం ఎన్నికల మాయాజాలమని తేలిందన్నారు.100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అన్నారని, ఇప్పుడు 100 రోజుల హామీని గుర్తుచేస్తే మూడేళ్ల పాలన గురించి ఉపన్యాసాలు ఇస్తున్నారని, ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించారని, అధికారంలోకి వచ్చాక అమలుకు మాత్రం తీవ్ర కరువు తెచ్చారని ధ్వజమెత్తారు.తెలంగాణ ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి, ఆరు గ్యారెంటీలు.. 420 హామీలతో భారీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి మంగళవారం మూడేళ్లు పూర్తి అయిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.2023 నవంబర్ 17న హైదరాబాద్‌లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో 'అభయహస్తం' పేరుతో మేనిఫెస్టో విడుదల చేశారని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారని, కానీ మూడేళ్లు గడుస్తున్నా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదానినీ పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయారని విమర్శించారు.
ఆరు గ్యారెంటీల పేరుతో అరచేతిలో స్వర్గం చూపించారు : మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పేరుతో ఆరు గ్యారెంటీలు ప్రకటించి ప్రజలను నమ్మించారు. తొలి కేబినెట్ సమావేశంలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి ఇప్పటివరకు ఆ హామీని కూడా నెరవేర్చలేదు. కొన్ని పథకాలు అమలవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన పూర్తి హామీలను మాత్రం అమలు చేయలేకపోయారని అన్నారు.
మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?
ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పెళ్లి కానుకగా తులం బంగారం, రూ.లక్ష, విద్యార్థినులకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగతా కీలక హామీల అమలు ఎక్కడుందని ప్రశ్నించారు.
రైతులకు ఇచ్చిన హామీల్లో కోతలు :
రైతు భరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15,000, కౌలు రైతులకు ఆర్థిక భరోసా, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12,000, రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధర, రూ.500 బోనస్ ఇస్తామన్నారు. రైతు భరోసా మొత్తాన్ని రూ.15 వేల నుంచి రూ.12 వేలకు తగ్గించి, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలను విస్మరించారు. రుణమాఫీ విషయంలోనూ అనేకమంది అర్హులైన రైతులకు నేటికీ పూర్తి ప్రయోజనం అందలేదని అన్నారు.వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు అన్యాయం :
వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000 పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చారు. మూడేళ్లు గడుస్తున్నా తూతూ మంత్రంగా చేయూత పింఛన్లు అని కొంత మందికి మాత్రమే ఇస్తున్నారు. నేటికీ పాత పింఛన్ మొత్తాలనే కొనసాగిస్తున్నారు. కొత్తగా అర్హులైన వేలాది మంది పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారు.
నిరుద్యోగ యువతను మోసం చేశారు :
ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నెలకు రూ.4,000 భృతి, ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామన్నారు. నిరుద్యోగుల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారి ఆశలను నిరాశలుగా మార్చారని, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్‌పై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇచ్చిన హామీలేవి?
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు. కులవృత్తుల అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక ఆర్థిక సహాయం, మైనారిటీల సంక్షేమం వంటి హామీలపై ప్రభుత్వం పూర్తిస్థాయి కార్యాచరణ ప్రకటించాలి. కేవలం ప్రకటనలతో సామాజిక న్యాయం సాధ్యం కాదని అన్నారు.
ఇందిరమ్మ ఇండ్లు, తులం బంగారం :
ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు ఇస్తామని చెప్పి కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. పెళ్లి చేసుకునే పేదింటి ఆడబిడ్డకు రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అమలు చేయాలని డిమాండ్ చేశారు.
నాగర్‌కర్నూల్ అభివృద్ధిని విస్మరించారు :
గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అనేక అభివృద్ధి పనులను ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల పనులను పూర్తి చేయాలని, పాడి రైతుల కోసం పట్టణంలో పశువైద్యశాల ఏర్పాటు చేయాలని, ప్రతి వార్డుకు తగినన్ని అభివృద్ధి నిధులు కేటాయించాలని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, సాగునీటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.
"కాంగ్రెస్ పార్టీకి ఈ మూడేళ్లు సంబరాలు చేసుకునే సమయం కాదు.. ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాల్సిన సమయం. ప్రజలకు కావాల్సింది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం. ప్రకటనలు కాదు.. అమలు కావాలి. హామీలు కాదు.. హక్కుగా సంక్షేమ ఫలాలు అందాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలి. లేకపోతే ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు" అని మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు.

నూతన ఆసరా, సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



- ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు

చిన్నంబావి మండలం 17 వుదయం రిపోర్టర్
చిన్నంబావి మండలంలో నూతనంగా మంజూరైన ఆసరా (చేయూత) సామాజిక భద్రతా పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన వారికి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పింఛన్ల ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక చేయూత అందుతుందని, వారి జీవనానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వివిధ గ్రామాల నాయకులు, పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



మిక్సింగ్ లిక్కర్ గ్యాంగ్ పట్టివేత..

ఇద్దరి అరెస్ట్..



- మిక్సింగ్ చేసిన మద్యం 10 బాటిల్లతో పాటు మరో 30 పైగా ఖాళీ బాటిల్ స్వాధీనం.

హైదరాబాద్, నవంబర్
బగ్గా డిక్షనరీలో కొంతకాలంగా పని చేసి, అక్కడ పని మానివేసి క్యాబ్ డ్రైవర్ ముసుగులో మిక్సింగ్ లిక్కర్ అమ్మకాలు సాగిస్తూ సొమ్ము చేసుకుంటున్న ముఠాను గ్రేటర్ హైదరాబాద్ డిటిఎఫ్ టీం నరేందర్ సిబ్బంది కలిసి పట్టుకున్నారు.
వివరాల్లోకి వెళితే...
గత ఆరు నెలలుగా వంగలి అశోక్ (43) అనే వ్యక్తి బగ్గా. డిస్టలరీ మద్యం తయారీ పరిశ్రమలో లో పని మానివేసి క్యాబ్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు.
శంషాబాద్ లోని శాతం రాయి ప్రాంతంలో తన ఇంట్లో నే తక్కువ ధరలు కలిగిన చీప్ లిక్కర్ మద్యాన్ని ఖరీదైన మద్యం బాటిళ్లలో మిక్సింగ్ చేసి అమ్మకాలు జరుపుతున్నట్లు ఎక్సైజ్ విచారణలో వెల్లడయింది.
మహమ్మద్ యాకూబ్ పాషా (29) అనే వ్యక్తికి చెందిన స్క్రాప్ దుకాణంలో ఖరీదైన మద్యం బాటిల్లను తీసుకొని వచ్చి వాటిని శుభ్రంగా కడిగి మూతలను తొలగించి అందులో రూ. 560 విలువచేసే డౌన్ టౌన్ అనే చీప్ లిక్కర్ను బాటిళ్లలో నింపుతూ అమ్మకాలు సాగిస్తున్నాడని గ్రేటర్ హైదరాబాద్ ఎక్సైజ్ సూపర్డెంట్ విజయ భాస్కర్ గౌడ్ తెలిపారు. చీపులిక్కర్ను ఖరీదైన మద్యం సీసాలో పోసి అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నాడు.
ఈ విషయాన్ని పసిగట్టిన కానిస్టేబుల్ ధనుంజయ్ సీఐ సమాచారం ఇవ్వడంతో అందరు కలిసి వెళ్లి దాడి చేసి అశోక్ ఇంట్లో పెద్ద మొత్తంలో మిక్సింగ్ బాటిల్లను మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ లోని శాతంబాయి ప్రాంతంలో తన ఇంట్లో దాడులు నిర్వహించగా 10 ఫుల్ బాటిల్లు మిక్సింగ్ చేసిన బాటిల్స్ తో పాటు మరో 30 పైగా ఖాళీ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం సీసాలను మహమ్మద్ యాకూబ్ పాషా 29 ఇయర్స్ క్యాబ్ దుకాణం నుంచి తీసుకు వస్తున్నట్లు తెలపడంతో అతన్ని కూడా అరెస్ట్ చేశారు. ఇలా తక్కువ ధర కలిగినటువంటి మద్యాన్ని ఖరీదైనటువంటి జాన్ వెల్స్ న్ జానీ వాకర్, దివార్స్, 100 పేపర్స్ లాంటి ఖరీదైన బాటిల్లో తక్కువ ధర కలిగినటువంటి మద్యాన్ని నింపి అమ్మకాలు సాగిస్తున్నారు.
ఇ లా చీప్ లిక్కర్ను మిక్సింగ్ చేసి మద్యం బాటిలను స్థానికంగా ఉన్న ఒక పదిమందికి అమ్మకాలు సాగిస్తున్నట్లుగా ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు వారిని కూడా అదుపులోకి తీసుకోవాలని విచారించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో సీఐ నరేందర్ తో పాటు ఎస్సై హనుమంతు నజీర్ పాషా ఇంచార్జ్ సీఐ భరత్ కుమార్ ధనుంజయ్ అభి నై కిషన్ భాస్కర్లు ఉన్నారు. నిందితులను మిక్సింగ్ మద్యం బాటిల్లను శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఈ ఎస్ విజయ భాస్కర్ గౌడ్ తెలిపారు.
మిక్సింగ్ మద్యం ముఠాను పట్టుకున్నటువంటి డిటిఎఫ్ టీమ్ ను గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ ఏ శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ ఈ ఎస్ విజయభాస్కర్ గౌడ్లు అభినందించారు.

నర్సాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

ఆటో టిప్పర్‌ను ఢీకొని మహిళ మృతి, నలుగురికి తీవ్ర గాయాలు





నర్సాపూర్, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):
కూరగాయల వ్యాపారం ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటన సోమవారం రాత్రి నర్సాపూర్-గుమ్మడిదల అటవీ ప్రాంతంలోని కాసిల ఫార్మ్ సమీపంలో జాతీయ రహదారి 765Dపై చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. దౌల్తాబాద్ కూరగాయల మార్కెట్‌లో వ్యాపారం ముగించుకున్న ఐదుగురు వ్యక్తులు ట్రాలీ ఆటోలో స్వగ్రామానికి తిరిగి వెళ్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ వైపు వెళ్లే రహదారిపై ఎలాంటి హెచ్చరిక సూచికలు, ఇండికేటర్లు లేకుండా రోడ్డు పక్కన నిలిపి ఉంచిన టిప్పర్ లారీని ఆటో వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది.
ఈ ప్రమాదంలో రాజిపేట రాములమ్మ (55) అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్త శంకరయ్య (60), గంధ్ల జీతయ్య (57), వాలమల శోభారాణి (48), జలిగామ బాలమణి (52) గాయపడ్డారు.సమాచారం అందుకున్న వెంటనే క్షతగాత్రులను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం తీవ్రంగా గాయపడిన శంకరయ్య, శోభారాణిని మెరుగైన వైద్యం కోసం సూరారం నారాయణ ఆసుపత్రికి తరలించారు. జీతయ్య, బాలమణి చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. మృతురాలి మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.ఈ ప్రమాదంలో ట్రాలీ ఆటో పూర్తిగా ధ్వంసమైంది. టిప్పర్ డ్రైవర్‌ను మణిపూర్ రాష్ట్రానికి చెందిన ఎం.డి. సాబుల్ హుస్సేన్‌గా పోలీసులు గుర్తించారు. ఘటనపై నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

మోదీపూర్‌లో 26 మందికి ఇందిరమ్మ చేయూత పింఛన్లు, 357 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**కోయిలకొండ, నవంబర్ 17: వుద



గ్రేటర్ హైదరాబాద్





సంక్షేమానికి సర్కార్ పెద్దపీట..

● 2,500 మందికి నూతనంగా చేయూత పెన్షన్ల పంపిణీ

వుదయం ప్రతినిధి కీసర

నవంబర్ 17,

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్లు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్ల ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం దమ్మాయిగూడ లోని సాయి భవాని ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.కీసర సర్కిల్ పరిధిలో నూతనంగా మంజూరైన 2,500 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు ఉత్తర్వులను అందజేశారు .ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు ఉత్తర్వులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబుద్దిన్,మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్,దమ్మాయిగూడ,జవహర్ నగర్,చంద్రపురి కాలనీ,కీసర డివిజన్ల అధ్యక్షులు ముప్పు రామారావు,శాంతి కోటేష్ గౌడ్,శ్రీకాంత్ యాదవ్,రామిడి స్వప్న విజయ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంర్ఫ్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే శ్రీ గణేష్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ వుదయం

స్థలం: సికింద్రాబాద్ కంటోన్మెంట్ పేదల వైద్యానికి భరోసాగా ముఖ్య మంత్రి సహాయ నిధి.. 69 మంది లబ్ధిదారులకు ₹33.42 లక్షల CMRF చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం పికెట్లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ ఎన్. శ్రీగణేష్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని, నియోజకవర్గానికి చెందిన 69



మంది లబ్ధిదారులకు మొత్తం ₹33,42,500 (ముప్పై మూడు లక్షల నలభై రెండు వేల ఐదు వందల రూపాయలు) విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు మాట్లాడుతూ..."ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ, ఆసుపత్రులలో చికిత్స పొందేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప భరోసా. ఆపద సమయంలో పేదలకు అండగా నిలవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం CMRF ద్వారా అర్హులైన వారికి ఆర్థిక సహాయం అందిస్తోంది. పేద కుటుంబాల్లో ఎవరికైనా అనారోగ్యం వచ్చినప్పుడు వైద్య ఖర్చులు భారంగా మారకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సహాయాన్ని అందిస్తోంది. నేడు 69 మంది లబ్ధిదారులకు రూ.33.42 లక్షల విలువైన చెక్కులను అందించడం ఎంతో సంతోషంగా ఉంది.కంటోన్మెంట్ నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా నిరంతరం కృషి చేస్తాను. వైద్య సహాయం కోసం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా, వారి సమస్యల పరిష్కారానికి నా క్యాంప్ కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది.ప్రజాసేవే నా లక్ష్యం.. ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే నా ప్రథమ ప్రాధాన్యత" అని ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, CMRF లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కమలానగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా (వుదయం ప్రతినిధి) 17. మేడ్చల్ జిల్లా

Dr AS Rao నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన పవిత్ర అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గారు, అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అన్నదానం అన్ని దానాలలోకెల్లా గొప్పదని, ఆకలితో ఉన్నవారికి అన్నం అందించడం ఎంతో పుణ్యకార్యమని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని, సేవా దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.అయ్యప్ప స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ఆలయ కమిటీ సభ్యులు తిరుపతి రెడ్డి అయ్యప్ప స్వామి భక్తులు, స్థానిక నాయకులు మహిపాల్ రెడ్డి కాలనీ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

బీజేపీ యువమోర్చా కన్వీనర్గా మణికంఠ

కేశంపేట (వుదయం ప్రతినిధి

నవంబర్ 17)

మండల పరిధిలోని పోమాల్పల్లి గ్రామానికి చెందిన బీజేపీ యువనేత, న్యాయవాది కంచుకోట మణికంఠకు భారతీయ జనతా పార్టీ యువమోర్చా రంగారెడ్డి జిల్లా లీగల్ కో కన్వీనర్గా మంగళవారం బాధ్యతలు అప్పగించారు. గతంలో ఆయన మండల సోషల్ మీడియా కన్వీనర్గా, రంగారెడ్డి జిల్లా ఐటీ సెల్, సోషల్ మీడియా కో కన్వీనర్గా పనిచేశారు. పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకంగా వ్యవహరించారు. పార్టీ కోసం



చేసిన సేవలను గుర్తించి జిల్లా నాయకత్వం ఈ అవకాశం కల్పించడంతో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు మణికంఠకు అభినందనలు తెలిపారు..

షాబాద్ మండలంలో ఐదు రోజుల్లో ఇంటింటి సర్వే పూర్తి చేయాలి – జిల్లా కలెక్టర్

● ఉల్లాస్ కార్యక్రమం ద్వారా 100 శాతం అక్షరాస్యత సాధించాలి

రంగారెడ్డి జిల్లా వుదయం

షాబాద్ మండలాన్ని ఉల్లాస్ - నవ భారత్ సాక్షరతా కార్యక్రమం కింద రాష్ట్రంలోనే తొలి 100 శాతం అక్షరాస్య మండలంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటింటి సర్వేను ఐదు రోజుల్లో పూర్తి చేయాలని మండల అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టం చేశారు.

SEEEPC సర్వే ప్రకారం షాబాద్ మండలంలోని 41 గ్రామ పంచాయతీల



పరిధిలో మొత్తం 15,507 కుటుంబాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కుటుంబాలను అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, SERP VOAs, VBG RAM G సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు సమానంగా కేటాయించి, ప్రతి ఇంటిని సందర్శించి నిరక్షరాస్యులను గుర్తించాలని సూచించారు.

ఈ సర్వేకు MPDO షాబాద్ మండల స్థాయి ఓవరాల్ ఇన్ఛార్జిగా వ్యవహరించాలని ఆదేశించారు. MRO, MEO, CDPO, APMSERP, APO MGNREGS అధికారులు తమ పరిధిలోని సిబ్బందిని వెంటనే కేటాయించి, సర్వేను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

సర్వేలో భాగంగా 15 సంవత్సరాలు నిండిన ప్రతి నిరక్షరాస్యుడిని గుర్తించి వయోజన విద్యాశాఖ అందించే ప్రొఫార్మాలో వివరాలు నమోదు చేయాలని, ముఖ్యంగా 15 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల నిరక్షరాస్యులందరినీ గుర్తించి ఉల్లాస్ యాప్లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సర్వే పూర్తయిన వెంటనే గ్రామాల్లో అక్షర కేంద్రాలను ఏర్పాటు చేసి, వాలంటీర్లు, కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత (CSR) సహకారంతో బోధనా కార్యక్రమాలను ప్రారంభించాలని తెలిపారు. ప్రతి ఒక్కరికీ అక్షరాస్యత అందించడమే లక్ష్యంగా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమష్టిగా కృషి చేసి షాబాద్ మండలాన్ని 100 శాతం అక్షరాస్య మండలంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టి విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వేకు అవసరమైన ప్రొఫార్మా, శిక్షణ, సాంకేతిక సహకారాన్ని జిల్లా వయోజన విద్యా ఉపy సంచాలకులు శ్రీమతి కె. అనిత అందిస్తారని తెలిపారు.

అర్హులు ఎల్ఓసి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



● బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్

కుత్బుల్లాపూర్, నవంబర్ 17,(వుదయం ప్రతినిధి),

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంసీ నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతానికి చెందిన గౌరస రామలింగా చారి తండ్రి సుబ్రమణ్యం ఆరోగ్య పరిస్థితి బాగోలేదని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద వెంటనేస్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రామలింగ చారికి మెరుగైన వైద్యం కోసం రూ.3,00,000/ (మూడు లక్షలు) మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్వోసీ పత్రాలను నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం సి మాజీ కార్పొరేటర్ సుజాత,273 డివిజన్ సీనియర్ నాయకులు ప్రదీప్ తాళ్లూరి, ఫైజల్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

● ఇందిరా పార్క్ వద్ద TSCPSEU ఆధ్వర్యంలో ఉద్యోగుల మహాధర్నా

ముషీరాబాద్,నవంబర్ 13 (వుదయం)

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (CPS)ను తక్షణమే రద్దు చేసి, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (OPS)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (TSCPSEU) ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఉద్యోగుల పదవీ విరమణ అనంతర జీవితానికి భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. CPS విధానంతో ఉద్యోగులు భవిష్యత్తులో ఆర్థిక భద్రతపై ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వానికి సేవలందిస్తున్న ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత గౌరవప్రదమైన జీవితం అందించాలంటే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం అత్యవసరమని స్పష్టం చేశారు. ఉద్యోగుల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం చొరవ చూపాలని, CPS విధానాన్ని రద్దు చేసి OPS అమలుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్



చేశారు. పెన్షన్ అనేది ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చే కానుక కాదని, వారి జీవితకాల సేవలకు దక్కాల్సిన సామాజిక భద్రత అని పేర్కొన్నారు.ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వక్తలు కోరారు. ఉద్యోగుల పెన్షన్ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

జిన్నారాన్ని కమ్మేసిన దట్టమైన భారీ మంచు తెర

- ఉదయం వేళలో రోడ్లపై భారీగా తగ్గిన దృశ్యమానత

జిన్నారం నవంబర్ 17

(వుదయం ప్రతినిధి)

జిన్నారం పట్టణాన్ని దట్టమైన పొగమంచు తెరలు కమ్మేసింది. మంగళవారం ఉదయం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పొగమంచు దట్టంగా అలుముకోవడంతో పరిసర ప్రాంతాలు సైతం స్పష్టంగా కనిపించలేదు. భవనాలు, చెట్లు పొగమంచులో కనిపించీ కనిపించనట్లుగా మారాయి. ఉదయం వేళ రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో దృశ్యమానత హెచ్చు స్థాయిలో తగ్గడంతో వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మంచు తెరలు అటూ ఇటూ కదులుతున్నట్లుగా అలరించాయి. జిన్నారంలో ఏకంగా 12.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడం విశేషం. కాగా మున్సిపాలిటీలో నెలకొన్న ఈ దృశ్యాలు స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



కోటి దీపోత్సవ మహోత్సవానికి బొమ్మ తాతి రెడ్డికి ఆహ్వానం



● ప్రగతి నగర్ బతుకమ్మ ఘాట్ లో నవంబర్ 25 నుండి 29 వరకు

ప్రగతి నగర్, నవంబర్ 17,(వుదయం ప్రతినిధి),

ప్రగతి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర రెడ్డిని (తాతి రెడ్డి) ప్రగతి నగర్లోని శ్రీ శుభంకరి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ద్వితీయ వార్షిక కోటి దీపోత్సవ మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా దిలీప్ కుమార్ శర్మ ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోటి దీపోత్సవం యొక్క విశిష్టతను, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరించి, ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కోటి దీపోత్సవ మహోత్సవంలో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం నవంబర్ 25 నుంచి 29 వరకు ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు బటుకమ్మ ఘాట్, ప్రగతి నగర్ లో ఘనంగా నిర్వహించ బడుతుందని

నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివయాదవ్, మహేష్ రెడ్డి, తులసిదాస్, కే రతనరాజు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల అభివృద్ధికి రూ.4.29 కోట్లతో పనులకు శ్రీకారం





● ప్రతి వార్డుకు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక – ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

గుమ్మడిదల నవంబర్ 17, (వుదయం):

గుమ్మడిదల మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత వేగం తీసుకువచ్చే దిశగా రూ.4.29 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. మున్సిపల్ పరిధిలోని అన్నారం, దోమడుగు, వీరన్నగూడెం, బొంతపల్లి, గుమ్మడిదల వార్డుల్లో ఈ పనులను చేపట్టనున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ..నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రతి వార్డును సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్,వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, కమిషనర్ దశరథ్, సంబంధిత వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYERABAD.
O.S. No. 3480 of 2026

Between :

Shri Pulluru Venkata Sankeerth, S/o. late Pulluuru Venkata Rajeshwar Rao, aged about 27 years, Occ: Student, R/o. H.No.3-6-744, Street No. 12, Himayatnagar, Hyderabad - 500 029. T.S. ..Planttif

AND

1. The Tahsildar / MRO, Himayatnagar Mandal, Hyderabad. -500 029. T.S.
2. All Concerned. ... Defendants

PUBLIC NOTICE

The general public are hereby informed that Plaintiff has filed a Suit for declaration to declare that he is the legal heir of late Pulluru Venkata Rajeshwar Rao, S/o. late Pulluru Venkata Narayana Rao, and Smt. Pulluru Vasavi, W/o. late Pulluru Venkata Rajeshwar Rao, are the parents of Plaintiff before the Hon'ble X Junior Civil Judge, City Civil, at Hyderabad, in OS No. 3480 of 2026 and the same is posted to 03-12-2026 at 10.30 AM for appearance personally or through an Advocate for objections if any. There after the objections if any cannot be entertained in what so ever manner in this case otherwise, the Hon'ble Court will be decided the above case on merits according to procedure and law.

// BY ORDER OF THE COURT //
Sd/-
CH. SHYAM SUNDER RAO
V. HANUMAIAH
Advocates
Flat No. 1, Block No. 3, Rama Raja Nagar Colony, Suchitra X Roads, Medchal Road, Medchal Malkajgiri District, TS.
Mob. No. : 9959190016, 8328037027

అభయ హస్తం కాదు.. భస్మాసుర హస్తం!

హైదరాబాద్,

తెలంగాణ భవన్లో కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం మేనిఫెస్టో ప్రతులను చింపి చెత్తబుట్టలో వేసి వినూత్న నిరసన తెలిపిన బీఆర్ఎస్ నేతలు. "అది అభయ హస్తం కాదు.. భస్మాసుర హస్తం!" అంటూ హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల విమర్శలు. మూడేళ్ల క్రితం ఇదే రోజున 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల. తెలంగాణ ప్రజలకు 420కి పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చడంలో విఫలమైందని బీఆర్ఎస్ నేతల విమర్శ.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల సంగతేంటని ప్రశ్నించిన బీఆర్ఎస్ నేతలు.. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకత్వం సమాధానం చెప్పాలని డిమాండ్.

బొల్లారంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాదయాత్ర... సమస్యల పరిష్కారానికి హామీ

● 10 నుంచి 15 రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు

జిన్నారం నవంబర్ 17

(వుదయం ప్రతినిధి)

బొల్లారం డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాదయాత్ర నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆహ్వానం మేరకు మంగళవారం సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జిల్లా నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా బటీసీ నుంచి హనుమాన్ టెంపుల్ మీదుగా చెరువు కట్ట వరకు రోడ్డు వెడల్పు చేసి వీధి



దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గాంధీ బొమ్మ వద్ద ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు ట్రాఫిక్ సీఐతో మాట్లాడారు. కొత్త బస్టాప్ వద్ద వాటర్ ట్యాంక్ పక్కన ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని సూచించారు. గాంధీ బొమ్మ, పాత మున్సిపల్ కార్యాలయం వద్ద పించన్ల కోసం వచ్చే వృద్ధులు ఎండ, వానకు ఇబ్బందులు పడకుండా తక్షణమే వసతి షెడ్ లేదా భవనం నిర్మించాలని ఆదేశించారు. స్మశాన వాటిక వద్ద బాత్రూమ్లు, కనీస సౌకర్యాలు కల్పించాలని, హనుమాన్ టెంపుల్ నుంచి మైలాన్ కంపెనీకి వెళ్లే మార్గంలో వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు విధులకు వెళ్లే మహిళల సౌకర్యార్థం బాత్రూమ్లు నిర్మించాలని సూచించారు. ఐటీసీ నుంచి కొత్త బస్టాండ్ వరకు వేలాడుతున్న విద్యుత్ వైర్లు, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బొల్లారం ప్రాంత కార్మికులు, ప్రజల సౌకర్యార్థం ప్రస్తుతం బాచుపల్లిలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రిని బొల్లారం స్మశాన వాటిక ఎదురుగా ఉన్న ప్రాంతానికి తరలించే అంశంపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ఓటు వేసి గెలిపించడం వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని, వారి ఆదరాభిమానాలను ఎప్పటికీ మరచిపోనని అన్నారు. రాజకీయాల్లో ఉన్నది ప్రజాసేవ కోసమేనని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పాదయాత్రలో గుర్తించిన సమస్యలపై చేపట్టే పనులను 10 నుంచి 15 రోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

IN THE COURT OF THE MACT CUM XXIV CHIEF JUDGE: CITY CIVIL COURT
AT: HYDERABAD, TELANGANA
M.V.O.P.NO.26 OF 2026

Between :

Pulapally Vinoda & Others . ..Petitioners

AND

G. Sathyanarayana & Others ..Respondents


TO

1. G. Sathyanarayana S/o: Subba Rao Age: 44 years, Occ: Tractor Driver R/o: 12-62/7 , Anantawaram, Antaram, Chevella, Ranga Reddy Dist., T.S - 501603 ...R1

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for compensation under the M.V Act. Please take notice that the above O.P. stands posted to 02 -12-2026 for your appearance , you are required to appear before Hon'ble Court at 10:30 am on the above date either in person or through an advocate, failing which the matter will be decided exparte.

// BY ORDER OF THE COURT //
Sd/-
C.SATISH KUMAR REDDY
ADVOCATE
Plot No: 36/1#3-125/36, Shanthinagar Colony
Uppal, Hyderabad - 39 .
Cell No. 9440039530

వుదయం



"కోహ్లీ టెస్టుల నుంచి రిటైర్ అయి అతి పెద్ద తప్పు చేశాడు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు పదేళ్ల తర్వాత అతడు పశ్చాత్తాపడతాడు. ఆ నిర్ణయం తీసుకోకుండా ఉండాల్సింది. అతడికి ఉన్నంత అద్భుతమైన ఫిట్‌నెస్ మరే ఆటగాడికి లేదు. ఈ విషయంలో 25 ఏళ్ల క్రికెటర్కు సైతం కోహ్లీ సవాలు విసరగలడు. కోపంతో రిటైర్ అవ్వడం సరికాదు. ఇలాంటి వాటిల్లో మొహిందర్ అమర్‌నాథ్ లాగాఉండాలి. అతడిని ఎన్నోసార్లు జట్టు నుంచి తొలగించారు. కాని తిరిగి జట్టులో చోటు సంపాదించుకుని తన విషయంలో ఇతరుల అంచనాలు తప్పు అని నిరూపించాడు"

- మోహన్ భాగవత్, ఆర్ఎస్ఎస్ చీఫ్


వే'మన' పద్యం

మైలకోకతోడ మాసిన తలతోడ

ఒడలు మురికితోడ యుండనేని

అగ్రకులజుడైన నట్టిట్టుపిల్వరు

విశ్వదాభిరామ వినురవేమ



సంపాదకీయం

రైతుకు చేయూతనివ్వాలి

తెలంగాణలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. భూగర్భ జలాలు అడుగంటిపోవడం, ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిపోవడంతో యాసంగి సాగుపై నీలినీడలు కమ్ముకున్నాయి. గత ఏడాది లక్షలాది ఎకరాల్లో పచ్చదనంతో కళకళలాడిన వరి పొలాలు నేడు నీటి కొరతతో వెలవెలబోతున్నాయి. గత యాసంగి సీజన్‌లో 68.67 లక్షల ఎకరాల్లో సాగు జరగగా, ఈసారి సాగు విస్తీర్ణం 25 లక్షల ఎకరాల్లోపే ఉండవచ్చన్న అంచనాలు వ్యవసాయ రంగంలో ఆందోళన కలిగిస్తున్నాయి. అంటే సాగు విస్తీర్ణం 60 శాతానికి పైగా తగ్గే ప్రమాదం కనిపిస్తోంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 31 జిల్లాల్లోని 365 మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.ఈ విపత్కరపరిస్థితుల్లో అధిక నీటి వినియోగం అవసరమయ్యే వరి సాగును యథావిధిగా కొనసాగించడంసాధ్యం కాదు. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అయితే, తరతరాలుగా వరి సాగుకే అలవాటుపడినరైతులు కొత్త పంటలు వేసేందుకు వెనుకాడుతున్నారు.ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తేఆశించిన దిగుబడులు వస్తాయా? మార్కెట్లోగిట్టుబాటు ధర లభిస్తుందా? ప్రభుత్వంపంటలను కొనుగోలు చేస్తుందా? అనేసందేహాలు వారిని వెంటాడుతున్నాయి. కేవలం వ్యవసాయ అధికారులు అవగాహన సదస్సులునిర్వహించడం,ఆరుతడి పంటలుసాగుచేయాలని సూచించడం వల్ల ఆశించిన ఫలితాలు రావు. రైతుల్లో విశ్వాసంకల్పించడంతోపాటు ఆర్థిక భరోసా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.తక్కువ నీటితో అధికదిగుబడినిచ్చే పెసర, మినుము, శెనగ, కంది, నువ్వులు, జొన్నలు, సజ్జలు, రాగులు వంటి పంటలనుప్రోత్సహించాలి. నేల స్వభావం, అందుబాటులోఉన్న నీటి వనరులను బట్టి పంటల ఎంపికపై రైతులకు శాస్త్రీయ సూచనలు అందించాలి.ఎర్రచలక నేలల్లో తక్కువ తేమను తట్టుకునే వేరుశనగ, ఆముదం, సజ్జలు, కొర్రలు, రాగులు, జొన్నలు, నువ్వుల సాగుకు ప్రాధాన్యతఇవ్వాలి. అలాగే కుసుమ, పెసర, పొద్దుతిరుగుడు, అవిసె వంటి ఆరుతడి పంటలవిత్తనాలను సబ్సిడీపై అందుబాటులో ఉంచాలి. ఆయిల్‌పామ్ వంటి దీర్ఘకాలిక ఆదాయాన్నిఅందించే ఉద్యాన పంటల సాగుపైనా రైతులకు అవగాహన కల్పించాలి.అయితే ప్రత్యామ్నాయ పంటలసాగుకు రైతులను ప్రోత్సహించడంలో కీలకమైన అంశం గిట్టుబాటు ధర.వరి సాగుతో పోలిస్తేపప్పుధాన్యాలు, చిరుధాన్యాలదిగుబడి పరిమాణం తక్కువగా ఉండటంతో రైతులకు ఆదాయం తగ్గే అవకాశం ఉంది. ఈ నష్టాన్నిభర్తీ చేసేందుకు ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసే రైతులకు కనీసం 20 శాతం అదనపు ప్రోత్సాహక బోనస్‌అందించాలి. . అప్పుడే రైతులు వరి నుంచి ఇతర పంటల వైపు ధైర్యంగా అడుగులువేయగలుగుతారు.రాష్ట్రవ్యాప్తంగాఉన్న 2,600కు పైగా రైతు వేదికలను కేవలంసమావేశాలకేపరిమితం చేయకుండా స్థానిక వ్యవసాయ సేకరణ, లాజిస్టిక్స్ కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. రైతులుసాగుచేసే పంటలను ముందుగానే నమోదు చేసుకోవాలి. రైతు వేదికల వద్ద వికేంద్రీకృత తూకం, సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసిపంటలను నేరుగా కొనుగోలు చేయాలి. కొనుగోలు చేసిన 72 గంటల్లోనే డబ్బులను రైతులబ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానం అమలు చేయాలి. తద్వారా మధ్యవర్తుల ప్రమేయంతగ్గడంతోపాటు రైతులకు సకాలంలో ఆర్థిక వెసులుబాటు లభిస్తుంది.రాబోయే నెలల్లో నీటి, విద్యుత్ కొరత మరింత తీవ్రమయ్యేఅవకాశాలున్నాయని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తుకార్యాచరణతో వ్యవహరించాలి. నీటి లభ్యతను బట్టి పంటల ప్రణాళిక రూపొందించాలి. సాగునీటి నిర్వహణ, విద్యుత్సరఫరా, ప్రత్యామ్నాయ పంటల విత్తనాలపంపిణీ, మార్కెట్ మద్దతు వంటి అంశాలపైసమన్వయంతో చర్యలు చేపట్టాలి. కరువు పరిస్థితుల్లో రైతులను ఒంటరిగా వదిలేయకుండావ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి.ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థితులు రైతులచేతుల్లో లేని అంశాలు. కానీ వాటి ప్రభావం నుంచి రైతులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత.కేవలం వరి సాగు తగ్గించాలనే ఆదేశాలు ఇవ్వడం కాకుండా, ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసే రైతులకు విత్తనం నుంచివిక్రయం వరకు అండగా నిలవాలి. పెట్టుబడి సాయం, అదనపుబోనస్, గిట్టుబాటు ధర, సకాలంలో కొనుగోలు వంటి హామీలనుఆచరణలో చూపాలి. రైతుకు నమ్మకం కలిగించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటేనే ఈకరువు సంక్షోభాన్ని అధిగమించగలుగుతాం. రైతుకు భరోసా ఉంటేనేవ్యవసాయానికి భవిష్యత్తు ఉంటుంది. రైతు బతికితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నిలబడుతుంది.

రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com

website : www.voodayam.com

Editor : 9247698676

1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020



ప్రజారోగ్యమే పరమావధి

మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే మంచి వైద్యం ఎంత అవసరమో, ఆ వైద్యంలో ఉపయోగించే ఔషధాలు నాణ్యమైనవిగా, సురక్షితమైనవిగా ఉండటం కూడా అంతే ముఖ్యం. వ్యాధి నిర్ధారణ నుంచి చికిత్స వరకు వైద్యుడి పాత్ర కీలకమైతే, ఆ చికిత్సలో ఉపయోగించే మందుల సరైన ఎంపిక, వాటి నాణ్యత, మోతాదు, వినియోగ విధానం, భద్రత పంటి అంశాల్లో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుంది.వైద్య వ్యవస్థలో అంతగా కనిపించని ఈ సేవలు ప్రజారోగ్య పరిరక్షణకు బలమైన పునాదిగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫార్మసీ వృత్తి ప్రాముఖ్యతను, ఫార్మసిస్టుల బాధ్యతలను సమాజానికి గుర్తుచేసే ఉద్దేశంతో ప్రతి ఏడాది జాతీయ ఫార్మసీ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు.2026 నవంబర్ 15 నుంచి 21 వరకు 65వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు జరుగుతున్నాయి. ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ ఈ ఏడాది 'ఎంపవరింగ్ ఫార్మసిస్ట్స్ ఫర్ హెల్దియర్ ఫ్యూచర్' (ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఫార్మసిస్టులకు సాధికారత) అనే ఇతివృత్తాన్నిప్రకటించింది. ఫార్మసిస్టుల వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడం, ప్రజారోగ్యంలో వారి భాగస్వామ్యాన్ని విస్తరించడం, ఔషధాల సురక్షిత వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశాలు.

ఫార్మసీ అనేది కేవలం మందుల తయారీ, విక్రయాలకు సంబంధించిన వృత్తి మాత్రమే కాదు. ఔషధ శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, ఔషధ పరిశోధన, ఔషధ నాణ్యత నియంత్రణ, ఔషధాల ప్రభావం, దుష్ప్రభావాల అధ్యయనం వంటి అనేక శాస్త్రీయ విభాగాలతో ముడిపడిన విస్తృతమైన విజ్ఞాన రంగం.ఒక ఔషధం రూపకల్పన నుంచి అది రోగికి చేరే వరకు ఎన్నో శాస్త్రీయ ప్రక్రియలు, నాణ్యతా ప్రమాణాలు, నియంత్రణ వ్యవస్థలు పనిచేస్తుంటాయి. ఈ మొత్తం వ్యవస్థలో ఫార్మసీ నిపుణుల భాగస్వామ్యం అత్యంత కీలకం.భారతదేశంలో ఫార్మసీ విద్య, వృత్తి నియంత్రణకు 1948లోనే ఫార్మసీ చట్టం రూపొందించారు. ఈ చట్టం ప్రకారం ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (PCI) ఏర్పాటైంది. ఫార్మసీ విద్యకు కనీస ప్రమాణాలను నిర్ణయించడం, విద్యాసంస్థలకు గుర్తింపు ఇవ్వడం, ఫార్మసిస్టుల వృత్తి ప్రమాణాలను నియంత్రించడం, కేంద్ర ఫార్మసిస్టుల రిజిస్టర్ నిర్వహించడం వంటి బాధ్యతలను ఈ సంస్థ నిర్వర్తిస్తోంది. ఫార్మసీ విద్యను అభ్యసించిన ప్రతి ఒక్కరూ స్వయంచాలకంగా నమోదిత ఫార్మసిస్టులు కాలేరు. నిర్దేశిత అర్హతలు, రిజిస్ట్రేషన్ నిబంధనలు పూర్తి చేయడం అవసరం.వృత్తిలో నాణ్యత, నైతిక ప్రమాణాలు, ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడటంలో ఈ చట్టానికి ప్రత్యేక స్థానం ఉంది.ఫార్మసిస్టు బాధ్యతలను కేవలం మందుల పంపిణీతో పోల్చలేం. వైద్యుడు రాసిన ప్రిస్క్రిప్షన్‌ను పరిశీలించడం, సూచించిన ఔషధం సరైనదేనా, మోతాదు తగినదేనా, ఇతర మందులతో ప్రతికూల ప్రభావాలు కలిగే అవకాశముందా అనే అంశాలపై అప్రమత్తంగా ఉండటం వారి వృత్తిపరమైన బాధ్యతల్లో భాగం. రోగికి మందు ఎలా వాడాలి, ఎప్పుడు తీసుకోవాలి, ఎంతకాలం కొనసాగించాలి, ఏవైనా దుష్ప్రభావాలు కనిపిస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను వివరించాలి. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఒకేసారి అనేక ఔషధాలు వాడుతుంటారు. ఇలాంటి సందర్భాల్లో ఔషధాల మధ్య పరస్పర ప్రభావాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరం.

ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన ప్రజారోగ్య సమస్యల్లో ఔషధాల దుర్వినియోగం ఒకటి. వైద్యుడి సలహా లేకుండా మందులు వాడటం, గతంలో ఉపయోగించిన ప్రిస్క్రిప్షన్‌ను మళ్లీ ఉపయోగించడం, ఇతరులకు సూచించిన మందులను తాము కూడా తీసుకోవడం, వ్యాధి లక్షణాలు తగ్గగానే చికిత్సను మధ్యలో ఆపేయడం వంటి అలవాట్లు ప్రమాదకర పరిణామాలకు దారితీస్తాయి.ముఖ్యంగా యాంటీబయాటిక్స్ విషయంలో ఈ నిర్లక్ష్యం మరింత ఆందోళనకరం. బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్లకు ఉపయోగించే యాంటీబయాటిక్స్‌ను అవసరం లేకున్నా తీసుకోవడం, వైద్యుడి సూచన లేకుండా మోతాదులు మార్చడం, చికిత్సను సక్రమంగా పాటించకపోవడం వల్ల బ్యాక్టీరియా మందులకు లొంగనిస్థితి ఏర్పడుతుంది.దీనినే యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (AMR) అంటారు.ఇది ఒక్క వ్యక్తికే పరిమితమయ్యే సమస్య కాదు. భవిష్యత్తులో సాధారణ ఇన్ఫెక్షన్లకు సైతం చికిత్స కష్టతరమయ్యే ప్రమాదాన్ని సృష్టిస్తుంది.యాంటీబయాటిక్ నిరోధకత ప్రపంచవ్యాప్తంగా ప్రజారోగ్యానికి పెను సవాలుగా మారుతోంది. ఈ సమస్యను ఎదుర్కోవడంలో వైద్యులు, ఫార్మసిస్టులు, ఔషధ తయారీ సంస్థలు, ప్రభుత్వాలు,ప్రజలు సమష్టిగా బాధ్యత తీసుకోవాలి.వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయాటిక్స్ పంపిణీ చేయకపోవడం, వాటిని విచక్షణారహితంగా వినియోగించకుండా ప్రజలకు అవగాహన కల్పించడం, వైద్య సూచనలను పాటించేలా రోగులకు మార్గనిర్దేశం చేయడం వంటి చర్యల్లో నమోదిత ఫార్మసిస్టుల పాత్ర కీలకం. యాంటీబయాటిక్స్ ప్రతి జ్వరానికీ, జలుబుకి పరిష్కారం కాదనే విషయాన్ని ప్రజలు గుర్తించాలి.మరోవైపు నకిలీ ఔషధాలు, నాసిరకం మందులు, గడువు ముగిసిన ఔషధాల విక్రయం కూడా ప్రజారోగ్యానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. మందుల కొనుగోలు సమయంలో వాటి గడువు తేదీ, తయారీ వివరాలు, ప్యాకేజింగ్, నిల్వ పరిస్థితులను పరిశీలించడం అవసరం. ఔషధాల నాణ్యతపై అనుమానాలు వచ్చినప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి.మందుల సరఫరా వ్యవస్థలో పారదర్శకత, నాణ్యతా నియంత్రణ, క్రమబద్ధమైన తనిఖీలు మరింత బలోపేతం కావాలి.దేశంలో జనరిక్ ఔషధాల వినియోగం కూడా ప్రాధాన్యత సంతరించుకుంటోంది. ఒకే ఔషధంలోని క్రియాశీల పదార్థం ఆధారంగా వివిధ బ్రాండ్ల పేర్లతో మందులు మార్కెట్లో లభిస్తుంటాయి. బ్రాండ్ పేరు ఆధారంగా మాత్రమే ఔషధ నాణ్యతను అంచనా వేయలేం. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా తయారైన జనరిక్ మందులు సరసమైన ధరలకు చికిత్సను అందుబాటులోకి తీసుకురావడంలో దోహదపడతాయి. అయితే ప్రతి బ్రాండ్ లేదా ఔషధాన్ని మరొకదానితో స్వయంగా మార్చుకోవడం సరైన పద్ధతి కాదు.

ముఖ్యంగా ప్రత్యేక జాగ్రత్తలు అవసరమైన మందుల విషయంలో వైద్యుడి సూచన తప్పనిసరి. జనరిక్ ఔషధాలపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, శాస్త్రీయ అవగాహన కల్పించడంలో ఫార్మసిస్టులు సహకరించాలి. భారతదేశం ప్రపంచ ఔషధ రంగంలో విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకుంది. ఔషధ తయారీ, టీకాల ఉత్పత్తి, జనరిక్ మందుల సరఫరా, ఔషధ పరిశోధన, ఎగుమతుల్లో దేశం గణనీయమైన పురోగతి సాధించింది. ప్రపంచంలోని అనేక దేశాలకు భారతీయ ఔషధ పరిశ్రమ మందులను అందిస్తోంది. అయితే ఈ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలంటే పరిశోధనలకు ప్రోత్సాహం, అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అవసరం. ఫార్మసీ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణ, పరిశోధన అవకాశాలు కల్పించడం కూడా అంతే ముఖ్యం. ఫార్మసీ రంగం ప్రస్తుతం వేగంగా మారుతోంది. బయోటెక్నాలజీ, బయోఫార్మాస్యూటికల్స్, వ్యాక్సిన్ పరిశోధన, ఫార్మకోవిజిలెన్స్, క్లినికల్ రీసెర్చ్, డిజిటల్ హెల్త్ వంటి కొత్త విభాగాలు విస్తరిస్తున్నాయి. ఒక ఔషధం వినియోగం తర్వాత రోగిలో కనిపించే అనుమానాస్పద దుష్ప్రభావాలను గుర్తించి, వాటిని నమోదు చేసి సంబంధిత వ్యవస్థలకు నివేదించే ప్రక్రియను ఫార్మకోవిజిలెన్స్ అంటారు. ఔషధాల భద్రతను నిరంతరం పర్యవేక్షించడంలో దీనికి విశేష ప్రాధాన్యత ఉంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ఫార్మసిస్టులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలి.అయితే ఫార్మసీ రంగంలో అవకాశాలు పెరుగుతున్నప్పటికీ, వృత్తిపరమైన సవాళ్లు కూడా కొనసాగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో నమోదిత ఫార్మసిస్టుల సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం, ఔషధ దుకాణాల్లో అర్హత కలిగిన నిపుణుల స్థానంలో అనర్హులు పనిచేయడం, ఫార్మసిస్టుల నైపుణ్యానికి తగిన గుర్తింపు, వేతనాలు, ఉద్యోగ భద్రత లభించకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో ఫార్మసీ సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సంఖ్యలో ఫార్మసిస్టులను నియమించాలి. వారికి తగిన శిక్షణ, సౌకర్యాలు, వృత్తిపరమైన అభివృద్ధికి అవకాశాలు కల్పించాలి.ఫార్మసిస్టులు వైద్య వ్యవస్థలో వైద్యులకు సహాయకులుగా మాత్రమే కాకుండా, ఔషధ భద్రత, రోగుల ఆరోగ్య పరిరక్షణలో స్వతంత్ర వృత్తిపరమైన బాధ్యత కలిగిన నిపుణులు. వైద్యులు అందుబాటులో లేని సందర్భాల్లోనూ రోగులకు మందుల వినియోగంపై సరైన మార్గదర్శకత్వం ఇవ్వడం, సాధారణ ఆరోగ్య జాగ్రత్తలను వివరించడం, అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక సహాయం అందించి తక్షణ వైద్య సేవలు పొందేలా చూడటం వంటి బాధ్యతలు నిర్వర్తించగలరు. తమ వృత్తిపరమైన అర్హతలు, చట్టపరమైన పరిధికి లోబడి అవసరమైన ఔషధ సేవలు అందించడం ద్వారా ప్రజలకు ఎంతో తోడ్పడగలరు.అయితే వ్యాధి నిర్ధారణ, వైద్య చికిత్స నిర్ణయం, ప్రిస్క్రిప్షన్ ఇవ్వడం వంటి అంశాలు వైద్యుల పరిధిలోనే ఉంటాయి. వైద్యులు, ఫార్మసిస్టులు పరస్పర గౌరవం, సమన్వయంతో పనిచేసినప్పుడే రోగులకు మరింత సమర్థవంతమైన, సురక్షితమైన వైద్య సేవలు అందుతాయి.ఫార్మసీ వృత్తి ప్రాముఖ్యతను గుర్తుచేసే వారోత్సవాలు కేవలం సమావేశాలు, సదస్సులు, ర్యాలీలు,అవగాహన కార్యక్రమాలకే పరిమితం కాకూడదు. విద్యార్థులు, ఫార్మసిస్టులు, వైద్య నిపుణులు, ఔషధ తయారీ సంస్థలు, ప్రభుత్వ విభాగాలు, ప్రజలు భాగస్వాములై ఔషధ భద్రతపై విస్తృతమైన చైతన్యాన్ని తీసుకురావాలి. పాఠశాలలు, కళాశాలలు, గ్రామీణ ప్రాంతాల్లో స్వీయ వైద్యం వల్ల కలిగే ప్రమాదాలు, యాంటీబయాటిక్స్ దుర్వినియోగం, మందుల గడువు తేదీల ప్రాధాన్యత, నకిలీ ఔషధాల గుర్తింపు వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.ఆరోగ్యం అనేది కేవలం ఆసుపత్రులు, వైద్యులకు మాత్రమే సంబంధించిన అంశం కాదు. ప్రతి పౌరుడి జీవన ప్రమాణాలతో ముడిపడిన సామాజిక బాధ్యత. ఒక వైద్యుడు రోగికి చికిత్స అందిస్తే, ఆ చికిత్సలో ఔషధాల భద్రతకు ఫార్మసిస్టు తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తాడు. ఔషధం సరైన వ్యక్తికి, సరైన మోతాదులో, సరైన విధానంలో చేరినప్పుడే చికిత్సకు పూర్తి అర్థం ఉంటుంది.అందుకే ఫార్మసిస్టుల సేవలకు తగిన గౌరవం, గుర్తింపు, ప్రోత్సాహం కల్పించాలి.జాతీయ ఫార్మసీ వారోత్సవాల సందేశం కూడా ఇదే. మందు అనేది కేవలం వ్యాధిని తగ్గించే పదార్థం కాదు..దాని వెనుక శాస్త్రీయ పరిశోధన, నాణ్యతా ప్రమాణాలు, నిపుణుల నైపుణ్యం, మానవ ప్రాణాల పట్ల బాధ్యత దాగి ఉన్నాయి. ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించే ఫార్మసిస్టుల సేవలను గుర్తించడం సమాజ కర్తవ్యం. ఔషధాల సురక్షిత వినియోగం ప్రతి ఒక్కరి హక్కుగా మారినప్పుడే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది.



యం డి. ఉస్మాన్ ఖాన్

జాతీయ జంతువు సంరక్షణ సామాజిక బాధ్యత

జంతు రాజ్యంలో అడవికి రాజైన సింహం తర్వాత అగ్రస్థానం పులిదే. పెద్దపులి రాజసం ఇతర ఏ జంతువుకు రాదు. వేటగాళ్ల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా.. ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు.గత వందేళ్లలో పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులులు మనగడను ప్రశ్నార్థకముగా మార్చేస్తున్నాయి. పెద్దపులులను భవిష్యత్ తరాలు జూలోనే చూసేలా పరిస్థితులు తయారవుతున్నాయి. నాగరిక సమాజం పులుల పాలిట శాపంగా మారుతోంది. 1972 నవంబర్ 18 వ తేదిన భారత జాతీయ జంతువుగా పెద్దపులిని స్వీకరించారు. ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి భారతదేశం, బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణ కొరియా దేశాలకు జాతీయ జంతువు. శాస్త్రీయ నామం పాంథేరా టైగ్రిస్.టైగర్ అనే పదం గ్రీకు భాషలోని టైగ్రిస్ నుండి వచ్చింది. దాని అర్థం బాణం. పాంథేరా అంటే పసుపు జంతువు అని అర్థం. సుమారు 11 అడుగుల పొడవు, 300 కిలోల వరుకు బరువు ఉంటుంది. సుమారు 5 మీటర్ల దూరం వరకు దూకుతుంది. గంటకు 65 కిమీ వేగంతో పరుగెడుతుంది. పులి ఒంటి మీద దాదాపుగా 100 చారలు ఉంటాయి. ఏ రెండు పులుల ఒంటి మీద చారలూ ఒకేలా ఉండవు. పెద్ద పులి ఉందంటే ఆ అడవిలో పర్యావరణ సమతుల్యం పరిఢవిల్లుతుంది.ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టుపక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్‌లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ఆ ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్ని రకాల జంతువు లుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతోకూడిన దట్టమైన అడవి అయ్యి ఉండాలి. ఇది పెద్దపులి రాజసం. మన దేశంలో రాయల్ బెంగాల్ టైగర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జాతి. రాణా టైగర్‌గా వ్యవహరించే ఈ పులిని మన ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి (ప్లాన్థెర టైగ్రిస్) ఫెలిడే కుటుంబానికి చెందినది; పాన్థెరా తరగతికి చెందిన నాలుగు పెద్ద పిల్లులలో ఇది ఒకటి. భారతదేశం ప్రపంచంలో కెల్లా అత్యధికంగా అడవులలో నివసించే పులుల జనాభాను కలిగి ఉన్న దేశం. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ప్రకారం, ప్రపంచంలోని పులులలో, భారత దేశంలోనే ఉన్నాయి. పూర్వకాలములో పులులు ఎక్కువగా వుండేవి. ప్రజారక్షణ కారణంగా రాజులు వాటిని వేటాడేవారు. ఇప్పుడు వాటికే రక్షణ కరువైంది అనటంలో ఎటువంటి సందేహము లేదు. పులులను వేటాడటానికి , స్మగ్లింగ్ చేయటానికి కారణం పులి చర్మం, గోర్లు, దంతాలు చాలా విలువైనవి గా భావిస్తున్నారు. పులిలో ఔషధగుణాలు వున్నాయి అని నమ్ముతారు. ఔషధ గుణాలు వున్నట్టు ఎటువంటి శాస్త్రీయమైన ఆదారాలు లేవు.

పులుల్ని వేటాడటం ఆ తర్వాత వాటి చర్మాలను ఇంట్లోని గోడలకు వేలాడదీయటం మన పూర్వపు రాజులకు ఒక ఆట. పులిగోర్లను లాకెట్లలో ధరించి మేడలో వేసుకోవటం రాచరికానికి హోదాగా భావించేవారు.మొఘల్ చక్రవర్తులలో అక్బర్ కు పులుల వేట అంటే చాలా ఇష్టం. పులుల్ని వేటాడటం అనేది రాచరికపు హుందాతనానికి దర్పణంగా భావించేవారు. జానపద సాహిత్యంలో రాజకుమారుల వీర శౌర్యాన్ని ప్రదర్శించాలంటే పులులతో తలపడటమే ఉండేది. రాజులు, జమీందారులు పూర్వం వేటను వినోదంగా భావించేవారు. గ్రామాల్లోకి వచ్చే పులులను వేటగాళ్ళు కాపుకాసి మట్టుబెట్టేవారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవటం వలన, ఇలాంటి వేటల వలన కారణాలే మయితేనేం నేడు పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. చాల రకాల పులులు ప్రస్తుతం విలుప్తమై పోయాయి. కొన్ని రకాల పులులు విలుప్తమయే ప్రమాదస్థితిలో జీవిస్తున్నాయి.పులి రాజసానికి, ఠీవికి పేరు. దాని కళ్ళలోని స్ఫుర ద్రూపం, నడకలో గాంభీర్యం చూస్తేనే వణుకు పుడుతుంది. పులి మన జాతీయ జంతువు. పూర్వపు రాజులు పులుల బొమ్మలను తమ జెండాల మీదా, మిలటరీ చిహ్నాలుగానూ ఉపయోగించేవారు. క్రీడల పోటీల సమయంలో వాటిని ఆయాదేశాల మస్కట్ లుగా కూడా రూపొందిస్తున్నారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల, వేటగాళ్ళ వల్ల పులుల సంఖ్య 2010 సంవత్సరంలో లెక్కల ప్రకారం 3200 సంఖ్యకు తగ్గిపోయాయి. పెద్ద సైజు అడవి పులులు 3.38 మీటర్ల పొడవు వరకు ఉంటుంది. 380 కిలోల బరువును కలిగి యుంటుంది. సాధారణ మగపులి దాదాపు 250 కిలోల బరువు ఉంటుంది. ఆడపులి సుమారు 160 కిలోల వరకు బరువు ఉండవచ్చు.సాధారణంగా పులులలో 41 రకాల ఉపజాతులున్నాయి. వీటిలో ఎన్నో రకాల పులులు ప్రస్తుతం అంతరించాయి.అంతరించిపోయే దశలో ఉన్నాయి. అందువలననే పులుల సంరక్షణ చాలా ఆవశ్యకం. ప్రస్తుతం ఉన్న జాతుల్లో బెంగాల్ టైగర్, ఇండో చైనీస్ టైగర్, మలయన్ టైగర్, సైబీరియన్ టైగర్, సౌత్ చైనా టైగర్, సుమత్రన్ టైగర్ ఉన్నాయి.భారత్, నేపాల్, టర్కి భూటాన్, రష్యా దేశాలలో పులులు ఎక్కువగా ఉంటాయి. 1913లో ప్రపంచ వ్యాప్తంగా పులులు లక్షదాకా ఉండేవి. పులులు అధికంగా జీవిస్తున్న దేశాలలో భారతదేశం మొదటి స్థానంలో ఉన్నది. మన దేశంలో పలు 47 అభయారణ్యాలు ఉన్నాయి. భారత్‌లో పన్నెండేళ్లలో పులుల సంఖ్య రెట్టింపైంది. 2006లో 1,411గా ఉన్న వీటి సంఖ్య, 2010లో 1,706గా ఉన్న పులుల సంఖ్య 2014 నాటికి 2,226కు, 2018లో 2,967కు చేరింది. గత ఆరేళ్లలో ఏడు వందలకు పైగా పెరిగింది. 2014లో అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పులుల సంఖ్య 68 కాగా, 2018 నాటికి ఏపీ, తెలంగాణల్లో కలిపి వీటి సంఖ్య 74కు చేరింది. ఏపీలో 48, తెలంగాణలో 26పులులు ఉన్నాయి.పెద్దపులులు గతంలో దట్టమైన అరణ్యాల్లోనే ఉండేవి. మనుషుల జాడ ఉంటే మకాం మార్చేవి. కొన్నాళ్లుగా పులుల సంతతి పెరుగుతోంది. అదే సమయంలో అటవీ విస్తీర్ణం తగ్గుతోంది. ఈ క్రమంలో ఆవాసం కోసం అటవీ శివారు ప్రాంతాలకు అంటే జనావాసాల సమీపానికి పులులు వచ్చేస్తున్నాయి.



జాతీయం-అంతర్జాతీయం



ఆసియాన్‌తో సహకారమే భవిష్యత్తు: మోదీ

- భారత్, ఆసియాన్ ప్రపంచ జనాభాలో నాలుగో వంతు
- 2014 నుంచి 100కు పైగా కార్యక్రమాలు
- 10,000కు పైగా నైపుణ్య స్కాలర్‌షిప్‌లు
- 2026 సముద్ర సహకార సంవత్సరం



మనీలాలో 17 నవంబర్‌న జరిగిన 23వ ఆసియాన్ భారత శిఖరాగ్ర సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. ప్రపంచానికి ఇప్పుడు శాంతి, స్థిరత్వం, ఊహించగల పరిస్థితులు అత్యవసరమని ఆయన అన్నారు. గత కొన్నేళ్లుగా ప్రపంచం అనేక అంతరాయాలను ఎదుర్కొందని గుర్తు చేశారు. భారత్, ఆసియాన్ భవిష్యత్తు పోటీతో కాకుండా సహకారంతో రూపొందాలని ఆయన స్పష్టం చేశారు. ఇది మంగళవారం జరిగిన సదస్సులో వినిపించిన ప్రధాన సందేశం. ఈ ప్రాంతాన్ని సామరస్యానికి దీపస్తంభంగా మార్చే సామర్థ్యం ఇరు పక్షాలకూ ఉందని ఆయన చెప్పారు. భారత్, ఆసియాన్ కలిసి ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగో వంతు ఉన్నాయని మోదీ గుర్తు చేశారు. అందువల్ల భవిష్యత్తును సహకారమే నడిపించాలని ఆయన అన్నారు. తమకు సామర్థ్యం, సంకల్పం రెండూ ఉన్నాయని చెప్పారు. కలిసి ఈ ప్రాంతాన్ని శాంతి, స్థిరత్వాలకు చిహ్నంగా మార్చగలమని పేర్కొన్నారు. ఆసియాన్ దేశానికి ఇది తన మూడో పర్యటన అని ఆయన తెలిపారు. ఆసియాన్‌కు భారత్ ఇచ్చే ప్రత్యేక ప్రాధాన్యాన్ని ఇది సూచిస్తుందన్నారు. భారత అభివృద్ధికి, ఆసియాన్ శ్రేయస్సుకు లోతైన అనుబంధం ఉందని మోదీ విశ్వసిస్తున్నట్లు చెప్పారు. రాబోయే సంవత్సరాల్లో ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2047 కాదు, ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045 కీలక పాత్ర పోషించగలదన్నారు. వికసిత భారత్ 2047 కూడా ఇరు పక్షాల ఉమ్మడి ఆకాంక్షల సాకారంలో ముఖ్యపాత్ర పోషించగలదని ఆయన అన్నారు. ఢిల్లీ వ్యూహాత్మక చొరవ గత దశాబ్దంలో ద్వైపాక్షిక సంబంధాలను ఆధునిక రంగాలకు విస్తరించిందని వివరించారు. యాక్ట్ ఈస్ట్ విధానం భారత్‌ఆసియాన్ సంబంధాలకు కొత్త ఊపు, లోతు ఇచ్చిందన్నారు. ఇప్పుడు ఈ భాగస్వామ్యం సంస్కృతి, వారసత్వాన్ని దాటి ముందుకు వెళ్లిందని చెప్పారు. డిజిటల్, రక్షణ, అంతరిక్ష రంగాల్లో భాగస్వామ్యం కొత్త కోణాలకు చేరిందని మోదీ తెలిపారు. 2014 నుంచి ప్రజల మధ్య బంధాలను బలోపేతం చేసేందుకు 100కు పైగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. దాదాపు 250 శీఘ్ర ప్రభావ ప్రాజెక్టులను ప్రారంభించామని వివరించారు. నైపుణ్యాభివృద్ధి కోసం 10,000కు పైగా స్కాలర్‌షిప్‌లు అందించామని చెప్పారు. భారత్, తొమ్మిది ఆసియాన్ దేశాల మధ్య నేరుగా విమానాలు, పెరుగుతున్న పర్యాటకం ఈ బంధానికి నిదర్శనమన్నారు. ఇవి సన్నిహిత సంబంధాలకు మరో రుజువని ఆయన పేర్కొన్నారు. ఫిలిప్పీన్స్ 2026 అధ్యక్ష బాధ్యతల ఇతివృత్తం చుట్టూ చర్చలు సాగాయి. ఈ ఏడాది ఇతివృత్తం 'మన భవిష్యత్తును కలిసి నడిపించుకుందాం' అని మోదీ గుర్తు చేశారు. ఇది ప్రత్యేక ప్రాధాన్యం కలిగినదని ఆయన అన్నారు. ఈ ప్రాంత భవిష్యత్తుకు కలిసి కొత్త మార్గం నిర్దేశించాలని పిలుపునిచ్చారు. ఆసియాన్ ఐక్యత, కేంద్రీయతకు భారత్ నిబద్ధత తిరుగులేనిదని చెప్పారు. ఆసియాన్ అధ్యక్ష బాధ్యతలు ఈ ఏడాది ఫిలిప్పీన్స్‌వే. ఈ సదస్సు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య అమలును సమీక్షించే వేదిక. 20262030 ఆసియాన్‌భారత కార్యాచరణ ప్రణాళిక అమలును కూడా నేతలు సమీక్షిస్తారు. భవిష్యత్ సహకార మార్గాలను రూపొందిస్తారు. నేటి సమావేశం భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు చేరుస్తుందని మోదీ నమ్మకం వ్యక్తం చేశారు. 2026ను ఆసియాన్ భారత సముద్ర సహకార సంవత్సరంగా ఇరు పక్షాలు జరుపుకుంటున్నాయి. 2027లో చర్చా సంబంధాల 35వ వార్షికోత్సవం రానుంది. అదే ఏడాది సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఐదేళ్లు పూర్తవుతాయి. సురక్షిత, సమ్మిళిత, సంపన్న ఇండోపసిఫిక్ నిర్మాణానికి ఇది తోడ్పడుతుందని మోదీ అన్నారు. అదే రోజు మోదీ 21వ తూర్పు ఆసియా సదస్సులో పాల్గొనాల్సి ఉంది.

భారత్ సమిట్ నినాదం వివాదం సుప్రీంకోర్టుకు చేరింది

- సిట్ కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.
- సమిట్ వివాదంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.
- తెలంగాణ బీజేపీ 16 నవంబర్‌న ఎఫ్ఆర్ఆర్ఓలో ఫిర్యాదు చేసింది.





సీనియర్ ప్రతినిధి హైదరాబాద్‌లో జరిగిన భారత్ సమిట్ 2026 సందర్భంగా వినిపించిన ఒక రాజకీయ నినాదం వివాదంగా మారింది. ఆ వివాదం ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. ఇటలీకి చెందిన ఒక ప్రముఖ నేత ఓటు చోర్, గద్దె దిగు అనే నినాదం ఇచ్చారని ఆరోపణ. ఈ ఆరోపణపై సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. ఘటనపై నిష్పక్షపాత విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం, అంటే సిట్, ఏర్పాటు చేయాలని పిటిషన్ కోరింది. ఈ కేసు ఢిల్లీ కేంద్రంగా న్యాయపోరాటంగా రూపం దాల్చింది. తెలంగాణ ప్రభుత్వం భారత్ సమిట్ 2026ను 13, 14 నవంబర్‌లలో నిర్వహించింది. ఈ సదస్సులో పలువురు విదేశీ అతిథులు పాల్గొన్నారు. వారిలో ఇటలీకి చెందిన ఒక ప్రముఖ నేత కూడా ఉన్నారు. ఆయన పేరు జియాకోమో ఫిలిబెక్. ఆయన పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్స్ ప్రధాన కార్యదర్శి అని ఆరోపణల్లో పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఆయన నినాదం ఇచ్చారని పిటిషన్ ఆరోపిస్తోంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి మద్దతుగా ఫిలిబెక్ ఈ నినాదం ఇచ్చారని ఆరోపణ ఉంది. ఓటు చోర్, గద్దె దిగు అనే మాటలు ఆయన నోట వచ్చాయని చెబుతున్నారు. ఈ ఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత దేశ రాజకీయ వర్గాల్లో ఆరోపణలు, ప్రత్యారోపణలు మొదలయ్యాయి. సమిట్‌పై రాజకీయ విమర్శలు పెరిగాయి. వివాదం క్రమంగా పెద్దదైంది. చివరకు అది కోర్టు గడప తొక్కింది. సీనియర్ న్యాయవాది జాహిద్ అలీ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఆయన రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సమిట్‌లో పాల్గొన్న విదేశీ ప్రతినిధులు భారత అంతర్గత రాజకీయ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ఇది దేశ సార్వభౌమత్వానికి ఆందోళనకరమని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ ఆరోపణలే పిటిషన్‌కు ప్రధాన ఆధారం. కోర్టు ఈ అంశాన్ని పరిశీలించాల్సి ఉంది. విదేశీ ప్రతినిధుల వీసా నిబంధనల ఉల్లంఘనపై లోతైన దర్యాప్తు జరగాలని పిటిషన్ కోరింది. ఈ ఉల్లంఘన జరిగి ఉండే అవకాశం ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. ఇందుకోసం స్వతంత్ర సిట్‌ను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరగాలన్నది ఆయన కోరిక. ఈ దర్యాప్తు పరిధి చాలా విస్తృతంగా ఉండాలని ఆయన కోరుతున్నారు. కోర్టు నిర్ణయం ఇంకా రాలేదు. సమిట్ నిర్వహణకు సంబంధించిన అన్ని ప్రభుత్వ అనుమతులను, ప్రక్రియలను కూడా పరిశీలించాలని పిటిషన్ కోరింది. ఈ కోరిక దర్యాప్తు పరిధిని మరింత పెంచుతోంది. తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన అనుమతుల ప్రక్రియ కూడా ఇందులో ఉంది. నిర్వహణలోని ప్రతి దశను తనిఖీ చేయాలని పిటిషనర్ ఆశిస్తున్నారు. ఇది కేవలం నినాదం కేసుకే పరిమితం కాలేదు. పిటిషన్ పరిధి నిర్వహణ వరకు విస్తరించింది. జాహిద్ అలీ తెలంగాణ ప్రభుత్వం నుంచి బహిరంగ క్షమాపణ కోరారు. వివాదానికి సంబంధించిన అన్ని వీడియో ఫుటేజీలను తొలగించాలని కూడా ఆయన అభ్యర్థించారు. అన్ని ఎలక్ట్రానిక్ ఆధారాలను భద్రపరచాలని తక్షణ ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ అభ్యర్థనలు పిటిషన్‌లో భాగంగా ఉన్నాయి. వీటిపై ఇంకా కోర్టు స్పందించలేదు. ప్రభుత్వ వైఖరి కూడా వెల్లడి కాలేదు. భారతీయ జనతా పార్టీ ఈ అంశంపై చురుకుగా స్పందించింది. తెలంగాణ బీజేపీ విభాగం 16 నవంబర్‌న ఫిర్యాదు చేసింది. ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో, అంటే ఎఫ్ఆర్ఆర్ఓలో, ఈ ఫిర్యాదు నమోదైంది. జియాకోమో ఫిలిబెక్‌పై, సమిట్ నిర్వాహకులపై చర్య తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేసింది. దీంతో రాజకీయ వివాదం మరింత ముదిరింది. అయితే ఫిలిబెక్ తన ప్రసంగంలో తన వైఖరిని స్పష్టం చేశారని ఉంది. ప్రజాస్వామ్య రక్షణకు, ఓటర్ల జాబితా శుద్ధికి రాహుల్ గాంధీ చేస్తున్న కృషికి తన ప్రచారం మద్దతిస్తుందని ఆయన అన్నారు. రెండు వారాల క్రితం రాంలీలా మైదానం వరకు రాహుల్ గాంధీతో కలిసి నడిచానని ఆయన గుర్తుచేశారు. ప్రజాస్వామ్యం సులభంగా దొరకదని ఆయన వ్యాఖ్యానించారు. దానిని కాపాడేది నిలబడే ధైర్యం ఉన్నవారేనని అన్నారు. భారత్‌లో ప్రజాస్వామ్య రక్షణ కోసం రాహుల్ గాంధీతో, కాంగ్రెస్ పార్టీతో కలిసి నిలుస్తానని ఫిలిబెక్ చెప్పారు. ఇది ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశంగా నమోదైంది. ఈ మాటలనే ఆయన మద్దతు ప్రకటనగా ఉటంకిస్తున్నారు. ఆయన వైఖరికి, పిటిషన్‌లోని ఆరోపణలకు మధ్య స్పష్టమైన తేడా ఉంది. ఇరుపక్షాల వాదనలు ఇప్పుడు కోర్టు ముందున్నాయి. వివాదం రాజకీయ స్థాయిని దాటి చట్టపరమైన పోరాటంగా మారింది. సమిట్‌లో నినాదాల వివాదం ఇప్పుడు ముఖ్యమైన న్యాయ పోరాటంగా రూపుదిద్దుకుంది. అందరి దృష్టి సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై ఉంది. ఈ పిటిషన్‌పై తుది నిర్ణయం ఇంకా రావాల్సి ఉంది. సిట్ ఏర్పాటుపై కోర్టు ఏమంటుందో తేలాల్సి ఉంది. క్షమాపణ, ఆధారాల భద్రతపై ఆదేశాలు వస్తాయా అన్నది వేచిచూడాలి. అప్పటివరకు ఈ వివాదం కొనసాగనుంది.

ఎగుమతి ఆదాయంలో 80 శాతానికి పైగా వాటా...

- 30,000 టాకాల కనీస వేతనం కార్మికుల డిమాండ్.



ఢాకా చుట్టుపక్కల పారిశ్రామిక ప్రాంతంలో వస్త్ర కార్మికులు ఆందోళనకు దిగారు. అధిక వేతనాలు డిమాండ్ చేస్తూ మూడు ప్రధాన రహదారులను దిగ్బంధించారు. 2026 నవంబర్ 17 మంగళవారం అధికారులు 1,000కు పైగా పారామిలటరీ సిబ్బందిని మోహరించారు. నిరసనకారులు పోలీసులతో ఘర్షణ పడ్డారు. రహదారుల దిగ్బంధంతో ట్రాఫిక్ స్తంభించి, వాహనాలు భారీగా నిలిచిపోయాయి. బంగ్లాదేశ్ వస్త్ర రంగంలో కొద్ది వారాలుగా అడపాదడపా ఆందోళనలు సాగుతున్నాయి. పోలీసులు, పారామిలటరీ సిబ్బంది టియర్ గ్యాస్ షెల్స్, సౌండ్ గ్రెనేడ్లు, లాఠీలు ప్రయోగించారు. ఢాకాఅరిచా, ఢాకాతంగైల్, ఢాకామైమెన్సింగ్ రహదారులపై కార్మికులు బైఠాయించారు. వారిని చెదరగొట్టేందుకు బలగాలు ప్రయత్నించాయి. ఈ ప్రయత్నంలో పలుచోట్ల ఘర్షణలు చెలరేగాయి. రెండు రహదారులను క్లియర్ చేశామని పోలీసులు తెలిపారు. ఢాకామైమెన్సింగ్ రహదారిపై మాత్రం అడపాదడపా దిగ్బంధాలు కొనసాగాయి. సరిహద్దు రక్షక దళం బీజీబీ 42 ప్లాటూన్లను మోహరించినట్లు తెలిపింది. ఆశులియా, గాజీపూర్, నారాయణగంజ్ పారిశ్రామిక కేంద్రాల్లో ఈ బలగాలు పహారా కాస్తున్నాయి. రెడీమేడ్ గార్మెంట్ కార్మికులపై నిఘాకు డ్రోన్లు కూడా వాడుతున్నారని అధికారులు చెప్పారు. రహదారులను క్లియర్ చేసి నిరసనకారులను చెదరగొట్టే పనిలో ఉన్నామని పోలీసు ప్రతినిధి తెలిపారు. పరిస్థితి అదుపులోకి రావడానికి ఇంకా సమయం పట్టే అవకాశం కనిపిస్తోంది. కార్మికుల ఆందోళనతో కర్మాగారాల కార్యకలాపాలు దెబ్బతిన్నాయి. మంగళవారం కనీసం 37 వస్త్ర కర్మాగారాలను మూసివేసినట్లు పోలీసులు ప్రకటించారు. కార్మికులు నిరసనల్లో చేరేందుకు పనిప్రదేశాలను వదిలివెళ్లడంతో మరిన్ని ఫ్యాక్టరీలు తాత్కాలికంగా ఉత్పత్తి ఆపాయి. కొందరు కార్మికులు సమీప ఫ్యాక్టరీల్లోకి వెళ్లినా పనులు నిలిపివేశారని ఒక పత్రిక రాసింది. ఉత్పత్తి నిలిచిపోవడం ఎగుమతి ఆర్డర్లపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. యజమానులు షిప్మెంట్ల ఆలస్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఢాకాలోని మిర్పూర్‌లో దారుస్ సలాం, షా అలీ పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో కార్మికులు గుమిగూడారు. మిర్పూర్10 రౌండ్‌అబౌట్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. 10.30 గంటల సమయంలో సౌండ్ గ్రెనేడ్లు ప్రయోగించారని స్టేషన్ అధికారి హఫీజుర్ రహమాన్ చెప్పినట్లు ప్రొథోమ్ ఆలో రాసింది. సావర్‌లోని ఫుల్బారియాలో 11 గంటల సమయంలో ఢాకాఅరిచా రహదారిని కార్మికులు దిగ్బంధించారు. ఈ దిగ్బంధం 11.50 గంటల వరకు కొనసాగి, ప్రయాణికులకు ఇబ్బంది కలిగింది. హేమాయెత్‌పూర్‌లోని పద్మార్ మోర్, ఆశులియాలోని ఖేజుర్ బాగాన్, జామ్‌గోరా ప్రాంతాల్లో ముందుగానే ఘర్షణలు జరిగాయి. కార్మికులు టైర్లు, చెత్తను తగలబెట్టి రోడ్లను అడ్డుకునేందుకు ప్రయత్నించారని ప్రొథోమ్ ఆలో రాసింది. పోలీసులు, బీజీబీ సిబ్బంది టియర్ గ్యాస్, సౌండ్ గ్రెనేడ్లు వాడారు. కార్మికులు ఇటుకలు, రాళ్లు రువ్వారని ఢాకా ట్రిబ్యూన్ పేర్కొంది. తర్వాత కార్మికులు చెదిరిపోయి సమీప రోడ్లు, సందుల్లో నిలబడగా అక్కడ కూడా ఘర్షణలు సాగాయి. కార్మికులు నెలవారీ కనీస వేతనాన్ని 12,500 టాకాల నుంచి 30,000 టాకాలకు పెంచాలని కోరుతున్నారు. ఇది సుమారు 100 డాలర్ల నుంచి 240 డాలర్లకు సమానం. ఆహారం, ఇల్లు, రవాణా, వైద్య ఖర్చులు పెరిగాయని వారు చెబుతున్నారు. బతకడానికి సరిపడా వేతనం కావాలన్నదే ప్రధాన డిమాండ్. ఆదాయాలు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరగలేదని కార్మికులు వాదిస్తున్నారు. అక్టోబర్ చివర్లో మొదలైన నిరసనలు ప్రధాన వస్త్ర ప్రాంతాలకు విస్తరించాయి. ప్రభుత్వం 1 నవంబర్‌న ఆరుగురు సభ్యుల కనీస వేతన మండలిని ఏర్పాటు చేసింది. కార్మికులు, ఫ్యాక్టరీ యజమానులు, ప్రభుత్వ ప్రతినిధులు ఇందులో ఉన్నారు. సీనియర్ జిల్లా జడ్జి అధ్యక్షత వహిస్తున్నారు. మండలి 4, 9 నవంబర్‌లలో రెండు సమావేశాలు నిర్వహించింది. నవంబర్ చివరికల్లా సిఫార్సులు ఖరారు చేయాలని ముందే నిర్ణయించింది.

ఒమన్ సమీప హార్మూజ్ జలసంధిలో మందుపాతర తాకి ట్యాంకర్‌లో మంటలు, ఇరవై నాలుగు గంటల్లో నాలుగో దాడి



ఒమన్ సమీపంలోని తూర్పు హార్మూజ్ జలసంధిలో ఒక చమురు ట్యాంకర్ నావికా మందుపాతరను ఢీకొని మంటల్లో చిక్కుకుంది. యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ (యూకేఎంటీఓ) ఎక్స్‌లో ఈ విషయం తెలిపింది. ఈ ప్రాంతంలో 24 గంటల్లో ఇది నాలుగో దాడిగా చెబుతున్నారు. ఇరాన్ నౌకాదళం కూడా ఈ ఘటనను ధ్రువీకరించింది. యూకేఎంటీఓకు ఒమన్ సమీపంలో జలసంధి దాటుతున్న ట్యాంకర్‌పై దాడి జరిగినట్టు సమాచారం అందింది. నౌక పనికిరాకుండా పోయిందని, ఇంజిన్ గదిలో మంటలు చెలరేగాయని సంస్థ పేర్కొంది. సిబ్బంది అంతా సురక్షితంగా ఉన్నారని తెలిపింది. నష్టం ఎంత జరిగిందనే వివరాలు ఇంకా రావాల్సి ఉంది. ట్యాంకర్ నిషేధిత ప్రాంతంలో నావిగేషన్ వ్యవస్థలు ఆపేసి ప్రయాణిస్తోందని ఇరాన్ నౌకాదళం ఆరోపించింది. హార్మూజ్ జలసంధికి తూర్పున ఉన్న ఆ ప్రాంతంలో నిబంధనలు ఉల్లంఘించిందని పేర్కొంది. ఈ వివరాలను ఇరాన్ ప్రభుత్వ ప్రసార సంస్థ ఐఆర్ఐబీ ప్రసారం చేసింది. ట్యాంకర్‌కు గణనీయమైన నష్టం వాటిల్లిందని నౌకాదళం ధ్రువీకరించింది. సాయుధ దళాలతో సమన్వయం లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా కదిలితే మందుపాతరలు, మంటలు ఎదురవుతాయని ఇరాన్ నౌకాదళం హెచ్చరించింది. సురక్షిత ప్రయాణానికి ఇరాన్ దళాలతో సమన్వయం తప్పనిసరని స్పష్టం చేసింది. సముద్ర నిబంధనలను పాటించాలని నౌకలను కోరింది. ఈ ప్రాంతంలో ఇలాంటి హెచ్చరికలు ఇరాన్ గతంలోనూ పలుమార్లు జారీ చేసింది. ఈ ఘటనకు ఒక రోజు ముందే హార్మూజ్‌లో మరో చమురు ట్యాంకర్ మంటల్లో చిక్కుకుంది. గుర్తు తెలియని ప్రక్షేపకం తాకడంతో ఇంజిన్ గదిలో మంటలు చెలరేగాయని యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ తెలిపింది. భద్రతా పర్యవేక్షణ సంస్థ వాన్‌గార్డ్ ఆ నౌకను పనామా జెండాతో ఉన్న ఆన్ ఫీనిక్స్‌గా గుర్తించింది. ఒమన్ తీరానికి మూడు నాటికల్ మైళ్ల దూరంలో అది దెబ్బతిందని చెప్పింది. ఆన్ ఫీనిక్స్ ఘటనలో సిబ్బంది అంతా సురక్షితమని రెండు సంస్థలూ తెలిపాయి. అంతకుముందు కొన్ని గంటల్లోనే రెండు చమురు ట్యాంకర్లు నావికా మందుపాతరలను ఢీకొన్నాయి. నిషేధిత మార్గంలో దూరిపోవడానికి ప్రయత్నించినప్పుడు ఇది జరిగిందని ఇరాన్ చెప్పింది.

భారత్‌లో ఇన్‌స్టాగ్రామ్ సిఫారసులపై మెటా కత్తెర



- అనుసరించని ఖాతాల నుంచి సిఫారసయ్యే కంటెంట్‌కు మార్పులు వర్తిస్తాయి.
- ఫిర్యాదులు ఏడాది క్రితంతో పోలిస్తే సగానికి తగ్గాయని మెటా తెలిపింది.

భారత్‌లో ఇన్‌స్టాగ్రామ్ సిఫారసు వ్యవస్థలను మార్చినట్లు మెటా మంగళవారం ప్రకటించింది. అవాంఛిత కంటెంట్‌ను తగ్గించి, వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడమే లక్ష్యమని సంస్థ తెలిపింది. లైంగిక సూచనలతో కూడిన, హింసాత్మక కంటెంట్ చూపే పరిమాణాన్ని ఈ మార్పులతో తగ్గించారు. హింసకు దారితీసే లేదా శాంతిభద్రతలకు భంగం కలిగించే కంటెంట్‌పై తనిఖీలు కఠినతరం చేయాలని కేంద్రం కోరిన నెల తర్వాత ఈ ప్రకటన వచ్చింది. పోస్టుల సిఫారసులను సమీక్షించాలని కూడా కేంద్రం సంస్థను కోరింది. గత ఏడాదిలో డిఫాల్ట్ భద్రతా చర్యలను బలోపేతం చేశామని మెటా వివరించింది. వినియోగదారుల అభిప్రాయాలకు స్పందనగానే ఇలా చేశామని పేర్కొంది. తాజా మార్పులు వినియోగదారులు అనుసరించని ఖాతాల నుంచి సిఫారసు అయ్యే కంటెంట్‌కు వర్తిస్తాయి. ఇన్‌స్టాగ్రామ్ ఏమి సిఫారసు చేయాలో మార్చడమే ఈ చర్య ఉద్దేశమని సంస్థ స్పష్టం చేసింది. అలాంటి కంటెంట్‌పై పూర్తి నిషేధం విధించడం లేదని కూడా తెలిపింది. మరింత సామర్థ్యం గల ఏఐ నమూనాలను వాడుతున్నట్లు మెటా వెల్లడించింది. ఎవరైనా ఫిర్యాదు చేసే వరకు వేచి చూడకుండా, ఈ నమూనాలు కంటెంట్‌ను నేరుగా అంచనా వేస్తాయి. దీనివల్ల ప్రజలు చూడాలనుకోని కంటెంట్‌లో ఎక్కువ భాగాన్ని గుర్తించగలుగుతున్నామని సంస్థ చెప్పింది. భారత్ కోసమే వ్యవస్థలను ప్రత్యేకంగా మెరుగుపరిచినట్లు కూడా పేర్కొంది. సిఫారసు మార్గదర్శకాలకు విరుద్ధమైన కంటెంట్‌ను భారత్‌లో ముందుగానే ఎక్కువగా తగ్గించగలిగామని మెటా తెలిపింది. ఫలితంగా సిఫారసు అయిన కంటెంట్‌పై ప్రజలు ఫిర్యాదు చేసే సందర్భాలు ఏడాది క్రితంతో పోలిస్తే సగానికి తగ్గాయని సంస్థ వెల్లడించింది. ఈ మార్పులు ఫలితాలిస్తున్నాయనడానికి ఇదే నిదర్శనమని పేర్కొంది. అయితే ఈ గణాంకాలు సంస్థ స్వయంగా చెప్పినవే. గత నెల కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ మెటాకు ఒక సూచన పంపింది. సిఫారసు వ్యవస్థల ద్వారా విస్తృతంగా వ్యాపించే పోస్టులను త్వరగా గుర్తించి, ఫ్లాగ్ చేయాలని కోరింది. అలాంటి పోస్టులు గందరగోళం, హింస లేదా ప్రజా శాంతికి భంగం కలిగించవచ్చని పేర్కొంది. ఈ విషయాన్ని హెచ్‌టీ ఇంతకుముందే వెల్లడించింది. మెటా నిర్వహించే వేదికల ఫీడ్‌లలో కొన్ని కంటెంట్ ప్రముఖంగా కనిపిస్తోందని మంత్రిత్వ శాఖ దృష్టికి వచ్చిందని సూచనలో ఉంది. ప్రజా కార్యక్రమాలు, పరిణామాలకు సంబంధించిన వీడియోలు, చిత్రాలు, ప్రకటనలు, గ్రాఫిక్స్ ఇందులో ఉన్నాయని పేర్కొంది. తగిన సందర్భం లేకుండా లేదా అతిగా పెంచి చూపితే ప్రజల్లో గందరగోళం, ఆందోళన కలగవచ్చని హెచ్చరించింది. సిఫారసు, కంటెంట్ ర్యాంకింగ్ వ్యవస్థలను పరిశీలించాలని కేంద్రం మెటాను కోరింది. తప్పుదారి పట్టించే, మార్చిన లేదా సందర్భం లేని విషయాలు అతిగా విస్తరించకుండా లేదా పదేపదే సిఫారసు కాకుండా చూడాలని స్పష్టం చేసింది.

ట్రంప్ శిక్షపై సమాఖ్య అప్పీలు కోర్టులో విచారణ పూర్తి, తీర్పు రాలేదు

- రాష్ట్ర కోర్టు తీర్పు రాలేదు.
- రాష్ట్ర కోర్టు తీర్పు పెండింగ్.



వాషింగ్టన్‌లో అమెరికా సమాఖ్య అప్పీలు కోర్టు ఒక అంశాన్ని పరిశీలిస్తోంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై నమోదైన గోప్యత చెల్లింపుల కేసులో తాను జోక్యం చేసుకోవచ్చా అన్నదే ఆ అంశం. న్యూయార్క్ రాష్ట్ర అప్పీలు కోర్టు ఇప్పటికే ఈ కేసులో వాదనలు విన్నది. ట్రంప్ శిక్షను రద్దు చేయాలన్న అప్పీలుపై ఆ వాదనలు జరిగాయి. సమాఖ్య కోర్టు ఇంకా ఎలాంటి తీర్పూ ఇవ్వలేదు. వ్యాపార రికార్డుల్లో అవకతవకలకు సంబంధించి 34 తీవ్రమైన నేరారోపణల్లో ట్రంప్ మే 2024లో దోషిగా తేలారు. నటి స్టార్మీ డేనియల్స్‌కు ఇచ్చిన 1,30,000 అమెరికన్ డాలర్ల చెల్లింపును దాచేందుకు రికార్డులను తారుమారు చేశారన్నది ఆయనపై అభియోగం. ట్రంప్ ఆ ఆరోపణలను మొదటి నుంచీ తిరస్కరిస్తున్నారు. ఈ కేసులో ఆయనకు ఇప్పటివరకు ఎలాంటి శిక్షా విధించలేదు. మీడియా కథనాల ప్రకారం, అమెరికా సెకండ్ సర్క్యూట్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్‌కు చెందిన ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ జరిపింది. ట్రంప్ న్యాయవాదిని, ఒక ప్రభుత్వ ప్రాసిక్యూటర్‌ను ధర్మాసనం ప్రశ్నించింది. ఈ విచారణ కేసును రాష్ట్ర కోర్టు నుంచి సమాఖ్య కోర్టుకు మార్చేందుకు ట్రంప్ చేసిన తాజా ప్రయత్నానికి సంబంధించినది. రెండు పక్షాలు 11 రోజుల్లో రెండోసారి కోర్టు ముందుకు వచ్చాయి. కేసు సమాఖ్య కోర్టుకు మారితే అధ్యక్షుడిగా తనకు లభించే చట్టపరమైన రక్షణ ఆధారంగా కేసును కొట్టివేయాలని ట్రంప్ కోరవచ్చు. ఆ దిశగా ఆయన న్యాయవాది సోమవారం సెకండ్ సర్క్యూట్ న్యాయమూర్తులను కోరారు. వీలైనంత త్వరగా ఉత్తర్వులు జారీ చేసి కేసును తమ పరిధిలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అపెలేట్ డివిజన్‌లో కొనసాగుతున్న పరిశీలనను నిలిపివేయాలని కూడా అడిగారు. శిక్షను రద్దు చేయించుకోవడానికి ట్రంప్ రెండు స్థాయిల్లో న్యాయపోరాటం చేస్తున్నారు. రిపబ్లికన్ పార్టీ నేత అయిన ఆయన సమాఖ్య కోర్టులో పోరాడుతున్నారు. అదే సమయంలో న్యూయార్క్ రాష్ట్ర కోర్టుల్లో సాధారణ అప్పీలు ప్రక్రియ ద్వారా కూడా శిక్షను సవాలు చేశారు. ఈ రెండు మార్గాల్లో కోర్టులు ఇంకా తీర్పులు వెలువరించలేదు. రాష్ట్ర మధ్యంతర అప్పీలు కోర్టు అయిన అపెలేట్ డివిజన్‌లో 5 నవంబర్‌న వాదనలు జరిగాయి. ఆ కోర్టు కూడా ఇంకా తీర్పు ఇవ్వలేదు. కేసు విచారణ మొదలైనప్పుడు ట్రంప్ మళ్లీ అధ్యక్షుడు కావడానికి ఎన్నికల ప్రచారం చేస్తున్నారు.

పండుగ సీజన్‌లో రుణాల జోరు

పండుగ సీజన్‌లో తక్షణ వ్యక్తిగత రుణాల పంపిణీ గణనీయంగా పెరిగిందని ఆర్థిక సేవల వేదిక పైసాబజార్ వెల్లడించింది. హైదరాబాద్లో నవంబర్ 17న ఈ వివరాలు తెలిపింది. దేశవ్యాప్తంగా రుణాల పంపిణీ 32 శాతం పెరిగిందని పేర్కొంది. గత ఏడాదితో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో 50 శాతం వృద్ధి నమోదైంది. తెలంగాణలో ఈ వృద్ధి 38 శాతంగా ఉంది. మొత్తం పంపిణీలో మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్ వాటా మూడింట ఒక వంతుకు పైగా ఉంది. 2025, 2026 సంపత్సరాల్లో అక్టోబర్ నెలలోనే అత్యధికంగా రుణాలు పంపిణీ అయ్యాయి. 46 నుంచి 55 ఏళ్ల వయసు వారిలో రుణాల పంపిణీ 70 శాతం పెరిగింది. ఈ వర్గం రుణాల్లో ప్రధాన భాగంగా నిలిచింది. మొత్తం రుణాల్లో 36 నుంచి 45 ఏళ్ల వయసు వారు 40 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉన్నారు. 25 నుంచి 35 ఏళ్ల వయసు వారు 36 శాతం వాటాతో రెండో స్థానంలో నిలిచారు. దేశంలోని 800కు పైగా పట్టణాలు, నగరాల్లో ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు గణాంకాలను విశ్లేషించారు. పైసాబజార్ సీఈఓ

వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

కుటుంబ పెద్దకు రూ.5 లక్షల భరోసా!



సూర్యాపేట, నవంబర్ 17: వుదయం ప్రతినిధి సూర్యాపేట జిల్లాలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు కానుంది. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబానికి అండగా నిలవాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ఈ పథకం ఈనెల 19న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతుందని, ఆ రోజు నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. మంగళవారం మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని కుటుంబాలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈనెల 19 నుంచి డిసెంబర్ 20 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తుదారు కుటుంబాన్ని పోషించే వ్యక్తి అయి ఉండాలన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల లోపు వయసున్నవారికి మాత్రమే అర్హత ఉంటుందని తెలిపారు. పేద, ధనిక తేడా లేకుండా ప్రతి కుటుంబం ఈ పథకంలో చేరవచ్చని కలెక్టర్ చెప్పారు. కుటుంబ పెద్ద మరణిస్తే రూ.5 లక్షల జీవిత బీమా అందుతుందన్నారు. దరఖాస్తుకు ఎలాంటి చార్జీలు, ఫీజులు, ప్రీమియంలు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ హామీతో నిరుపేద కుటుంబాలకు పెద్ద ఊరట లభించనుంది. రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు లేనివారికి కూడా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు జత చేయాలని సూచించారు. ఈనెల 19న రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ప్రారంభమవుతుందని కలెక్టర్ వెల్లడించారు. ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో, మున్సిపల్ వార్డు కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలో ఒక సెంటర్ ఇన్చార్జిని నియమించాలన్నారు. ప్రతి 3 నుంచి 4 క్లస్టర్లకు ఒక సూపర్వైజర్ ఉంటారని కలెక్టర్ తెలిపారు. ఫోటోలు, డిక్లరేషన్ అవసరం లేదని స్పష్టం చేశారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్రతి కుటుంబానికి పథకం గురించి తెలియజేయాలని ఆదేశించారు. ముందుగానే గ్రామాల్లో టామ్ టామ్ వేయించాలని కలెక్టర్ సూచించారు.

నూతన చేయూత పింఛన్దారులుకు మంజూరు పత్రాలు అందించిన మాజీమంత్రి కొండా సురేఖ





వరంగల్ (వుదయం ప్రతినిధి) నవంబర్ 17,

మాజీమంత్రి కొండా సురేఖ నవంబర్ 17న వరంగల్లో నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమం ఎల్బీనగర్‌లోని ఏ వన్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయూత పింఛన్ పథకాన్ని అమలు చేస్తోంది. కొత్త లబ్ధిదారులకు ఈ పత్రాలు అందాయి. తూర్పు శాసనసభ్యులు కూడా అయిన కొండా సురేఖ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. జిల్లా అధికారులు, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కూడా వేదికపై ఉన్నారు. కూడా చైర్మన్, మాజీ కార్పొరేటర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యంలో పింఛన్ పత్రాల పంపిణీ సాగింది. 37 వ డివిజన్ పరిధిలో 156 మంది నూతన లబ్ధిదారులకు పత్రాలు అందాయి. వీరిలో వితంతువులు, ఒంటరి మహిళలు ఉన్నారు. వృద్ధులు, వికలాంగులు కూడా ఈ జాబితాలో ఉన్నారు. పింఛన్లు వీరందరికీ కొత్తగా మంజూరయ్యాయి. స్థానిక మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు. ఆమె డివిజన్ లబ్ధిదారుల చేతికి నేరుగా పత్రాలు ఇచ్చారు. కొండా సురేఖ కూడా ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. లబ్ధిదారులు పత్రాలు అందుకున్నారు. సభలో మాట్లాడిన కొండా సురేఖ పింఛన్ల ఆలస్యంపై స్పందించారు. అర్హులైన వారు కొన్ని సంవత్సరాలుగా పింఛన్ కోసం ఎదురుచూస్తున్నారని ఆమె చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన హామీని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ పింఛన్లు ఇస్తామని ఆ హామీ. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు మంజూరు పత్రాలు అందించామని ఆమె తెలిపారు. డివిజన్‌లో ఇంకా కొందరు అర్హులు మిగిలి ఉన్నారని చెప్పారు. వారిని కూడా సర్వే చేస్తామని పేర్కొన్నారు. అర్హులందరికీ పింఛన్లు అందేలా కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ రవి, బిల్ కలెక్టర్ పూర్ణచందర్ పాల్గొన్నారు. స్థానిక నాయకులు సంగారబోయిన చందర్, మైదం లత ప్రతాప్ కూడా ఉన్నారు.

యాసంగి సీజన్‌లో జిల్లాలో వరి సాగు చేయడానికి పూర్తి నష్టదాయకం – జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) పెద్దపల్లిలో నవంబర్ 17న యాసంగి సాగు ప్రణాళికపై సమీక్ష జరిగింది. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమావేశమయ్యారు. యాసంగిలో రైతులు వరికి బదులు ఆరుతడి పంటలు వేసేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు. యాసంగి సీజన్‌లో జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ వరి సాగుకు వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఆ పంటల విత్తనాలను సబ్సిడీపై అందించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని కలెక్టర్ తెలిపారు. దీంతో భూగర్భ జలమట్టాలు రోజురోజుకూ తగ్గుతున్నాయని చెప్పారు. ఎస్ఆర్ఎస్పీలో కూడా నీటిమట్టం తక్కువగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాగునీటి విడుదల సాధ్యం కాదని, ఉన్న నీరు తాగునీటి అవసరాలకే సరిపోతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విద్యుత్ సరఫరాలోనూ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. అందువల్ల రైతులు వరి జోలికి వెళ్లకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరుతడి పంటల విత్తనాలను రైతులకు ముందుగానే అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులు ఏ పంటలు సాగు చేస్తున్నారో వివరాలు సేకరించాలన్నారు. ముఖ్యంగా మొక్కజొన్న సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఒక ఎకరం వరికి వాడే నీటితో నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు వేసే అవకాశం దీనివల్ల ఉంటుందన్నారు. నీటి లభ్యత, వాతావరణానికి తగిన లాభదాయక పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. యాసంగి సాగు ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్ పాల్గొన్నారు. ఇతర సంబంధిత అధికారులు కూడా హాజరయ్యారు.

జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో చిట్యాల కళాశాల విద్యార్థినుల ప్రతిభ



చిట్యాల, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): చిట్యాల, నవంబర్ 17: జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల చిట్యాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. వారు బహుమతులు సాధించి కళాశాలకు పేరు తెచ్చారు. విజేతలకు ప్రశంసలు వెల్లువెత్తాయి. బైపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న అవంచ వైష్ణవి డ్రాయింగ్ విభాగంలో తన ప్రతిభను చాటుకుంది. ఆమె జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ విజయం కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. డాన్స్ పోటీల్లో తిప్పని అంజలి మరియు ఆమె బృందం ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ బృందం రెండవ బహుమతిని సాధించింది. కళాశాల విద్యార్థినుల సమష్టి కృషికి ఇది నిదర్శనం. విజేతలుగా నిలిచిన విద్యార్థినులు స్థానిక ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా మంగళవారం బహుమతులు అందుకున్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం వారికి మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చింది. ఇది విద్యార్థినులకు ఎంతో ఉత్సాహాన్ని అందించింది. కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీదేవి విజేత విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి యువజన ఉత్సవాలు దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. కళాత్మక నైపుణ్యాలను పెంపొందించడంలో ఇవి ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం. యుగంధర్, వేముల రాజు, అధ్యాపకులు విజేతలను అభినందించారు.

8వ ఖోలో ఇండియా యూత్ గేమ్స్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్



ఖమ్మం వుదయం బ్యూరో, నవంబర్ 17 ఖమ్మంలో 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ఏర్పాట్లు వేగం పుంజుకున్నాయి. సర్దార్ పటేల్ స్టేడియంలో కలెక్టర్ దివాకర టి ఎస్ పరిశీలన నిర్వహించారు. పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ దివాకర టి ఎస్ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు. క్రీడల విజయానికి నాణ్యతలో రాజీ వద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల కోసం రూ. 3.12 కోట్ల వ్యయం జరుగుతోందని అధికారులు తెలిపారు. కొత్త సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌కు లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చైన్ లింక్ మెష్, ప్రహరీ గోడ పనులు చేపట్టాలని సూచించారు. హ్యామర్ త్రో కేజ్, గేటు, ఆర్చ్ నిర్మాణాలు కూడా చేయాలి. మరుగుదొడ్ల మరమ్మతులు, పెయింటింగ్, టైల్స్ పనులు పూర్తిచేయాలి. అథ్లెట్లు, సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రధాన భవనం నుంచి మెయిన్ గేట్ వరకు బీటీ రోడ్డు నిర్మించాలి. గదులకు పెయింటింగ్, తలుపులు, కిటికీలు, విద్యుత్ మరమ్మతులు చేపట్టాలి. వాకింగ్ ట్రాక్‌ను సమతలీకరించాలని కలెక్టర్ సూచించారు. సీటింగ్ గ్యాలరీల వద్ద టెన్సైల్ కోనికల్ షేడ్లు ఏర్పాటు చేయాలి. వీధి దీపాలు, నీటి ట్యాంకు కనెక్షన్లు కూడా కల్పించాలి. ఖేలో ఇండియా క్రీడల సమయానికి ముందే పనులు పూర్తికావాలి. క్రీడాకారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పీజీ కళాశాల మైదానాన్ని శుభ్రం చేసి చదును చేయాలి. పార్కింగ్ ప్రాంతంలో చిప్స్ వేయాలని అధికారులు సూచించారు. స్టేడియం గ్యాలరీలకు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుకు పెయింటింగ్ చేయాలి.

విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం, నవంబర్ 17న దేవరుప్పుల మండలం చిన్నమడూర్‌లో ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన, నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఆహ్లాదకరమైన, సురక్షితమైన వాతావరణాన్ని కూడా కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, ఫ్యాన్లు, గాలి, వెలుతురు సదుపాయాలను కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ఇస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, బూట్ల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బెంచీలు, ఇతర బోధనా సామగ్రి వివరాలను కూడా కలెక్టర్ ఆరా తీశారు. పాఠశాల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు ఉన్నట్లు గుర్తించారు. వాటిని వెంటనే తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఆధునిక సాంకేతిక సదుపాయాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని సూచించారు. చదువుతో పాటు ఆసక్తి ఉన్న క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని చెప్పారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యా ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. క్రీడా విజయాల వివరాలను కూడా తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని లక్ష్య సాధన దిశగా సాగాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల భరోసా!



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 17 (వుదయం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా పరిహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. లబ్ధిదారుల గుర్తింపు, నమోదులో పొరపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లకు మంగళవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నాగలక్ష్మి హాజరయ్యారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జె. సునీత కూడా పాల్గొన్నారు. కుటుంబ ప్రధాన సంపాదనపరుడు అనుకోకుండా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడకుండా చూడటమే పథకం ఉద్దేశమని అదనపు కలెక్టర్ తెలిపారు. కులం, ఆదాయం, ఏపీఎల్, బీపీఎల్‌తో సంబంధం లేకుండా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. బీమా పొందే వ్యక్తి వయస్సు 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉండాలని వివరించారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసేటప్పుడు ఆధార్, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. నామినీ మైనర్ అయితే సంరక్షకుడి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. దరఖాస్తు వివరాలను బీమాదారుడికి చదివి వినిపించి, సంతకం తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామాల్లోని నమోదు శిబిరాల్లో కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇంటర్నెట్‌తో పాటు టెంట్లు, కుర్చీలు, తాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు.

శివనగర్ పారిశుధ్య సమస్యలు తీర్చాలని కమిషనర్‌కు బీజేపీ నేతల వినతి



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 17.

వరంగల్ జిల్లా శివనగర్‌లో పారిశుధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. దోమలు, కోతులు, వీధి కుక్కల బెడద కూడా పెరిగిందని పేర్కొన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు నవంబర్ 17న మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. బీజేపీ శివనగర్ మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ ఈ బృందానికి నాయకత్వం వహించారు. ఆయన ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ కమిషనర్‌ను కలిశారు. సమస్యల జాబితాను వినతిపత్రంలో వివరించారు. శివనగర్‌లో ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, చెట్లు పెరిగిపోయాయని నాయకులు తెలిపారు. దీనివల్ల అపరిశుభ్రత నెలకొందని చెప్పారు. ఫలితంగా దోమల బెడద తీవ్రంగా పెరిగిందని వివరించారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కోతులు ఇళ్లలోకి చొరబడి నిత్యావసర వస్తువులను ఎత్తుకెళ్తున్నాయని తెలిపారు. ప్రజలపై దాడులకు కూడా పాల్పడుతున్నాయని పేర్కొన్నారు. వీధి కుక్కల బెడద కూడా అధికంగా ఉందని నాయకులు చెప్పారు. సమస్యలపై మున్సిపల్ కమిషనర్ స్పందించారని వారు తెలిపారు. త్వరితగతిన పరిష్కార చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నమోదు శివనగర్ మండల కన్వీనర్ కందుకూరి విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ కూడా హాజరయ్యారు. 34వ డివిజన్ కన్వీనర్ సతీష్ పోశాల కూడా వినతి బృందంలో ఉన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే పునరుద్ధరించాలి



నల్గొండ జిల్లా నవంబర్ 17వుదయం ప్రతినిధి నల్గొండ పట్టణ కేంద్రంలో నవంబర్ 17న టీఎస్సీపీఎస్ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే. కిరణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులందరినీ తక్షణమే పాత పెన్షన్ విధానం పరిధిలోకి తీసుకురావాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కిరణ్ కుమార్ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక హామీని విస్మరించడం సమంజసం కాదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 2.60 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించాలని ఆయన కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్‌ను ఆయన పట్టణ కేంద్రంలో వినిపించారు. ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసిన విషయాన్ని కిరణ్ కుమార్ గుర్తుచేశారు. హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్‌లో ఓపీఎస్ అమలైందని తెలిపారు. తెలంగాణలోనూ అదే తరహాలో పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు తీసుకున్నారు. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ అమలే ప్రధాన డిమాండ్‌గా సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్నారు. వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో టీవీస్సీపీఎస్ఈయూ రాష్ట్ర కార్యదర్శి ఉదావత్ లచ్చిరాం, లక్ష్మయ్య పాల్గొన్నారు. రాష్ట్ర మహిళా కార్యదర్శి రోహిణి, అనిల్, సోమనాథ్ కూడా హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విజయ్ దీక్షలో పాల్గొన్నారు.

పీవీ విజ్ఞాన కేంద్రం అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి



హనుమకొండ/భీమదేవరపల్లి, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి):

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పీవీ విజ్ఞాన కేంద్రం అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్ట్ గ్యాలరీ పనులను వేగంగా ముగించాలని సూచించారు. ఆమె నవంబర్ 17న భీమదేవరపల్లి మండలం వంగరలో పనులను పరిశీలించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరిట వంగర గ్రామంలో ఈ విజ్ఞాన కేంద్రం నిర్మిస్తున్నారు. కలెక్టర్ కేంద్రంలోని ఫోటో గ్యాలరీ, మ్యూజియం, కాన్ఫరెన్స్ హాలును చూశారు. ప్రాంగణంలో నాటిన మొక్కలను, పరిసరాలను కూడా పరిశీలించారు. పనుల పురోగతిని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. విజ్ఞాన కేంద్రంలో అభివృద్ధి పనులు దాదాపుగా పూర్తయ్యాయని ఆమె తెలిపారు. ఆర్ట్ గ్యాలరీలో మాత్రం పనులు ఇంకా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆర్ట్ గ్యాలరీ పనులు ఆర్కిటెక్చర్ పర్యవేక్షణలో జరుగుతున్నాయని కలెక్టర్ వివరించారు. గ్యాలరీలో పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటు చేయాల్సి ఉంది. సీసీ కెమెరాలు, విద్యుత్ దీపాల పనులు కూడా మిగిలి ఉన్నాయి. ఈ పనులను త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాంగణంలో నాటిన మొక్కల సంరక్షణకూ చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తి చేసి వచ్చే నెలలో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో అధికారులు పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ సృజన, కుడా సిపిఓ అజిత్ రెడ్డి హాజరయ్యారు. ఈఈ భీమ్ రావు, తహసీల్దార్ రాజేష్, డీఈలు, ఏఈలు కూడా పాల్గొన్నారు.

బిజెపి కార్యకర్త ఇండ్లలో భోజనం



యాదాద్రి భువనగిరి జిల్లా. వుదయం ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి ఇంటికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు వచ్చారు. ఆయన అక్కడ భోజనం చేశారు. ఈ పర్యటన ఉదయం ప్రతినిధికి అందిన సమాచారం ప్రకారం కార్యకర్త ఇంట్లో జరిగింది. భోజనం అనంతరం రఘునందన్ రావు స్థానిక సమస్యలపై ఆరా తీశారు. కార్యకర్తల నుంచి ప్రాంతంలోని సమస్యలను ఆయన తెలుసుకున్నారు. ఈ అంశాలను ఆయన శ్రద్ధగా విన్నారు. అదే కార్యక్రమంలో ఎంపీ ఎస్ ఐ ఆర్ గురించి వివరించారు. ఈ అంశంపై కార్యకర్తలకు ఆయన వివరాలు తెలిపారు. నాగేల్లి శ్రీనివాసరెడ్డి ఇల్లు ఈ సమావేశానికి వేదికైంది. నాగేల్లి శ్రీనివాసరెడ్డి ఇంటికి బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జిల్లా అధ్యక్షులు ముట్కురి అశోక్ గౌడ్ ఇందులో పాల్గొన్నారు. పాశం భాస్కర్, గూడూరు నారాయణరెడ్డి కూడా హాజరయ్యారు. నవరత్నం రెడ్డి, పట్నం శ్రీనివాస్, చందా మహేందర్ గుప్తా వచ్చారు. రత్నపురం బలరాం, బెల్లంకొండ కిరణ్, బెల్లంకొండ ఉపేందర్ కూడా ఉన్నారు. ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కానుకుంట్ల రమేష్ పాల్గొన్నారు. కోటి, మేడి కోటేష్, రాము, ఎరుపుల శివ శ్రీశైలం హాజరయ్యారు. పట్నం దిలీప్, పాశం అక్షిత్, ఉదగిరి అక్షిత్ కూడా వచ్చారు. సురేష్ రెడ్డి, బాల్ శంకర్, రావుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మానవ జీవితాలపై మీడియా ప్రభావం వరమా శాపమా!



మహబూబాబాద్, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నాయి. వీటిలో భాగంగా నవంబర్ 17న మంగళవారం ఉపన్యాస పోటీ నిర్వహించారు. హైస్కూల్ స్థాయి విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. పోటీ అంశం మానవ జీవితాలపై సోషల్ మీడియా ప్రభావం వరమా లేక శాపమా అనేది. విద్యార్థులు ఈ అంశంపై తమ అభిప్రాయాలను వేదికపై వ్యక్తం చేశారు. కార్యక్రమం జిల్లా గ్రంథాలయ ప్రాంగణంలో సాగింది. ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయం ఏరియా 33వ వార్డు కౌన్సిలర్ బి. అజయ్ సారధి రెడ్డి హాజరయ్యారు. ఉపన్యాసం ఒక చక్కటి కళ అని ఆయన అన్నారు. భావాన్ని ప్రజల్లో వ్యక్తీకరించే సాధనమే ఉపన్యాసమని చెప్పారు. పుస్తక పఠనంతో ప్రతి అంశంపై అవగాహన పెంచుకుంటే మంచి ఉపన్యాసకులు అవుతారని కౌన్సిలర్ సూచించారు. ప్రతి ఒక్కరు భయాన్ని విడనాడి వివిధ అంశాలపై మాట్లాడాలని కోరారు. అలా చేస్తే స్టేజి భయం పోతుందన్నారు. ఉపన్యాసం ఇస్తూ ఉంటే ఎంతో ఎత్తుకు ఎదగవచ్చని ఆయన పేర్కొన్నారు. పోటీకి న్యాయ నిర్ణేతగా బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత రాధారపు సునీత వ్యవహరించారు. లైబ్రేరియన్లు జి. విజేందర్, రుద్రారపు వీరేందర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీనియర్ పాఠకులు నీలం వెంకటేశ్వర్లు, శ్యాం ప్రసాద్, ఉపాధ్యాయులు సవనీత, ప్రవీణ్, సి

కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

హెచ్ఐవీ నియంత్రణలో రాజన్న సిరిసిల్లకు రాష్ట్రస్థాయి గుర్తింపు



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల, నవంబర్ 17: హెచ్ఐవీ నియంత్రణలో రాజన్న సిరిసిల్ల జిల్లా విశేష ప్రగతి సాధించింది. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నిర్దేశించిన 959595 లక్ష్యాల సాధనలో మెరుగైన పనితీరు కనబరిచింది. ఈ ప్రగతితో జిల్లా 'సురక్షిత్' గుర్తింపు పొందింది. నాకో నిర్వహించే 'సమ్మాన్ సమారోహ్'లో ఈ ఎంపిక జరిగింది. నాకో రాష్ట్ర అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం మంగళవారం కలెక్టర్ గరిమ అగ్రవాల్‌ను కలిశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఈ మర్యాదపూర్వక భేటీ జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలను ఆయన అందించారు. ఎయిడ్స్ నియంత్రణ చర్యల గురించి కూడా వివరించారు. 'సమ్మాన్ సమారోహ్'లో జిల్లాల పనితీరును ఆధారంగా చేసుకుని మూడు కేటగిరీలుగా విభజించారు. అవి సురక్షిత్, సక్షమ్, సంఘర్షశీల్. రాష్ట్రంలో 20 జిల్లాలు సురక్షిత్ కేటగిరీలో నిలిచాయి. 12 జిల్లాలు సక్షమ్ కేటగిరీలో ఉండగా, ఒక జిల్లా సంఘర్షశీల్‌లో ఉంది. సురక్షిత్ హోదా పొందిన 20 జిల్లాల్లో రాజన్న సిరిసిల్ల కూడా ఉంది. ఈ కార్యక్రమానికి మూడు ప్రధాన లక్ష్యాలున్నాయి. హెచ్ఐవీతో జీవిస్తున్న వారిలో 95 శాతం మందికి తమ ఆరోగ్య స్థితిపై అవగాహన కల్పించాలి. గుర్తించిన వారిలో 95 శాతం మందికి ఏఆర్‌టీ అందించాలి. చికిత్స పొందుతున్న వారిలో 95 శాతం మందికి వైరల్ సప్రెషన్ సాధించడం మూడో లక్ష్యం. జిల్లాలో హెచ్ఐవీ పరీక్షలు, బాధితుల గుర్తింపు సమర్థంగా సాగాయి. సకాలంలో చికిత్సకు అనుసంధానం, ఏఆర్‌టీ సేవలు కూడా అందాయి. నిరంతర పర్యవేక్షణ, వైరల్ లోడ్ పరీక్షలతో ఈ గుర్తింపు సాధ్యమైంది. అధికారులు ప్రగతిని కొనసాగించాలని సూచించారు. ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలు చేయాలని కోరారు. జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్య శాఖ, ఐసీటీసీ, ఏఆర్‌టీ కేంద్రాల సిబ్బంది సమన్వయమే విజయానికి కారణమని పేర్కొన్నారు. నాకో తాజా జాతీయ స్కోర్‌కార్డులో తెలంగాణ దేశంలో రెండో స్థానంలో నిలిచిందని ప్రెస్‌నోట్‌లో వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు సురక్షిత్ స్థాయికి చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏంజెల్ ఆల్ఫెడ్, డాక్టర్ రాంరెడ్డి, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి





జగిత్యాల నవంబర్ 17 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల కలెక్టరేట్‌లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో మంగళవారం అధికారులకు శిక్షణ జరిగింది. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై ఈ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ఇది ఏర్పాటైంది. లబ్ధిదారుల వివరాల సేకరణ, అర్హతల పరిశీలన, డేటా ఎంట్రీపై అదనపు కలెక్టర్ వివరించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ ప్రసూనాంబ లక్ష్యాలను వెల్లడించారు. సీపాక్ సర్వే ప్రకారం 20 మండలాలు, 5 మున్సిపాలిటీల పరిధిలో 2,83,453 కుటుంబాలను నమోదు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం మొత్తం 481 ప్రత్యేక శిబిరాలు ఏర్పాటవుతాయి. గ్రామ పంచాయతీల్లో 385 కేంద్రాలు, పట్టణాల్లో 96 కేంద్రాలు ఉంటాయి. పథకానికి అర్హతలను ప్రసూనాంబ వివరించారు. కుటుంబంలో ప్రధాన సంపాదనపరుపై, 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉన్నవారు అర్హులు. బీమా పొందిన వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే నామినీకి 5 లక్షల రూపాయలు అందుతాయి. ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి అండగా నిలుస్తుందని ఆమె తెలిపారు. నమోదు విధానంలో ఉన్న వెసులుబాట్లను అదనపు కలెక్టర్ ప్రస్తావించారు. ఆహార భద్రత కార్డు ఉన్నవారితో పాటు రేషన్ కార్డు లేని అర్హులు కూడా ఆధార్ ఆధారంగా నమోదు చేసుకోవచ్చు. ఇతర జిల్లాల రేషన్ కార్డులు ఉన్నవారు కూడా సమీప శిబిరాల్లో చేరవచ్చు. నామినీగా 18 ఏళ్లు నిండిన కుటుంబ సభ్యుడిని పేర్కొనాలి. శిబిరాల్లో సౌకర్యాల కల్పనపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. ప్రతి కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్, పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు అధికారి అందుబాటులో ఉండాలి. ప్రజలకు సహాయంగా హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలి. వృద్ధులు, దివ్యాంగులకు కూర్చునే వసతి, తాగునీరు, విద్యుత్ బ్యాకప్ కల్పించాలి. పర్యవేక్షణ ఏర్పాట్లను ప్రసూనాంబ వివరించారు. జిల్లా కలెక్టర్ నోడల్ అధికారిగా ప్రతిరోజూ సాయంత్రం నమోదు పురోగతిని సమీక్షిస్తారు. మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తారు. గ్రామాల్లో డప్పు చాటింపు, పట్టణాల్లో కేబుల్ నెట్‌వర్క్ ద్వారా ప్రచారం చేయాలి. నవంబర్ 19 తేదీన ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు జరగాలి. అదే రోజు కనీసం 56 బీమా సభ్యత్వాలు నమోదు చేయాలని ఆమె ఆదేశించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం



మంచిర్యాల /రామకృష్ణాపూర్/నవంబర్ 17(వుదయం ప్రతినిధి)

రాష్ట్ర కార్మిక, గనుల, ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి నవంబర్ 17న మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి పరిధిలో చేయూత పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. గద్దెరాగడిలోని ఎన్‌వీఆర్ గార్డెన్‌లో కార్యక్రమం జరిగింది. క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీల, మందమర్రి మండల లబ్ధిదారులు పత్రాలు అందుకున్నారు. పేదల కన్నీళ్లు తుడిచి ఆత్మగౌరవ జీవనం ఇవ్వడమే ప్రజాపాలన లక్ష్యమని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ చంద్రయ్య పాల్గొన్నారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా కొత్త పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పెన్షన్ కేవలం ఆర్థిక సహాయం కాదని, ఆత్మగౌరవంతో జీవించే భరోసా అని పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు, పెన్షన్ల మంజూరులో నిర్లక్ష్యం జరిగిందని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందన్నారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి పథకాలను ఉదాహరించారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్ ఆసరా అవుతుందని చెప్పారు. చెన్నూరు నియోజకవర్గంలో రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. రూ.100 కోట్లతో అమృత్ పథకం ద్వారా తాగునీటి సమస్య పరిష్కరిస్తున్నామన్నారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని చెప్పారు. చెన్నూరులో 100 పడకల ఆసుపత్రి ప్రారంభానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. మందమర్రిలో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తామని మంత్రి వెల్లడించారు. మందమర్రి ఏజెన్సీలో ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మిస్తామన్నారు. ఆర్‌కే ఓసీలో కొత్త బొగ్గు గని ఏర్పాటు కానుందని మంత్రి తెలిపారు. దీనివల్ల స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. గోదావరి పుష్కరాల కోసం రూ.70 కోట్లతో ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. పలు గ్రామాలకు కల్వర్టుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.

కొండగట్టు : చందనోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి ఆహ్వానం..!!



మల్యాల మండలం నవంబర్ 17 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టులో ప్రసిద్ధ ఆంజనేయస్వామి ఆలయం ఉంది. ఈ పుణ్యక్షేత్రంలో 60 సంవత్సరాల తర్వాత చందనోత్సవ మహోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను ఆహ్వానించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ ఆహ్వానాన్ని అందజేశారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు ఆయన ఆహ్వాన పత్రికను ఇచ్చారు. ఈ వివరాలు నవంబర్ 17న వెలుగులోకి వచ్చాయి. ఆహ్వాన పత్రిక అందజేత కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనారెడ్డి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పలువురు అధికారులు సైతం అక్కడ ఉన్నారు. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం మల్యాల మండలంలో ఉంది. ఇది జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. ఇక్కడ చందనోత్సవ మహోత్సవానికి ఏర్పాట్లు సాగుతున్నాయి. చందనోత్సవ మహోత్సవం 60 సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఉత్సవం. ఈ ఉత్సవానికి ఉప ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయనే ఆహ్వాన పత్రికను ఉప ముఖ్యమంత్రికి అందజేశారు. ఆలయ ఈవో అంజనారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్చకులు, అధికారులు కూడా ఆయనతో కలిసి హాజరయ్యారు. ఆహ్వాన పత్రికను నవంబర్ 17న అందజేసినట్లు వార్త వెలువడింది.

సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలకు అండగా నిలుస్తాం



నిజాంసాగర్, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి):
నిజాంసాగర్ మండలం మాగి గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తామని సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ తెలిపారు. పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే తమ లక్ష్యమని ఆమె అన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. నిజాంసాగర్, నవంబర్ 17: మాగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం కార్యక్రమం జరిగింది. నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల పత్రాలను సర్పంచ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళలు హాజరయ్యారు. సర్పంచ్ సుమిత్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశంసించారు. ఈ ప్రభుత్వం పేదలు, మహిళలు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. అర్హులకు ఆర్థిక సహాయం అందిస్తూ జీవన ప్రమాణాలను మెరుగపరుస్తోందని పేర్కొన్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి జరుగుతోందని సర్పంచ్ తెలిపారు. మాగి గ్రామంలోనూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. ఇందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని సర్పంచ్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతోంది. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతోంది. ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు వంటి పథకాలు కూడా పేదలకు అండగా నిలుస్తున్నాయని ఆమె తెలిపారు. ఈ పథకాలతో అనేక కుటుంబాలకు లబ్ధి కలుగుతోందని పేర్కొన్నారు. గ్రామంలో ఇంకా సమస్యలుంటే గుర్తించి పరిష్కరిస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి



నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) 17 నవంబర్ 2026
నిర్మల్ జిల్లాలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయి అధికారులు పథకంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష 17 నవంబర్ 2026 నాటి వార్తలో నమోదైంది. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందాలని అదనపు కలెక్టర్ సూచించారు. అందుకోసం దరఖాస్తుల నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. నమోదులో తప్పులకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. సంబంధిత క్షేత్రస్థాయి అధికారులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. పథకం అమలు, దరఖాస్తుల నమోదు విధానంపై సమీక్షించారు. బీమా దరఖాస్తులను పూర్తి వివరాలతో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ చెప్పారు. ఈ పనిని అత్యంత జాగ్రత్తగా చేయాలని సూచించారు. సమాచారం స్పష్టంగా ఉండాలని ఆదేశించారు. కుటుంబ సభ్యుల పేర్లు, నామినీ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. నామినీ వాటా, ఆధార్, రేషన్ కార్డు వివరాలనూ స్పష్టంగా రాయాలన్నారు. దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించరాదని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా ధ్రువీకరించుకోవాలని ఆదేశించారు. పథకంపై సందేహాలుంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీఓ గంగారెడ్డి, ఈడీఎం సదీం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి రూ.5 లక్షలు మంజూరు



ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 17:

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి కలెక్టర్ రాజర్షి షా నిధులు మంజూరు చేయించారు. ఆయన రూ.5 లక్షల నిధులకు ఆమోదం ఇప్పించారు. నవంబర్ 17న ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ప్రెస్‌క్లబ్‌లో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టనున్నారు. ఫ్లోరింగ్ పనులు కూడా ఈ నిధులతోనే జరగనున్నాయి. మరుగుదొడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు కూడా ఇందులో ఉన్నాయి. మంగళవారం ప్రెస్‌క్లబ్ ఆవరణలో కలెక్టర్ రాజర్షి షా భూమిపూజ నిర్వహించారు. కొబ్బరికాయ కొట్టి ఆయన పనులను ప్రారంభించారు. దీంతో ప్రెస్‌క్లబ్ అభివృద్ధి పనులు అధికారికంగా మొదలయ్యాయి. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ ఆదేశాలను సంబంధిత అధికారులకు ఆయన స్వయంగా తెలిపారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ పడరాదని స్పష్టం చేశారు. పాత్రికేయుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. జిల్లా యంత్రాంగం తరఫున ఈ హామీ ఇచ్చారు. భూమిపూజ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. సంబంధిత శాఖల అధికారులు కూడా హాజరయ్యారు. అందరి సమక్షంలో కలెక్టర్ పనులకు శ్రీకారం చుట్టారు.

యాసంగి సీజన్‌లో జిల్లాలో వరి సాగు చేయడానికి పూర్తి నష్టదాయకం – జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) పెద్దపల్లిలో యాసంగి సీజన్‌లో వరి సాగు చేయకుండా ఆరుతడి పంటలవైపు రైతులను మళ్లించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. నవంబర్ 17న వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో యాసంగి సాగు ప్రణాళికపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సీజన్‌లో జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ వరి సాగుకు వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలన్నారు. ఆరుతడి పంటల విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. విత్తనాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు ఏయే పంటలు సాగు చేస్తున్నారో వివరాలు సేకరించాలన్నారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని కలెక్టర్ తెలిపారు. దీంతో భూగర్భ జలమట్టాలు రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. ఎస్ఆర్ఎస్పీలో కూడా నీటిమట్టం తక్కువగా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో సాగునీటిని విడుదల చేయడం సాధ్యం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నీరు తాగునీటి అవసరాలకు మాత్రమే సరిపోతుందన్నారు. రాబోయే రోజుల్లో విద్యుత్ సరఫరాలోనూ సమస్యలు ఎదురుకావచ్చని హెచ్చరించారు. మొక్కజొన్న సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఒక ఎకరం వరికి వినియోగించే నీటితో నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయవచ్చన్నారు. నీటి లభ్యత, వాతావరణానికి అనుగుణంగా లాభదాయక పంటలపై అవగాహన కల్పించాలని అదేశించారు. యాసంగి సాగు ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.

వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు చేపట్టాలి



లక్షెట్టిపేట, నవంబర్ 17 (వుదయం న్యూస్):

లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. రైతులు వరికి ప్రత్యామ్నాయంగా పప్పుధాన్యాలు, మొక్కజొన్న, కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మంచిర్యాల సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. కృష్ణ ఈ సూచన చేశారు. వరి పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గుతుందని కృష్ణ తెలిపారు. వాతావరణ కాలుష్యం కూడా పెరుగుతుందని ఆయన వివరించారు. అందువల్ల అవశేషాలను కాల్చకూడదని రైతులకు చెప్పారు. అవశేషాలను నేలలో కలియదున్నాలని సహాయ సంచాలకులు రైతులకు సూచించారు. ఇలా చేస్తే భూసారం కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. కందులు, పెసలు, మినుములు వంటి పంటలను ప్రత్యామ్నాయంగా చేపట్టవచ్చని తెలిపారు. ఈ పంటల సాగుతో నీటి వినియోగం తగ్గుతుందని కృష్ణ చెప్పారు. రైతులకు అదనపు ఆదాయం కూడా లభిస్తుందని ఆయన అన్నారు. అందుకే వరికి బదులు ఇతర పంటలపై ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. శ్రీకాంత్ పాల్గొన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి పి. గోవర్ధన్ రెడ్డి కూడా హాజరయ్యారు. తిమ్మాపూర్ గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో సమావేశానికి వచ్చారు. అధికారులు చెప్పిన సూచనలను వారు శ్రద్ధగా విన్నారు. కార్యక్రమం పంటల వైవిధ్యీకరణ అంశంపై నిర్వహించారు.

ఆదిమ గిరిజనులకు ప్రభుత్వ పథకాలు, మౌలిక సదుపాయాలు వేగంగా అందించాలి.



ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)
కుమురం భీమ్ కుమురం భీమ్ జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం సమీక్ష సమావేశం జరిగింది. కలెక్టర్ కె. హరిత, ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్ అధ్యక్షత వహించారు. పీఎం జన్‌మన్, పీఎం జుగా పథకాల అమలు తీరును సమీక్షించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ఆదిమ గిరిజన సంఘాల నాయకులు హాజరయ్యారు. ఆదిమ గిరిజన కుటుంబాలకు ఇప్పటివరకు కల్పించిన సౌకర్యాలను కలెక్టర్ సమీక్షించారు. చేపట్టిన పనులు, ఇంకా అమలు చేయాల్సిన కార్యక్రమాల వివరాలూ తెలుసుకున్నారు. భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి సందర్భంగా జనజాతీయ గౌరవ దివస్ జరుగుతోంది. ఈ కార్యక్రమాల ప్రాధాన్యతను కలెక్టర్ వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రాజెక్టు అధికారి మంద మకరంద్ ఆదిమ గిరిజన గ్రామాల మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలన్నారు. విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, గృహ వసతి, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. పెండింగ్ పనుల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, జాప్యం లేకుండా ప్రయోజనాలు అందించాలని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ ఆదిమ గిరిజన సంఘాల నాయకులతో నేరుగా మాట్లాడారు. గ్రామాల్లోని సమస్యలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరాలను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ విద్య, వసతి, ఆరోగ్య చర్యలను వివరించారు. పథకాల అమలులో నిర్లక్ష్యం, జాప్యం ఉండకూడదని కలెక్టర్ ఆదేశించారు.

డాక్టర్ బాలును అభినందించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి



కామారెడ్డి, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి):

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నవంబర్ 17న డాక్టర్ బాలును జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి అభినందించి సన్మానించారు. ఆయన శ్రీ రాందాస్ అగర్వాల్ జన్ సేవా సమ్మాన్ జాతీయ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమం జరిగింది. నాగరాణి జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్నారు. డాక్టర్ బాలు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్‌గా పనిచేస్తున్నారు. ఆయన రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు కూడా. తలసేమియా బాధిత చిన్నారుల కోసం డాక్టర్ బాలు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఆపదలో ఉన్నవారికి ఆయన నిరంతరంగా రక్తాన్ని అందజేస్తున్నారు. ఈ సేవలు అభినందనీయమని నాగరాణి ప్రశంసించారు. సమాజ సేవా కార్యక్రమాలలో యువత ముందుకు రావాలని నాగరాణి సూచించారు. జాతీయ పురస్కారం అందుకోవడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి సేవలు మరింత మందికి స్ఫూర్తినివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి పాల్గొన్నారు. సమీఉల్లా ఖాన్ కూడా హాజరయ్యారు. వారు డాక్టర్ బాలును అభినందించారు. సన్మాన కార్యక్రమం మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగింది. డాక్టర్ బాలు సేవలను అక్కడివారు కొనియాడారు. రక్తదానంతో ప్రాణాలు కాపాడే సేవ కొనసాగాలని ఆకాంక్షించారు.

చిన్నోడు "అభినవ్' కి అతి పెద్ద కష్టం



కరీంనగర్ నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా పాలకుర్తి మండలం జీడి నగర్ గ్రామానికి చెందిన నాలుగేళ్ల బాలుడు అభినవ్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. అతని తల్లిదండ్రులు సంపంగి సాంబరాజు, మౌనిక సహాయం కోసం వేడుకుంటున్నారు. నవంబర్ 17న ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అభినవ్‌కు నాలుగు రోజుల క్రితం జ్వరం వచ్చింది. స్థానిక ఆసుపత్రిలో చూపించినా జ్వరం తగ్గలేదు. దీంతో తల్లిదండ్రులు బాలుడిని కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. బాలుడి గుండె పనితీరు మందగించిందని గుర్తించారు. గుండె కొట్టుకోవడం 15 శాతానికి పడిపోయిందని తెలిపారు. దీని ప్రభావం ఊపిరితిత్తులపై, కిడ్నీలపై పడిందని వైద్యులు చెప్పారు. మెరుగైన వైద్యం కోసం బాలుడిని హైదరాబాద్‌కు తరలించారు. అక్కడా పరీక్షలు చేశారు. హైదరాబాద్ వైద్యులు చికిత్సకు 30 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని చెప్పారు. ఈ మాట విన్న తల్లిదండ్రులు ఒక్కసారిగా ఉద్వేగానికి లోనయ్యారు. వారికి అంత ఆర్థిక స్తోమత లేదు. తండ్రి సాంబరాజు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తల్లి మౌనిక కూలి పనులు చేస్తోంది. ఇప్పటికే తమ వద్ద ఉన్న డబ్బంతా ఖర్చు చేశామని వారు చెబుతున్నారు. దిక్కుతోచని స్థితిలో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. దాతలు తోచిన సహాయం అందించాలని చేతులు జోడించి వేడుకుంటున్నారు. సహాయం చేయదలచినవారు 7702229131 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు. అభినవ్ వయసు నాలుగేళ్లు మాత్రమే. బిడ్డను ఎలాగైనా కాపాడుకోవాలనే తపన ఉందని తల్లిదండ్రులు అన్నారు. ప్రభుత్వం నుంచి కూడా సహాయం కోసం కుటుంబం ఎదురుచూస్తోంది.

భూముల రీ-సర్వే ప్రక్రియలో అలసత్వానికి తావిస్తే కఠిన చర్యలు



నిజామాబాద్, నవంబర్ 17:
నిజామాబాద్‌లో నవంబర్ 17న కలెక్టర్ ఇలా త్రిపాఠి భూముల రీసర్వే

మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



మాగనూరు మండలానికి
307 ఆసరా పెన్షన్ల ప్రొసీడింగ్స్ పంపిణీ

మాగనూర్ నవంబర్ 17(వుదయం న్యూస్)

మక్తల్ పట్టణంలోని ద్వారకా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆసరా పెన్షన్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చేతుల మీదుగా మాగనూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు కలిపి సుమారు 307 ఆసరా పెన్షన్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడతామని తెలిపారు.

ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా కె.ఎస్. సురేష్



నాగర్ కర్నూల్ రూరల్, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) :

ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కె.ఎస్. సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఐజేయు జాతీయ కౌన్సిల్ ఎన్నికలలో కె.ఎస్. సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ఆయన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, బుచ్చయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్లా ఖాన్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సురేష్ (జెమిని సురేష్) మాట్లాడుతూ, తనకు అందించిన బాధ్యతలను జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడతానని అన్నారు. తన ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

అర్హులందరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మహబూబ్‌నగర్

నవాబ్‌పేట మండలంలో 861 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు

విద్య, ఆలయ అభివృద్ధి, వేసవిలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

గత ఏడెనిమిదేళ్లుగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ప్రజా ప్రభుత్వం చేయూత పింఛన్లు మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పిస్తోందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. మంగళవారం నవాబ్‌పేట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో నవాబ్‌పేట మండలానికి కొత్తగా మంజూరైన 861 చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హత ఉన్నప్పటికీ పింఛన్లు మంజూరు కాని వారి దరఖాస్తులను మరోసారి పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

జడ్చర్ల నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నవాబ్‌పేట



పాఠశాలలో రూ.38 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి చేశామని, బాలికల కోసం భోజనశాల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. నవాబ్‌పేటకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయించామని, ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.

నియోజకవర్గంలో విద్యాసంస్థల విస్తరణకు కృషి చేస్తున్నామని, బాసర తరహాలో మరో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు, పెద్దయపల్లి వద్ద యంగ్ ఇండియా స్కూల్, బాలానగర్‌లో నవోదయ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వీటి ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.పింఛన్లు పొందుతున్న ఒంటరి మహిళలు, భర్తలను కోల్పోయిన మహిళలు కుటుంబ పోషణ, పిల్లల చదువుల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. అటువంటి కుటుంబాల పిల్లల భవిష్యత్తుకు తాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఫతేపూర్ మైసమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఫతేపూర్ మైసమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం ఐదు ఎకరాల భూమి కేటాయించే అంశంపై అటవీ శాఖ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. ఈ ప్రతిపాదనలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు.

ఉదండాపూర్ రిజర్వాయర్ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అప్పన్నపల్లి అటవీ ప్రాంతం మీదుగా ఫతేపూర్ మైసమ్మ ఆలయానికి పర్యాటక మార్గాన్ని అభివృద్ధి చేయాలనే ప్రతిపాదనను పర్యాటక శాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ మార్గం అభివృద్ధి చెందితే ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరగడంతో పాటు స్థానికంగా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు



రానున్న వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలున్నందున గ్రామాల వారీగా తాగునీటి అవసరాలను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీ తర్వాత జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా తాగునీటి అవసరాలను సమీక్షించాలని సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులందరూ సమన్వయంతో పనిచేయాలని, ప్రతి గ్రామానికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పింఛన్లతో అర్హులకు ఆర్థిక భరోసా: కలెక్టర్

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన వర్గాలకు ప్రభుత్వం చేయూత పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు మెరుగైన జీవనం సాగించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ నరసింహులు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సునీత, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ 'కొరడా'..
విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉద్యోగాలు ఊడడం ఖాయం!

- **గద్వాల దవాఖానాపై ఉక్కుపాదం మోపిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**
- **సమయపాలన పాటించని, హాజరు లేని ముగ్గురికి షోకాజ్ నోటీసులు జారీ**
- **ఆసుపత్రి సమూల ప్రక్షాళనకు రూ. 50 లక్షల నిధులు మంజూరు**

గద్వాల నవంబర్ 17 (వుదయం బ్యూరో)

"పేదల ప్రాణాలతో చెలగాటమాడితే.. ఉద్యోగాల నుంచి బర్తరఫ్ చేయడానికి క్షణం కూడా ఆలోచించబోం!" - జోగులాంబ గద్వాల జిల్లాలో వైద్య శాఖను ప్రక్షాళన చేసే దిశగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించిన తీరు ఇది. ప్రభుత్వ ఆసుపత్రులలోనిబ్బంది బాధ్యతా రాహిత్యం, నిర్లక్ష్య వైఖరిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో ఎక్కడ అలసత్వం కనిపిస్తే, అక్కడ కఠిన చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పడకేసిన వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. వార్డుల వారీగా తిరిగి రోగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా నిబ్బంది



హాజరు పట్టికను పరిశీలించగా.. విధులకు రాకుండా, గైర్హాజరైన ముగ్గురు ఉద్యోగుల నిర్లక్ష్యం బట్టబయలైంది. దీనిపై తీవ్రంగా మండిపడిన ఆయన, బాధ్యులైన ఆ ముగ్గురు నిబ్బందికి తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదల ఆరోగ్యంతో చెలగాటమొద్దు.. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేక ప్రభుత్వ దవాఖానాలకు వచ్చే నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. నిబ్బంది ఎంతటి వారైనా సరే, రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, శాఖాపరమైన అత్యంత కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.

అభివృద్ధికి రూ. 50 లక్షల నిధులు..

కేవలం హెచ్చరికలతోనే ఆగిపోకుండా.. ఆసుపత్రి రూపురేఖలను మార్చేందుకు కలెక్టర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. దవాఖానాలో మౌలిక వసతుల కల్పన, అత్యవసర మరమ్మతులు, పారిశుద్ధ్య మెరుగుదల మరియు రోగులకు సరికొత్త సేవలు అందించే నిమిత్తం రూ. 50 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిధులతో పనులను వెంటనే ప్రారంభించి, నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్, వైద్య అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తీసుకున్న ఈ అకస్మిక చర్యతో వైద్య నిబ్బందిలో గుబులు మొదలైంది.

జడ్చర్లలో పోలీస్ స్టేషన్ ఆవరణలో యువకుడి అనుమానాస్పద మృతి పై NHRC కి ఫిర్యాదు



- **శ్రీ పెద్దింటి రవీంద్రనాథ్ అడ్వకేట్**

జడ్చర్ల నవంబర్ 17 (వుదయం)

జడ్చర్ల పోలీస్ స్టేషన్ లో విచారణ పై పిలిచిన 28 ఏళ్ల యువకుడు మృతి చెందిన ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC) కి ఫిర్యాదు చేశారు మృతుడు వరుణ్ (28), వరంగల్ జిల్లాకు చెందిన వాడు. జడ్చర్ల పట్టణంలోని ఒక ప్రైవేట్ లాడ్జిలో అకౌంటెంట్ గా పనిచేస్తున్నాడు. లాడ్జి నుంచి ల్యాప్ టాప్, రూ. 32,000 నగదు చోరీ అయ్యిందని యజమాని శ్రీకాంత్ ఆదివారం ఉదయం ఫిర్యాదు చేయడంతో, అదే రోజు మధ్యాహ్నం బాలానగర్ లో వరుణ్ ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. తదనంతరం పోలీస్ స్టేషన్ లో ఉండగా వరుణ్ కుప్పకూలిపోయాడని, వెంటనే ఆసుపత్రికి



తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని పోలీసులు చెప్పున్నారు.కానీ మృతుడి కుటుంబ సభ్యులు మాత్రం పోలీసుల వేధింపుల వల్లే చనిపోయాడని ఆరోపిస్తున్నారు. పోలీసులు మాత్రం తాము కొట్టలేదని, సీసీటీవీ ఫుటేజ్ కుటుంబానికి చూపించామని చెప్తున్నారు. అసలు మరణానికి కారణం పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చాకే తెలుస్తుందని దీనిపై పూర్తి సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ అడ్వకేట్ శ్రీ పెద్దింటి రవీంద్రనాథ్ ఆరోపించి NHRC లో ఫిర్యాదు చేశారు.పూర్తి సమగ్ర విచారణ చెప్పటిన తరువాత బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరుపున తగిన న్యాయం చేయాలనీ అంతే కాకుండా ఈ కేసు మరింత విషయల కోసం సీబీ CID కి అప్పగించాలని కోరుతూ పెద్దింటి రవీంద్ర నాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని తెలిపారు.

యూఐడీఏఐ ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



- **ప్రజలకు ఆధార్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం**
- **ఆధార్ సేవా కేంద్రంలోని సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

సంగారెడ్డి, నవంబర్ 17:- వుదయం

ప్రజలకు ఆధార్ సేవలను మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో ఏర్పాటు చేసిన యూఐడీఏఐ (UIDAI) ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మంగళవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డు నేటి రోజుల్లో ప్రతి ఒక్కరికీ అత్యంత ముఖ్యమైన గుర్తింపు పత్రంగా మారిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందడం, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సేవలను వినియోగించుకోవడం వంటి అనేక అవసరాలకు ఆధార్ కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ఆధార్‌కు సంబంధించిన సేవలు ఒకే చోట సులభంగా అందించాలనే ఉద్దేశంతో ఆధార్ సేవా కేంద్రాన్ని (ASK) ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా ఆధార్ నమోదు, ఆధార్ వివరాల్లో మార్పులు, చిరునామా, మొబైల్ నంబర్, ఇతర వివరాల నవీకరణ వంటి సేవలను నిబంధనల ప్రకారం ప్రజలు పొందవచ్చని తెలిపారు.ప్రత్యేకించి వృద్ధులు, మహిళలు, చిన్నారులు, దివ్యాంగులు ఆధార్ సేవల కోసం ఇబ్బందులు పడకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.కేంద్రానికి వచ్చే ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలందిస్తూ, నిర్దిత సమయంలో వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఆధార్ సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష



- **19న సిద్దిపేట పట్టణంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటన; సభాస్థలి వరకు పాదయాత్ర**
- **'ఇందిరమ్మ చీరల పంపిణీ', 'ఇందిరమ్మ కుటుంబబీమా' పథకాలను ప్రారంభించనున్న సీఎం**
- **అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్ కే. హైమావతి, సీపీ సాధన రష్మి పెరుమాళ్**

సిద్దిపేట, నవంబర్ 17 (వుదయం బ్యూరో)

ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సిద్దిపేట పట్టణ పర్యటనను సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మి పెరుమాళ్‌తో కలిసి జిల్లా అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. హెలికాప్టర్ ద్వారా జిల్లా కేంద్రానికి చేరుకునే ముఖ్యమంత్రి, సభాస్థలి వరకు పాదయాత్ర నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఇందిరమ్మ చీరల పంపిణీ, ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాలను సీఎం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. సభకు భారీగా ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తాగునీరు, నిరంతరాయ విద్యుత్, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీపీ సాధన రష్మి పెరుమాళ్ వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, డీఎఫ్ఓ పద్మజారాణి, ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు పై

అధికారులు చర్యలు తీసుకోవాలి

నారాయణపేట నవంబర్ 17(వుదయం ప్రతినిధి)

ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేసేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఆదేశించారు. మంగళవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై గూగుల్ మీట్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ కార్డు ఉన్న వారికి లేని వారికి కూడా ఈ పథకానికి అర్హులని తెలిపారు. వార్డ్ వైస్ గా చేసి మున్సిపల్ కమిషనర్లు నిర్వహించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు లొకేషన్ పంపాలని తెలిపారు. తాగునీటి వసతి శ్యామ్యానం వేసి ప్రతి ఒక్కరికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. దరఖాస్తులలో రేషన్ డీలర్ సహాయం తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ విజిట్ చేసి నివేదిక పంపాలన్నారు. తాసిల్దార్, ఎం . పి.డి.ఓ.లు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. పబ్లిక్ రిప్రజెంట్లను పిలవాలని తెలిపారు ఈ కార్యక్రమాన్ని సీరియస్గా తీసుకొని పనిచేయాలని ఆదేశించారు. జీవిత బీమా చేసుకోవడం వల్ల రూ. 5 లక్షల బీమా ఉంటుందని తెలిపారు. కుటుంబాన్ని పోషించే 18 నుండి 59 వయసుగల యజమానికి వర్తిస్తుందని తెలిపారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19న ఈ పథకం ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



- **మెడికల్ కాలేజీ కార్మికుల ధర్నా : సీఐటీయూ జిల్లా కోశాధికారి పాదిల రామయ్య**

నాగర్ కర్నూల్, నవంబర్ 17 (వుదయం బ్యూరో) :

మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ గేటు ముందు ధర్నానిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి పొదిల రామయ్య మాట్లాడుతూ, కార్మికులు నెలంతా కష్టపడి పని చేసినా బిల్లులు రాలేదనే సాకుతో వేతనాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. అతి తక్కువ వేతనంతో పనిచేసే కార్మికులకు సమయానికి వేతనాలు రాకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయన్నారు.ప్రతి నెల సమ్మె చేస్తేనే వేతనాలు వచ్చే పరిస్థితి ఉందని, ఈ పద్ధతి మానుకోవాలని డిమాండ్ చేశారు. గతంలోనూ బిల్లుల పేరుతో జాప్యం చేశారని, వచ్చే నెల 5వ తేదీన వేతనాలు చెల్లించకుంటే నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు నాగమ్మ, ప్రధాన కార్యదర్శి మైముదా బేగం, కోశాధికారి అరుణ, సాయమ్మ, పావని, రాణి, అస్మా, అంజనమ్మ, రేణుక, శ్వేత, అన్నపూర్ణ, చెన్నమ్మ, పరశురాములు, మోహన్, నితిన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం సామాన్యుల చేతిలో శక్తివంతమైన ఆయుధం: అదనపు కలెక్టర్ నగేష్,

- **పారదర్శక పాలన, జవాబుదారీతనమే లక్ష్యంగా ఆర్టీఐపై ప్రత్యేక అవగాహన.**
- **నిర్దిత గడువులోగా ప్రజలకు ఖచ్చితమైన సమాచారం అందించాలని అధికారులకు సూచన.**

మెదక్, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి.)

ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత పెంపొందించే లక్ష్యంతోనే సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు.మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంసిహెచ్ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పౌర సమాచార సహాయ పౌర సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టం2005 పై ఏర్పాటు చేసిన రెండు రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా



హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం సామాన్య పౌరులకు ప్రభుత్వం అందించిన ఒక శక్తివంతమైన ఆయుధమని అన్నారు. దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని చట్ట నిబంధనల ప్రకారం ఎటువంటి గోప్యతకు తావివ్వకుండా ఖచ్చితత్వంతో అందజేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సాధారణ సమాచారాన్ని 30 రోజుల్లోగా, ప్రాణం లేదా వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన సమాచారాన్ని 48 గంటల్లోగా తప్పనిసరిగా అందించాలని స్పష్టం చేశారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంసిహెచ్ఆర్‌డి ప్రతినిధి శంకర్, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన పౌర సమాచార అధికారులు, సహాయ పౌర సమాచార అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల అమలు

- *** ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**
- *** జిల్లా కలెక్టర్ కలిసి నూతన పింఛన్ల పంపిణీ**

బషీరాబాద్ (వుదయం నవంబర్ 17):

ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి (బీఎంఆర్) అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో మండలానికి చెందిన 1,031 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఎంఆర్ మాట్లాడుతూ.. పెన్షన్ పథకంలో అవినీతికి తావులేదని స్పష్టం చేశారు. అర్హతే ప్రామాణికంగా, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా పారదర్శకంగా పెన్షన్లు మంజూరు చేశామని తెలిపారు. పెన్షన్ ఇప్పిస్తామని ఎవరైనా రాజకీయ నాయకులు, అధికారులు డబ్బులు అడిగితే సహించేది లేదని హెచ్చరించారు. కొత్త పెన్షన్లు, రేషన్ కార్డుల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద ప్రజల నిరీక్షణకు ప్రజా ప్రభుత్వం తెరదించిందన్నారు. పేద కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించేలా రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. బషీరాబాద్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించామని, మండలంలోని రహదారులను అభివృద్ధి చేసి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. జూనియర్ కళాశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి తరగతులను ప్రారంభించామని, ప్రస్తుతం విద్యార్థులు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 19న ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పేద కుటుంబాలకు



ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ఉద్దేశమన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని, పాఠశాలలకు ప్రహరీ గోడలు నిర్మించి విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పిస్తున్నామని చెప్పారు.

మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. తాండూరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో అనిత,

pacs చైర్మెన్ కరుణ అజయ్ ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పాలికపాడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అదనప

పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్గొండ వుదయం ప్రతినిధి

ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనస భ్యుడు వేముల వీరేశం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించ డమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. మంగళవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్‌తో కలిసి నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. గతంలో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తూ ఇబ్బందులు పడుతున్న అర్హులైన పేదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. పింఛన్ల సంఖ్యను పెంచుతూ మరింత మందికి సంక్షేమ ఫలాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అనుకోని పరిస్థితుల్లో కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా రూ.5 లక్షల బీమా పరిహారం అందించనున్నట్లు చెప్పారు. పేదలకు సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వం రాష్ట్రంపై భారీగా అప్పుల భారం మోపినప్పటికీ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తో పాటు నార్కట్‌పల్లికి తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మంజూరు చేయించామని తెలిపారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు నీరు చేరిందని, నార్కట్‌పల్లి–లింగోటం చెరువుల్లోకి కూడా నీరు వచ్చిందని చెప్పారు. తొండాయి, పరకాల–ఆసిఫ్‌నగర్ కాలువ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఇప్పటికే 30 ఇళ్ల చొప్పున కేటాయించడంతో పాటు అదనంగా మరిన్ని ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం నిర్మించి అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద అంతర్గత రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించి వచ్చే నెలలో లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ ఆశీర్వాదాలు అందించాలని కోరారు.

జిల్లాలో కొత్తగా 27 వేల మందికి పింఛన్లు మంజూరు

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నల్గొండ జిల్లాలో ఇప్పటికే 1.97 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని, కొత్తగా మరో 27 వేల మందికి పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఐదు రకాల పింఛన్ల ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో కొత్తగా మంజూరైన పింఛన్ల ద్వారా సుమారు రూ.1.30 కోట్ల మేర ఆర్థిక సహాయం అందుతోందని, ప్రతి నెలా నియోజకవర్గంలో సుమారు రూ.9 కోట్లను పింఛన్ల రూపంలో పంపిణీ చేస్తున్నామని వివరించారు. అర్హత ఉన్నప్పటికీ పింఛన్లు అందని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నారని కలెక్టర్ తెలిపారు. అనుకోని పరిస్థితుల్లో కుటుంబ యజమాని మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం అందుతుందని చెప్పారు. గ్రామపంచాయతీల్లో ఈ పథకానికి సంబంధించిన నమోదు ప్రక్రియ ప్రారంభిస్తామని, ప్రతి కుటుంబం నుంచి నామినీ వివరాలతో దరఖాస్తు ఫారం పూర్తి చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, ఎంపీడీవో ఉమేష్, అధికారులు, సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ఆదివాసి బిడ్డ తెల్లం శరత్ మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ దమ్మపేట మండలం

దమ్మపేట నవంబర్ 17 (వుదయం ప్రతినిధి):

భద్రాచలంలో ప్రభుత్వం వైఫల్యం వల్లనే నిత్య హత్యలు జరుగుతున్నవి నిన్న రాత్రి భద్రాచలంలోని ఒక ప్రైవేట్ లాడ్జిలో రూమ్ కోసం వెళ్లిన అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు గ్రామానికి చెందిన ఆదివాసీ యువకుడు తెల్లం శరత్‌ను విచక్షణారహితంగా కొట్టి చంపిన లాడ్జి యాజమాన్యం మరియు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని దమ్మపేట ఆదివాసి జేఏసీ నాయకులు నాయకులు డిమాండ్ చేశారు. ఒక నిరుపేద ఆదివాసీ యువకుడి ప్రాణాలు తీయడం అత్యంత హేయమైన చర్య అని,,నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి,వారిపై హత్య కేసు నమోదు చేయాలని,సదరు ప్రైవేట్ లాడ్జి లైసెన్స్‌ను రద్దు చేసి సీజ్ చేయాలని,భద్రాచలంలో నిత్య హత్య పై ప్రభుత్వం వెంటనే స్పందించాలని భద్రాచలం లో భద్రత కరువైందని ,బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేసి,ఆర్థిక సహాయం అందించాలని నాయకులు డిమాండ్ చేశారు,లేనిపక్షంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కొర్సా వెంకటేష్ దొర బండారు సూర్యనారాయణ, తోలెం శ్రీను, ఊకే అప్పారావు, కారం నాగేంద్రబాబు, కారం బోడయ్య, తంబళ్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ రహదారులకు మోక్షం ఎప్పుడు?



కంకర పోసి మరిచిన కాంట్రాక్టర్.. నిధులు లేక మూడేళ్లుగా మట్టిపాలవుతున్న ప్రజల ఆశలు!

గంగారం నవంబర్ 17 వుదయం:



గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రహదారులే మూలస్తంభాలని అధికారులు, నాయకులు వేదికలపై ఊదరగొడుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి దానికి పూర్తిగా భిన్నంగా ఉంది. ఏజెన్సీ గ్రామాల ప్రజలకు రహదారి కష్టాల నుంచి విముక్తి కలగడం లేదు. మూడేళ్ల క్రితం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన రోడ్డు పనులు నేటికీ అసంపూర్తిగానే మిగిలిపోయాయి. రోడ్డు నిర్మాణంలో భాగంగా కాంట్రాక్టర్ ప్రాథమికంగా కంకర పోసి, ఆ తర్వాత పనులను పూర్తిగా గాలికి వదిలేశారు. రోడ్డుపై కంకర పోసి మూడేళ్లు గడుస్తున్నా తారు (బీటీ) లేదా సీసీ నిర్మాణం చేపట్టకపోవడంతో, కంకర రాళ్లు పైకి తేలి ప్రయాణం అత్యంత ప్రమాదకరంగా మారింది. నిత్యం ఈ దారిలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, కాలినడకన వెళ్లే గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షం పడితే చాలు గుంతల్లో నీరు చేరి ప్రమాదాలకు నిలయంగా మారుతోందని, రాత్రి వేళల్లో రాకపోకలు సాగించాలంటే భయాందోళన చెందాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అత్యవసర సమయంలో అంబులెన్సులు (108) కూడా గ్రామానికి రాలేని దుస్థితి నెలకొంది.

అధికారుల నిర్లక్ష్యం – కాంట్రాక్టర్ లోపం:

రోడ్డు పనులు ఎందుకు నిలిచిపోయాయని అధికారులను ప్రశ్నిస్తే "నిధుల కొరత" అని సమాధానం ఇస్తుండగా, కాంట్రాక్టర్ అలసత్వం కూడా కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. నిధుల విడుదల లేకపోవడం ఒకెత్తయితే, అధికారుల పర్యవేక్షణ లోపం కాంట్రాక్టర్‌కు మరింత పారదర్శకత లేకుండా చేసిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాలపరిమితి ముగిసినా, పనులు అసంపూర్తిగా వదిలేసినా కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోకపోవడంపై స్థానిక గిరిజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

ప్రజాప్రతినిధులు పట్టించుకోరా?

ఓట్ల కోసం వచ్చే నాయకులు గెలిచాక ఏజెన్సీ ప్రజల అవస్థలను పట్టించుకోవడం లేదని స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మూడేళ్లుగా కంకర రోడ్డుపైనే ప్రయాణిస్తూ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నామని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు మరియు ప్రభుత్వం స్పందించి పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరుతున్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని, నిలిచిపోయిన రహదారి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి తమకు మోక్షం కలిగించాలని ఏజెన్సీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే రోడ్డుపై ధర్నా

బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సతీష్ యాదవ్

నల్గొండ జిల్లా నవంబర్ 17 వుదయం ప్రతినిధి



నల్గొండ పట్టణ కేంద్రంలో బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సతీష్ యాదవ్ అధికారులను డిమాండ్ చేశారు. బీజేవైఎం నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ హాస్టళ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి విద్యార్థుల సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్టళ్లలో బాత్‌రూమ్‌లకు తలుపులు లేకపోవడం, నీటి సరఫరా సక్రమంగా లేకపోవడం, టాయిలెట్లు అపరిశుభ్రంగా ఉండటం, గదుల్లో ఫ్యాన్లు లేకపోవడం, డ్రైనేజీ సమస్యలు, గదుల నిర్వహణ సరిగా లేకపోవడం వంటి సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పాత డ్రైనేజీ వ్యవస్థ స్థానంలో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరిచి విద్యార్థులకు నాణ్యమైన వసతి కల్పించాలని కోరారు. వారం రోజుల్లోగా విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే బీజేవైఎం ఆధ్వర్యంలో రోడ్డుపై ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు అక్కెనపల్లి సైదులు, ఏపూరి దయాకర్, ఉపాధ్యక్షులు బోడిగే భారత్, శాంతి స్వరూప్, మీడియా కన్వీనర్ సిలివేరూ నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ శివ, నార్కట్‌పల్లి మండల అధ్యక్షుడు యాట చంద్రశేఖర్, చిట్యాల పట్టణ అధ్యక్షుడు వైరాల రాహుల్, జిల్లా యువ నాయకుడు ఎర్ర బోయిన వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రేపాలలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల పంపిణీ



గ్రామ అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యం
ఉప సర్పంచ్ తుమ్మ సతీష్

మునగాల, నవంబర్ 17 (వుదయం):

సూర్యాపేట జిల్లా మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు పథక ప్రయోజనాలను పంపిణీ చేశారు. గ్రామ ఉప సర్పంచ్ తుమ్మ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మికులు, దివ్యాంగులు, వితంతువులు తదితర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ తుమ్మ సతీష్ మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులకు పథకాలపై అవగాహన కల్పిస్తూ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయోజనాలు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు, అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో రేపాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని, కల్లుగీత కార్మికులు, దివ్యాంగులు, వితంతువులకు ప్రభుత్వ అండదండలు అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, గ్రామపంచాయతీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆటల పోటీలు

దమ్మపేట నవంబర్ 17 (వుదయం ప్రతినిధి):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండల కేంద్రం నందు గల మండల దివ్యాంగుల మనోవికాస పునరావాస సేవల కేంద్రం నందు బాలల దినోత్సవ వేడుకలలో భాగంగా దివ్యాంగుల కు వారి తల్లిదండ్రులకు వారి వారి వైకల్యాలకు అనుగుణంగా వివిధ రకాలైన ఆటలు ఆడించడం ,పాటలు పాటించడం చిత్రలేఖనం చేయించడం చేసి వారిని ప్రోత్సహించే లా బహుమతల ప్రదానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల సమాఖ్య అధ్యక్షురాలు మాట్లాడుతూ దివ్యాంగులకు సరైన సహకారం అందిస్తే వారు కూడా సమాజంలో సకలాంగుల వలే సమానంగా అన్ని పనులు చేయగలరని అందుకు ప్రస్తుతం అవసరమైన శిక్షణను ఇస్తున్న మనోవికాస కేంద్రం ద్వారా అందించే సేవలను కొనియాడుతూ మరింత ప్రోత్సాహం అందించాలని సిబ్బంది కి సూచించడం జరిగింది.ఎ.పి.యం సంతోష్ కుమార్ మాట్లాడుతూ కేంద్రం నందు అందిస్తున్న సేవలను మండలం లో అన్ని గ్రామాలలో అవసరం ఉన్న దివ్యాంగులు అందరూ వినియోగించుకునేలా గ్రామ సమాఖ్య ల ప్రతినిధులు సహకారం అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో దివ్యాంగుల సమాఖ్య ప్రతినిధులు సరస్వతి నరసింహారావు,సెంటర్ సి.సి సత్తిబాబు, ప్రొఫెషనల్స్ స్వాతి,నాగేశ్వరరావు, లక్షణరావు తో పాటు ఆక్టివిస్ట్ ,సి.బి.ఆర్.వర్కర్ పాల్గొన్నారు.

భాస్కరరావును పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

దమ్మపేట నవంబర్ 17 (వుదయం ప్రతినిధి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మొద్దుల గూడెం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొడ్డ భాస్కరరావు అనారోగ్యంతో హైదరాబాద్ ఏఐజి హాస్పిటల్ లో వైద్యం చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు అని తెలుసుకొని కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుత్ రావు కాసాని నాగ ప్రసాద్ మంగళవారం వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని మీరు త్వరగా కోలుకొని ప్రజలకు మరల సేవలు చేయడానికి వారు ఆకాంక్షించారు.

మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన మల్లు నందిని విక్రమార్క

మధిర, నవంబర్,16, వుదయం, ప్రతినిధి:



మధిర పట్టణంలో మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు,స్వీట్ బాక్సులను మల్లు నందిని విక్రమార్క పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో ఆయన సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క మధిర మున్సిపాలిటీలో పనిచేస్తున్న 130 మంది పారిశుద్ధ్య, ఇతర మున్సిపల్ కార్మికులతో పాటు క్యాంపు కార్యాలయ సిబ్బందికి నూతన వస్త్రాలు, స్వీట్లను అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మున్సిపల్ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ఎండా వానలను సైతం లెక్కచేయకుండా ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే కార్మికుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. పండుగ వేళ వారితో ఆనందాన్ని పంచుకోవడం సంతోషంగా ఉందని పేర్కొంటూ కార్మికులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు,జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కర్నాటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధని కుమార్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన అధ్యక్షుడు కందుకూరి కార్తీక్ మాదిగ ఏకగ్రీవం

విద్యార్థుల హక్కుల సాధనకు పోరాడుతాం
ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ

చిలుకూరు నవంబర్ 17:(వుదయం)



మండల కేంద్రంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక ఘనంగా జరిగింది. మంగళవారం జగ్జీవన్ రామ్ నగర్ కాలనీలో జరిగిన విద్యార్థుల సర్వసభ్య సమావేశంలో, ఈ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు సిద్దెల శీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లెపంగు సూరిబాబు మాదిగలు హాజరై వారి సమక్షంలో నూతన కమిటీ ప్రకటించారు. అధ్యక్షులు కందుకూరి కార్తీక్, ఉపాధ్యక్షులు గిద్దె మనోజ్, ప్రధాన కార్యదర్శి వంగూరి రవి, సహాయ కార్యదర్శి కిన్నెర కార్తీక్, కోశాధికారి ముదిగొండ వినయ్, సభ్యులు నూకపంగు గోపీచంద్, నందిగామ మల్లయ్య, ఉలవల పూడి అశోక్, ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కందుకూరి కార్తీక్ మాదిగ మాట్లాడుతూ, తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన నాయకులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్ మెంట్ మరియు హాస్టల్ వసతుల మెరుగుదల కోసం నిరంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాడుతామని తెలిపారు.

అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

కోదాడ: నవంబర్ 17(వుదయం)



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత చింతా బాబు మాదిగను కోదాడలో ఘనంగా సన్మానించారు. స్థానిక నయానగర్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో క్రిస్టియన్ మైనార్టీ నాయకులు యేసయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువతను సంఘటితం చేయడంలో, సామాజిక న్యాయం కోసం, ఎమ్మార్పీఎస్ నాయకత్వంలో రిజర్వేషన్ల సాధనకు ఆయన చేసిన పోరాటం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయి అవార్డు ఆయన సేవలకు దక్కిన గుర్తింపుగా అభివర్ణించారు. కార్యక్రమంలో పంటపాక జానకి ఏసయ్య, కంపాటి పుల్లయ్య, గుండెపంగు రమేష్, గంధం బాలేంద్ర పాండు, కుడుముల రాంబాబు, ఈ. రాజేష్, సామ్యూల్ కిరణ్ పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకల్లో విద్యార్థులకు కానుకలు



విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు, వాటర్ బాటిళ్ల పంపిణీ

మునగాల, నవంబర్ 17 (వుదయం):

పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని నరసింహులగూడెం మాజీ సర్పంచ్ నందిపాటి వెంకయ్య అన్నారు. మునగాల మండలంలోని నరసింహుల గూడెం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ కుంచం ఇందిర, నరసయ్యల కుమారుడు కుంచం సందీప్ తన పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలోని విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నందిపాటి వెంకయ్య మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నత ఉద్యోగంలో కొనసాగుతున్న సందీప్ తన స్వగ్రామంపై ఉన్న మమకారంతో పుట్టినరోజు వేడుకలను విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రస్తుత కాలంలో పుట్టినరోజుల పేరుతో వేలాది రూపాయలు అనవసరంగా ఖర్చు చేస్తూ యువత వేడుకలకే పరిమితమవుతున్నారని, ఇలాంటి తరుణంలో విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం ఆదర్శనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సోమపంగు రేణుక, గణేష్, ఉబ్బపల్లి నాగమణి, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు నందిపాటి సృజనారాణి, గ్రామ యువకులు బొంత సిద్ధు, రెడ్డి గడ్డం శివ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర

నూతన మండల సర్పంచుల ఫోరం కమిటీని అభినందించిన ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

సూర్యాపేట నవంబర్ 17:
వుదయం ప్రతినిధి

గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో తూముల భుజంగరావు ఆధ్వర్యంలో నూతన మండల సర్పంచుల ఫోరం కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షుడు నాతాల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇటుకల శ్రీను, కార్యదర్శి పొనుగంటి సరేందర్ నాయుడు, కోశాధికారి ధరావత్ కవిత రవీందర్ నాయక్, లింగాల సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి, గూడెపు కుంట సర్పంచ్ లచ్చిరామ్ నాయక్, ధూపహాడ్ సర్పంచ్ నన్నెపంగా కమలమ్మ, మహమ్మదాపురం సర్పంచ్ కొండేటి మౌనిక పవన్, సింగారెడ్డి పాలెం సర్పంచ్ ఒగ్గు కిరణ్, చిన్న గారెకుంట సర్పంచ్ వసంత శ్రీనివాస్, చిన్న సీతారాం తండా సర్పంచ్ చందూలాల్, పొట్లపహాడ్ సర్పంచ్ మేక పోతుల లింగయ్య, మోరసకుంట సర్పంచ్ హుస్సేన్, అనాజిపురం సర్పంచ్ అనుములపూరి నాగయ్య, తంగేళ్లగూడెం సర్పంచ్ వెంకటేశ్వర్లు, అనంతారం సర్పంచ్ శోభ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి



మోడల్ స్కూల్‌లో బాలికల సాధికారత, సైబర్ భద్రతపై అవగాహన

మునగాల, నవంబర్ 17 (వుదయం):

సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో సోమవారం బాలికల సాధికారత, కౌమార దశ విద్యపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బాలికల సాధికారత, కౌమార విద్య కార్యక్రమంతో పాటు సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జాతీయ నారీ సెల్ సమన్వయకర్త వి. శ్రీలత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం నారీ సెల్ ప్రాంతీయ సంచాలకురాలు భవాని సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలను వినియోగించేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

వ్యక్తిగత సమాచారం, రహస్య సంకేతాలను ఇతరులతో పంచుకోవద్దని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. వీరబాబు, ఉపాధ్యాయులు జె. రామకృష్ణ, బి.ఎస్. గౌడ

చక్కని ఆరోగ్యం

పిల్లలకు కూల్ డ్రింక్స్, పండ్ల రసాలను ఎక్కువగా తాగిస్తే ప్రమాదం..



చిన్నప్పటి నుంచి పిల్లలు తాగే పానీయాలు వారి భవిష్యత్తు ఆరోగ్యంపై దీర్ఘకాల ప్రభావం చూపుతాయని తాజా పరిశోధన వెల్లడించింది. ముఖ్యంగా చక్కెర ఎక్కువగా ఉండే శీతల పానీయాలు, స్పోర్ట్స్ డ్రింక్స్, ప్యాకెట్ ఫ్రూట్ జ్యూస్‌లను తరచూ తాగే పిల్లల్లో పెద్దయ్యాక అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్) వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుందని పరిశోధకులు గుర్తించారు. చిన్న వయసులోనే ఆరోగ్యకరమైన పానీయాల అలవాట్లు పెంపొందించడం గుండె ఆరోగ్యానికి ఎంతో కీలకమని వారు సూచిస్తున్నారు. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ జర్నల్ సర్క్యులేషన్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనంలో 25 వేల మందికి పైగా వ్యక్తుల ఆరోగ్య సమాచారాన్ని సుమారు 25 సంవత్సరాల పాటు పరిశీలించారు. చిన్ననాటి నుంచి యుక్తవయస్సు వరకు వారు తీసుకున్న చక్కెర పానీయాలు, ఫ్రూట్ జ్యూస్, తాజా పండ్ల వినియోగాన్ని విశ్లేషించి, పెద్దయ్యాక వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. రోజుకు రెండు లేదా అంతకంటే ఎక్కువ సార్లు చక్కెర కలిగిన పానీయాలు తాగిన పిల్లకు, వారానికి మూడు సార్ల కంటే తక్కువగా తాగిన వారితో పోలిస్తే భవిష్యత్తులో రక్తపోటు వచ్చే ప్రమాదం 52 శాతం ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనం వెల్లడించింది. రోజుకు ఒక్కసారి శీతల పానీయం తాగిన వారిలో కూడా ఈ ప్రమాదం 23 శాతం పెరిగింది. అలాగే స్పోర్ట్స్ డ్రింక్స్‌ను తరచూ తీసుకున్న వారిలో ఈ ప్రమాదం 36 శాతం అధికంగా నమోదైంది. చాలా మంది తల్లిదండ్రులు ఫ్రూట్ జ్యూస్‌లను శీతల పానీయాలకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా భావిస్తుంటారు. అయితే రోజుకు ఒకటిన్నర సర్వింగ్ లేదా అంతకంటే ఎక్కువ ఫ్రూట్ జ్యూస్ తాగిన పిల్లల్లో కూడా భవిష్యత్తులో రక్తపోటు వచ్చే ప్రమాదం 35 శాతం ఎక్కువగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. పండ రసంలో విటమిన్లు, ఖనిజాలు ఉన్నప్పటికీ, అందులో పీచు పదార్థం ఉండదు. పీచు లేకపోవడంతో చక్కెర వేగంగా రక్తంలో కలసి రక్తనాళాల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుందని వారు వివరించారు. చక్కెర పానీయాల్లో ముఖ్యంగా ఫ్రక్టోజ్ వంటి చక్కెరలు అధికంగా ఉంటాయి. వీటిని తరచూ తీసుకోవడం వల్ల బరువు పెరగడం, ఊబకాయం, ఇన్సులిన్ నిరోధకత, శరీరంలో వాపు వంటి సమస్యలు తలెత్తుతాయి. ఇవన్నీ గుండె, రక్తనాళాలపై అదనపు ఒత్తిడిని పెంచి అధిక రక్తపోటుకు దారితీసే అవకాశాన్ని పెంచుతాయి. అయితే మొత్తం ఫ్రక్టోజ్ పరిమాణం కంటే అది ఏ ఆహారం ద్వారా శరీరంలోకి వెళ్తుందనేదే ముఖ్యమని అధ్యయనం సూచించింది. పండ్లలో ఉండే ఫ్రక్టోజ్ మాత్రం అధిక రక్తపోటు ప్రమాదాన్ని పెంచలేదని పరిశోధకులు గుర్తించారు. దీనికి కారణం పండ్లలో ఉండే పీచు, యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు రక్షణాత్మక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పిల్లలు ప్రతిరోజూ తాగే ఒక చక్కెర పానీయాన్ని తాజా పండ్లతో భర్తీ చేస్తే భవిష్యత్తులో రక్తపోటు వచ్చే ప్రమాదం 22 శాతం వరకు తగ్గే అవకాశం ఉంటుందని అధ్యయనం తెలిపింది. అలాగే చక్కెర పానీయాల స్థానంలో నీరు లేదా పాలు తీసుకోవడం కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని పరిశోధకులు పేర్కొన్నారు. రక్తపోటును సైలెంట్ కిల్లర్‌గా పిలుస్తారు. ఎందుకంటే చాలా సందర్భాల్లో ఇది ఎలాంటి స్పష్టమైన లక్షణాలు లేకుండానే అభివృద్ధి చెందుతుంది. నియంత్రించకపోతే గుండెపోటు, పక్షవాతం వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది.

పురుషుల్లో అధిక ఒత్తిడి కారణంగా ఏర్పడే అనారోగ్య సమస్యలు ఇవే..



పురుషుల్లో సంతానలేమి సమస్య గురించి ఇప్పటికీ చాలా తక్కువగా చర్చ జరుగుతోంది. అయితే జీవనశైలిలో వచ్చిన మార్పులు, ఒత్తిడి, నిద్రలేమి, శారీరక శ్రమ లేకపోవడం వంటి అంశాలు పురుషుల సంతానోత్పత్తి సామర్థ్యంపై గణనీయమైన ప్రభావం చూపుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒక్క కారణం వల్లే ఈ సమస్య రాదని, శరీర పరిస్థితులు, పర్యావరణం, రోజువారీ అలవాట్లు కలిసి దీనిపై ప్రభావం చూపుతాయని అంటున్నారు. సంతానోత్పత్తి గురించి మాట్లాడేటప్పుడు సాధారణంగా ఆహారం, వయస్సు లేదా ఇతర ఆరోగ్య సమస్యలపైనే ఎక్కువ దృష్టి పెడతారు. కానీ దీర్ఘకాలిక మానసిక ఒత్తిడి, సరిపడా నిద్ర లేకపోవడం, గంటల తరబడి ఒకేచోట కూర్చునే అలవాటు కూడా వీర్యకణాల నాణ్యత, హార్మోన్ల సమతుల్యత, సంతానోత్పత్తి సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. నేటి ఉద్యోగ జీవనశైలిలో ఒత్తిడి దాదాపు రోజువారీ జీవితంలో భాగంగా మారిపోయింది. అప్పుడప్పుడు వచ్చే ఒత్తిడి పెద్దగా సమస్య కాకపోయినా, ఎక్కువ కాలం కొనసాగే మానసిక ఒత్తిడి వీర్యకణాల సంఖ్య తగ్గడం, వాటి కదలిక మందగించడం, ఆకృతిలో మార్పులు రావడం వంటి సమస్యలకు దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ సమయంలో కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ పెరగడం వల్ల వీర్యకణాల ఉత్పత్తి, టెస్టోస్టెరాన్ స్థాయిలను నియంత్రించే హార్మోన్ల పనితీరు దెబ్బతినే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఒత్తిడి పెరిగే కొద్దీ నిద్ర, ఆహారపు అలవాట్లు కూడా దెబ్బతిని సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంటుంది. నిద్ర కేవలం శరీరానికి విశ్రాంతి ఇచ్చే సమయం మాత్రమే కాదు. ఈ సమయంలోనే శరీరంలో అనేక హార్మోన్ల నియంత్రణ ప్రక్రియలు జరుగుతాయి. నిరంతరం నిద్రలేమితో బాధపడేవారిలో వీర్యకణాల నాణ్యత తగ్గడం, వాటి చురుకుదనం తగ్గిపోవడం, సంతానోత్పత్తి సామర్థ్యం బలహీనపడటం వంటి సమస్యలు కనిపించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతి రాత్రి 7 నుంచి 8 గంటల నాణ్యమైన నిద్ర అవసరమని, అయితే అవసరానికి మించి ఎక్కువసేపు నిద్రపోవడం కూడా కొన్ని పరిశోధనల్లో ప్రతికూల ప్రభావాలతో సంబంధం ఉన్నట్లు గుర్తించారని పేర్కొంటున్నారు. ప్రస్తుతం చాలా మంది ఉద్యోగరీత్యా గంటల తరబడి కంప్యూటర్ ముందు లేదా వాహనం నడుపుతూ కూర్చోవాల్సి వస్తోంది. అయితే ఎక్కువసేపు ఒకేచోట కూర్చోవడం వల్ల శరీరంలో వాపు సంబంధిత మార్పులు, జీవక్రియలో లోపాలు ఏర్పడి అవి పరోక్షంగా వీర్యకణాల నాణ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. దీనికి భిన్నంగా ప్రతిరోజూ మితమైన శారీరక వ్యాయామం చేసే వారిలో వీర్యకణాల నాణ్యత, సంతానోత్పత్తి ఆరోగ్యం మెరుగ్గా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. పురుషుల్లో సంతానలేమి సమస్యకు ఒక్కటే కారణం ఉండదు. జీవశాస్త్ర సంబంధిత అంశాలు, పర్యావరణ పరిస్థితులు, రోజువారీ జీవనశైలి అన్నీ కలిసి దీనిపై ప్రభావం చూపుతాయి. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం, సరిపడా నిద్రపోవడం, ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం, ప్రతిరోజూ శారీరకంగా చురుకుగా ఉండడం వంటి అలవాట్లు శరీరం తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడానికి సహాయపడతాయి.

పని చేస్తూ... వ్యాయామం చేద్దామా!



నెలసరి సమయంలో పలు ఆరోగ్య సమస్యలు ఎదురవడం సహజం. కడుపు నొప్పి, నడుంనొప్పి, చిరాకు, ఒత్తిడి, ఆందోళన.. వంటివి అందులో కొన్ని. అయితే ఈ సమస్యల నుంచి ఉపశమనం పొంది సౌకర్యంగా, ఉల్లాసంగా ఉండాలంటే కొన్ని చిన్న చిన్న చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి.. నెలసరి సమయంలో కొంతమంది పొత్తి కడుపు నొప్పితో బాధపడుతుంటారు. ఈ నొప్పిని భరించలేక కొంతమంది పెయిన్ కిల్లర్స్ వేసుకుంటారు. కానీ వీటిని తరచూ వాడడం మంచిది కాదంటున్నారు నిపుణులు. కాబట్టి ఇలాంటి మాత్రలకు బదులు హీట్ ప్యాక్ లేదా వేడి నీళ్ల బాటిల్‌తో కాపడం పెడితే.. నొప్పిని దూరం చేసుకోవచ్చు. ఆ తర్వాత కాస్త గోరువెచ్చటి నీటితో స్నానం చేసినా మనసుకు ప్రశాంతంగా అనిపించి హాయిగా నిద్రపడుతుందంటున్నారు. నెలసరి సమయంలో వచ్చే కడుపు నొప్పి, నడుం నొప్పి, కాళ్లు లాగడం, ఇతర ఒంటి నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి అత్యవసర నూనెలు ఎంతగానో తోడ్పడతాయట. ఇందుకోసం నొప్పి వచ్చే చోట పెప్పర్‌మెంట్, రోజ్‌మేరీ, లావెండర్.. ఇలా ఏదో ఒక ఎసెన్షియల్ ఆయిల్‌తో కాస్త మర్దనా చేస్తే ఉపశమనం కలుగుతుందని చెబుతున్నారు నిపుణులు. నెలసరి సమయంలో మనం తీసుకునే ఆహారంలో కూడా కొన్ని మార్పులు చేసుకోవాలి. ఇందుకోసం క్యాల్షియం విరివిగా లభించే పాలు, పాల పదార్థాలు, పాలకూర.. వంటివి మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి నొప్పిని తగ్గించడంతో పాటు మూడ్ స్వింగ్స్, ఆహారం ఎక్కువగా తినాలన్న కోరికను అదుపు చేయడంలో తోడ్పడతాయట. అలాగే సాయంత్రం స్నాక్స్ సమయంలో నూనె పదార్థాలు కాకుండా.. విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా లభించే నట్స్, పండ్లు, కాయగూరలు తీసుకోవడం వల్ల జీవక్రియల పనితీరు మెరుగుపడుతుందంటున్నారు. అలాగే ఒక కప్పు వేడి వేడి బ్లాక్ టీ లో కొన్ని పుదీనా ఆకులు వేసి 10నిమిషాలు నానిన తర్వాత తీసుకుంటే మైగ్రేన్ నుంచి విముక్తి లభిస్తుంది. అల్లం: అల్లంలో ఉండే జింజెరోల్స్ అని పిలిచే రసాయనం మైగ్రేన్‌ను తగ్గించేందుకు బాగా ఉపయోగపడుతుంది.

అల్లం, నిమ్మ రసాలను సమాన మోతాదుల్లో కలుపుకొని, రోజుకు 2 నుంచి 3 సార్లు తాగాలి. తాజా నీటిలో అల్లం ముక్కలు లేదా అల్లం ముక్కల పొడి వేసి ఆవిరి పీలిస్తే తక్షణ ఉపశమనం లభిస్తుంది.

నిద్ర: నిద్ర లేమి వల్ల మైగ్రేన్ వస్తూ ఉంటుంది. అందువల్ల నిద్రకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రతి రోజూ 8 గంటల సమయం నిద్రకు కేటాయించాలి. ఇలా చేయడం వల్ల మైగ్రేన్‌ను కొంత మేరకు ఎదుర్కోవచ్చు.

మైగ్రేన్ తగ్గాలంటే..



రకరకాల కారణాల వల్ల పీడించే మైగ్రేన్ తలనొప్పి తలెత్తితే నిమిషం ఒక యుగంగా భారంగా గడిచిపోతుంది. భరించలేని నొప్పికి సత్వర ఉపశమనం కావాలని కోరుకుంటారు. ఈ చిట్కాలు పాటిస్తే కాస్తయినా ఉపశమనం పొందవచ్చు. పుదీనా: పుదీనా ఆకుల్లో ఉండే మెంథాల్, మెంథోన్ మైగ్రేన్ తగ్గించడానికి బాగా ఉపయోగపడుతుంది. కొన్ని పుదీనా ఆకులను రుబ్బి, దాని నుంచి రసం తీసి నుదురుపై పూయాలి.

నిద్రకోసం లవంగం

లవంగాన్ని నోటిలో ఉంచుకుని నిద్రపోవడం వల్ల.. అది శ్వాసనాళం లోకి వెళ్లే ప్రమాదం ఉన్నది. దాంతో ఊపిరి అడకపోవడం, ఉక్కిరిబిక్కిరి అవుతారు. ఇక చాలా ఘాటుగా ఉండే లవంగాన్ని నోటిలోనే ఎక్కువసేపు ఉంచుకోవడం మంచిదికాదు. అలాచేస్తే.. బుగ్గ లోపలి భాగం, నాలుక కాలినట్లు అవ్వడం, నోటి పూత వచ్చే అవకాశం ఉంటుంది. లవంగం తక్కువ మోతాదులో తీసుకుంటేనే సురక్షితం. అధికంగా వాడటం వల్ల నోటిలో మంట, కడుపులో అసౌకర్యం, అలెర్జీలు కలగవచ్చు. అయితే, లవంగాలలో ఉండే కొన్ని గుణాలు పరోక్షంగా మంచి నిద్రకు సహాయపడవచ్చని చెబుతున్నారు. లవంగాలలో యూజినాల్ అనే సహజ సిద్ధమైన యాంటి సెప్టిక్ లక్షణం ఉంటుంది. ఇది రాత్రి వేళల్లో నోటిలోని బ్యాక్టీరియాను నివారించి, పంటి నొప్పి, చిగుళ్ల వాపు వంటి సమస్యల్ని తగ్గిస్తుంది. నొప్పి లేకపోవడం వల్ల ప్రశాంతంగా నిద్ర పట్టే అవకాశం ఉంది. కొందరికి రాత్రిపూట గ్యాస్, అజీర్తి వల్ల నిద్ర సరిగ్గా పట్టదు. లవంగం లాలాజలాన్ని పెంచి జీర్ణక్రియకు సహాయపడుతుంది. తద్వారా కడుపు అసౌకర్యం తగ్గి నిద్ర బాగుంటుంది. కాబట్టి, లవంగం ప్రయోజనాలను పొందాలనుకుంటే.. పడుకోవడానికి ఒక అరగంట ముందు ఒక లవంగాన్ని నమిలి, ఆ రసాన్ని మింగే యాలి. ఆ తర్వాత నోటిని శుభ్రంగా కడుక్కుని పడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.




నెలసరిలోనూ ఉల్లాసంగా..!



నెలసరి సమయంలో ఏ పని చేయాలన్నా శరీరం సహకరించదు. ఇటూ నడవడం. కుదిరితే సీటు పక్కనే నిలబడి ఐదారుసార్లు కూర్చుని లేవడం చేయొచ్చు. దీనివల్ల రక్తప్రసరణ బాగా జరిగి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అదే పనిగా పనిచేయడం వల్ల వచ్చే శారీరక, మానసిక అలసట తగ్గి మెదడు చురుగ్గా ఉంటుంది. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల వచ్చే వెన్ను, మెడ నొప్పుల నుంచి ఉపశమనం దొరుకుతుంది. మీకూ అవసరం అనుకుంటే ప్రయత్నించి చూడండి.

నేటి జీవనశైలిలో ఎక్కువ సేపు కుర్చీలో కూర్చునే అలవాటు దాదాపు ప్రతి ఒక్కరిలో కనిపిస్తోంది. అయితే ఎలా కూర్చుంటున్నామనే విషయాన్ని చాలామంది పట్టించుకోరు. కానీ తప్పు భంగిమలో గంటల తరబడి కూర్చోవడం వల్ల మోకాళ్లు, నడుం, తుంటి కీళ్లు, వెన్నెముకపై అదనపు ఒత్తిడి పడుతుంది. ఇది కాలక్రమేణా కీళ్ల అరుగుదల, నొప్పులు, కదలికల్లో ఇబ్బందులకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సరైన భంగిమతో కూర్చోవడం, అవసరమైన సహాయక పరికరాలను ఉపయోగించడం ద్వారా ఈ సమస్యలను చాలావరకు నివారించవచ్చని సూచిస్తున్నారు. చాలామంది కాళ్లు మడిచి కూర్చోవడం లేదా నేలపై ఎక్కువసేపు కూర్చోవడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని భావిస్తారు. అయితే ఇది అపోహ మాత్రమే. ఇలాంటి భంగిమలు మోకాళ్లు, తుంటి కీళ్లపై అధిక ఒత్తిడి కలిగించి, కాలక్రమేణా కీళ్ల అరుగుదలకు కారణమవుతాయి. ముఖ్యంగా గంటల తరబడి ఒకే భంగిమలో కూర్చోవడం వల్ల కీళ్ల కదలిక తగ్గి, నొప్పులు పెరిగే అవకాశం ఉంటుంది. కూర్చునే సమయంలో ఉపయోగించే కుర్చీ కూడా ఎంతో కీలకమని నిపుణులు చెబుతున్నారు. నడుముకు సరైన మద్దతు ఇచ్చే ఎర్గోనామిక్ కుర్చీలు వెన్నెముక సహజ వంపును కాపాడటంలో సహాయపడతాయి. ఎత్తు సర్దుబాటు, చేతులకు మద్దతు, మెత్తని సీటు వంటి సౌకర్యాలు ఉన్న కుర్చీలు శరీరాన్ని సరైన స్థితిలో ఉంచి కీళ్లపై ఒత్తిడిని తగ్గిస్తాయి. ఎక్కువ సేపు కూర్చోవాల్సిన పరిస్థితుల్లో మెమరీ ఫోమ్ లేదా జెల్ సీట్ కుషన్లు ఉపయోగించడం మంచిది. ఇవి శరీర బరువును సమానంగా పంచి మోకాళ్లు, నడుం, తుంటి భాగాలపై పడే ఒత్తిడిని తగ్గించడంతోపాటు కూర్చోవడాన్ని మరింత సౌకర్యవంతంగా మారుస్తాయి. ఇప్పటికే ఉపయోగిస్తున్న కుర్చీలో లంబార్ సపోర్ట్ పిల్లోలను అమర్చినా మంచి ప్రయోజనం ఉంటుంది. ఇవి వెన్నెముక సహజ వంపుకు మద్దతు ఇచ్చి నడుం, తుంటి భాగాలపై ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. దీని వల్ల ఎక్కువసేపు కూర్చున్నా వెన్ననొప్పి వచ్చే అవకాశాలు తగ్గుతాయి. పాదాలు నేలపై సరిగ్గా ఆనించకుండా ఉంటే ఫుట్‌రెస్ట్ ఉపయోగించడం మంచిది. దీని వల్ల పాదాలు స్థిరంగా ఉండి మోకాళ్లు, తుంటి సరైన కోణంలో ఉంటాయి. దీంతో కీళ్లపై అనవసర ఒత్తిడి తగ్గి రక్తప్రసరణ కూడా మెరుగుపడుతుంది. రోజంతా కూర్చునే ఉద్యోగాలు చేసే వారికి సిట్–స్టాండ్ డెస్క్‌లు ఉపయోగకరంగా ఉంటాయి. ఇవి అవసరానికి అనుగుణంగా కూర్చోవడం, నిలబడడం మధ్య మారేందుకు అవకాశం కల్పిస్తాయి. తరచూ భంగిమ మార్చడం వల్ల కీళ్లపై ఒత్తిడి తగ్గడంతోపాటు రక్తప్రసరణ మెరుగుపడుతుంది. మోకాళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కుర్చీ ఎత్తు కూడా సరైనదిగా ఉండాలి. కుర్చీలో కూర్చున్నప్పుడు మోకాళ్లు సుమారు 90 డిగ్రీల కోణంలో ఉండేలా చూసుకోవాలి. అలాగే రెండు పాదాలు పూర్తిగా నేలపై ఆనివుండాలి. ఈ భంగిమ మోకాళ్లపై ఒత్తిడిని తగ్గించి దీర్ఘకాలం వాటి ఆరోగ్యాన్ని కాపాడటానికి దోహదపడుతుంది. భంగిమను సరిచేసేందుకు ప్రస్తుతం మార్కెట్లో లభించే పోస్టర్ కరెక్టర్లు కూడా ఉపయోగపడతాయి. ఇవి కూర్చునేటప్పుడు లేదా నిలబడినప్పుడు శరీరాన్ని సరైన స్థితిలో ఉంచి కీళ్లపై అనవసర ఒత్తిడిని తగ్గిస్తాయి. బ్యాలెన్స్ బాల్ కుర్చీలు కూడా మరో మంచి ప్రత్యామ్నాయం. వీటిపై కూర్చోవడం వల్ల శరీరం సమతుల్యతను కాపాడేందుకు కోర్ కండరాలు ఎక్కువగా పనిచేస్తాయి. దీంతో శరీర భంగిమ మెరుగుపడటంతోపాటు కీళ్లపై ఒత్తిడి కూడా తగ్గుతుంది. ఇప్పటికే మోకాళ్ల సమస్యలు ఉన్నవారు తేలికపాటి నీ బ్రేస్‌లు లేదా మోకాళ్లకు మద్దతు ఇచ్చే సపోర్ట్‌లను ఉపయోగించవచ్చు. ఇవి కదలికలకు ఆటంకం కలిగించకుండా మోకాళ్లకు స్థిరత్వాన్ని అందిస్తాయి.

గంటల తరబడి కూర్చుని పనిచేసేవారికి..



నెలసరి సమయంలో పలు ఆరోగ్య సమస్యలు ఎదురవడం సహజం. కడుపు నొప్పి, నడుంనొప్పి, చిరాకు, ఒత్తిడి, ఆందోళన.. వంటివి అందులో కొన్ని. అయితే ఈ సమస్యల నుంచి ఉపశమనం పొంది సౌకర్యంగా, ఉల్లాసంగా ఉండాలంటే కొన్ని చిన్న చిన్న చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి.. నెలసరి సమయంలో కొంతమంది పొత్తి కడుపు నొప్పితో బాధపడుతుంటారు. ఈ నొప్పిని భరించలేక కొంతమంది పెయిన్ కిల్లర్స్ వేసుకుంటారు. కానీ వీటిని తరచూ వాడడం మంచిది కాదంటున్నారు నిపుణులు. కాబట్టి ఇలాంటి మాత్రలకు బదులు హీట్ ప్యాక్ లేదా వేడి నీళ్ల బాటిల్‌తో కాపడం పెడితే.. నొప్పిని దూరం చేసుకోవచ్చు. ఆ తర్వాత కాస్త గోరువెచ్చటి నీటితో స్నానం చేసినా మనసుకు ప్రశాంతంగా అనిపించి హాయిగా నిద్రపడుతుందంటున్నారు. నెలసరి సమయంలో వచ్చే కడుపు నొప్పి, నడుం నొప్పి, కాళ్లు లాగడం, ఇతర ఒంటి నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి అత్యవసర నూనెలు ఎంతగానో తోడ్పడతాయట. ఇందుకోసం నొప్పి వచ్చే చోట పెప్పర్‌మెంట్, రోజ్‌మేరీ, లావెండర్.. ఇలా ఏదో ఒక ఎసెన్షియల్ ఆయిల్‌తో కాస్త మర్దనా చేస్తే ఉపశమనం కలుగుతుందని చెబుతున్నారు నిపుణులు. నెలసరి సమయంలో మనం తీసుకునే ఆహారంలో కూడా కొన్ని మార్పులు చేసుకోవాలి. ఇందుకోసం క్యాల్షియం విరివిగా లభించే పాలు, పాల పదార్థాలు, పాలకూర.. వంటివి మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి నొప్పిని తగ్గించడంతో పాటు మూడ్ స్వింగ్స్, ఆహారం ఎక్కువగా తినాలన్న కోరికను అదుపు చేయడంలో తోడ్పడతాయట. అలాగే సాయంత్రం స్నాక్స్ సమయంలో నూనె పదార్థాలు కాకుండా.. విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా లభించే నట్స్, పండ్లు, కాయగూరలు తీసుకోవడం వల్ల జీవక్రియల పనితీరు మెరుగుపడుతుందంటున్నారు. అలాగే మెగ్నీషియం ఎక్కువగా ఉండే డార్క్ చాక్లెట్ తీసుకోవడం వల్ల శరీరంలో ఎండార్ఫిన్లు విడుదలై మనసును ఉత్తేజపరుస్తాయని చెబుతున్నారు నిపుణులు. అంతేకాదు.. ఈ సమయంలో నీళ్లు ఎక్కువగా తాగాలి. గోరువెచ్చటి నీళ్లు తాగితే మరింత ఉపశమనం కలుగుతుందట. దీనివల్ల శరీరంలో నొప్పి ఉన్న కండరాలకు రక్తప్రసరణ సరిగ్గా జరిగి నొప్పి నుంచి ఉపశమనం పొందే వీలుంటుందంటున్నారు నిపుణులు. ఇక నీటి శాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయ, కీరా దోస.. వంటి పండ్లు, కాయగూరలు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

నెలసరి సమయంలో ఏ పని చేయాలన్నా శరీరం సహకరించదు. ఇటూ నడవడం. కుదిరితే సీటు పక్కనే నిలబడి ఐదారుసార్లు కూర్చుని లేవడం చేయొచ్చు. దీనివల్ల రక్తప్రసరణ బాగా జరిగి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అదే పనిగా పనిచేయడం వల్ల వచ్చే శారీరక, మానసిక అలసట తగ్గి మెదడు చురుగ్గా ఉంటుంది. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల వచ్చే వెన్ను, మెడ నొప్పుల నుంచి ఉపశమనం దొరుకుతుంది. మీకూ అవసరం అనుకుంటే ప్రయత్నించి చూడండి.

సెన్సెక్స్ ▲ 82,532.19	గోల్డ్ 1,34,971 (10 గ్రాములు)	యూస్ డాలర్ $ 93.4600	ఎస్ బి ఐ రూ. 7,828.00
నిఫ్టీ ▲ 25,387.40	సిల్వర్ 1,70,251 (1 కిలో)	బ్రిటన్ పౌండ్ £ 123.2941	NTPC రూ. 1,030.90
	చమురు 8,150 (రూ. బ్యారెల్)	యూరో € 102.7177	Axis Bank రూ. 1,369.00
		జపాన్ యెన్ ¥ 0.5864	HDFC Life రూ. 595.05
			ONGC రూ. 223.52
			Power Grid రూ. 258.00



డీజిల్, ఏటీఎఫ్ ఎగుమతి సుంకాలను కేంద్రం మళ్లీ పెంచింది

డీజిల్ లీటరుకు ₹14, ఏటీఎఫ్ ₹12.5కు చేరింది

డీజిల్, విమాన ఇంధనం (ఏటీఎఫ్) ఎగుమతులపై విండ్‌ఫాల్ పన్నును కేంద్రం పెంచింది. పెట్రోల్ ఎగుమతులపై సుంకాన్ని మాత్రం సున్నాగానే కొనసాగించింది. ఈ మార్పు నవంబర్ 16 నుంచి మొదలయ్యే పక్షం రోజులకు వర్తిస్తుంది. ఆర్థిక శాఖ అర్ధరాత్రి జారీ చేసిన నోటిఫికేషన్ ఈ వివరాలను వెల్లడించింది. డీజిల్ ఎగుమతులపై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం (ఎస్ఏఈడీ) లీటరుకు ₹11.5 నుంచి ₹14కు పెరిగింది. ఏటీఎఫ్ ఎగుమతులపై సుంకం లీటరుకు ₹11 నుంచి ₹12.5కు చేరింది. సవరించిన రేట్లు వెంటనే అమల్లోకి వచ్చాయి. పెట్రోల్ ఎగుమతులపై సుంకం సున్నాగానే ఉంది. ఎస్ఏఈడీ, రోడ్డు, మౌలిక సదుపాయాల సెస్ (ఆర్ఐసీ) రెండూ సున్నాగా కొనసాగుతున్నాయి. మూడు వారాల్లోపే ఎగుమతి సుంకాలను పెంచడం ఇది రెండోసారి. అక్టోబర్ 31న జరిగిన గత సవరణలో డీజిల్ సుంకం ₹8.5 నుంచి ₹11.5కు పెరిగింది. అప్పుడే ఏటీఎఫ్ సుంకం ₹10.5 నుంచి ₹11కు చేరింది. ఆ సవరణలో పెట్రోల్ ఎగుమతులపై ఉన్న లీటరుకు ₹2.5 సుంకాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. తాజా సవరణ ఎగుమతులకు మాత్రమే వర్తిస్తుంది. దేశీయ వినియోగానికి విడుదలయ్యే పెట్రోల్, డీజిల్ సుంకాల్లో మార్పు లేదని శాఖ తెలిపింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ డీజిల్, ఏటీఎఫ్ ఎగుమతి సుంకాలను కేంద్రం 2026 మార్చి 27న ప్రవేశపెట్టింది. పెట్రోల్ ఎగుమతులపై సుంకం తర్వాత మే 16న వచ్చింది. ఈ రేట్లను ప్రతి పక్షం రోజులకూ సమీక్షిస్తారు. భౌగోళిక అనిశ్చితి, పెరుగుతున్న ముడి చమురు ధరల వేళ ఎగుమతులను నిరుత్సాహపరిచి, దేశీయ లభ్యతను కాపాడేందుకు ఈ విండ్‌ఫాల్ పన్ను తెచ్చారు. అధిక ప్రపంచ ధరలతో ఎగుమతిదారులు అనుచిత లాభం పొందకుండా చూడటం కూడా లక్ష్యం. అంతర్జాతీయ ఇంధన ధరల మార్పులకు అనుగుణంగా సుంకాలను సవరించేందుకు ఈ విధానం వీలు కల్పిస్తుంది.



చేజ్ సాఫ్ట్‌వేర్ లోపంతో బ్యాంకింగ్ సేవలకు ఆటంకం



- సోమవారం రోజు ముగిసేలోగా పరిష్కారం ఆశిస్తున్నారు.
- సాఫ్ట్‌వేర్ లోపమే కారణమని, సైబర్ దాడి కాదని చేజ్ తెలిపింది.
- సోమవారం రోజు ముగిసేలోగా సమస్య పరిష్కారమవుతుందని ఆశిస్తున్నారు.

జెపిమోర్గన్ చేజ్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య సోమవారం అమెరికా ఆర్థిక వ్యవస్థ అంతటా ఇబ్బందులు సృష్టించింది. పలు ప్రధాన బ్యాంకుల ఆన్‌లైన్ ఖాతాలను తెరవడంలో వేలాది మంది వినియోగదారులు ఇబ్బంది పడ్డారని ఫిర్యాదు చేశారు. నగదు బదిలీ సేవ జెల్లీపై కూడా ఈ ప్రభావం కనిపించింది. ఈ గందరగోళానికి కారణం ఏమిటో ఇప్పటివరకు తెలిసిన వివరాలు ఇవి. సమస్య ఆర్థిక రంగమంతా అలజడి రేపింది. మొత్తం ఆస్తుల పరంగా అమెరికాలో అతిపెద్ద బ్యాంకు జేపీమోర్గన్ చేజ్. సాఫ్ట్‌వేర్ లోపం తన అంతర్గత హార్డ్‌వేర్ వ్యవస్థలను ప్రభావితం చేస్తోందని బ్యాంకు తెలిపింది. దీనివల్ల లావాదేవీలు ఆలస్యమవుతున్నాయని కూడా పేర్కొంది. బ్యాంకింగ్ సేవలను తిరిగి అందుబాటులోకి తెచ్చేందుకు సంస్థ కృషి చేస్తోంది. కొందరు చేజ్ వినియోగదారులకు సేవలు అందుబాటులో లేవంటూ సందేశం వచ్చింది. ఆ సందేశంలో సమస్యను సరిచేస్తున్నామని, తర్వాత ప్రయత్నించాలని కోరారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా, సిటీగ్రూప్ వంటి ఇతర బ్యాంకులపై కూడా పరోక్ష ప్రభావం పడి ఉండవచ్చు. చేజ్‌తో లావాదేవీలు చేసిన ఆ బ్యాంకుల వినియోగదారుల లావాదేవీలు నెమ్మదించి ఉండవచ్చు. ఆ బ్యాంకుల సొంత సేవల్లో మాత్రం ఎలాంటి సమస్యలు లేవు. చేజ్ ప్రతినిధి జో ఎవాంజెలిస్టి దీనిపై వివరణ ఇచ్చారు. ఇతర బ్యాంకులు తమతో లావాదేవీలో భాగస్వాములైన మేరకే నెమ్మదిని ఎదుర్కొని ఉండవచ్చని ఆయన చెప్పారు. జెల్లీ నెట్‌వర్క్ నేరుగా ప్రభావితం కాలేదు. అయితే చేజ్ వినియోగదారులతో జెల్లీ చెల్లింపులు పంపడం, అందుకోవడంలో ఇతర బ్యాంకుల వినియోగదారులకు ఆలస్యం ఎదురై ఉండవచ్చు. జెల్లీ అమెరికా ప్రధాన బ్యాంకులు వాడే వేగవంతమైన పీర్‌టుపీర్ చెల్లింపు వ్యవస్థ. దీని యజమాని అరిజోనాకు చెందిన ఎర్లీ వార్నింగ్ సర్వీసెస్. ఎర్లీ వార్నింగ్ సర్వీసెస్ యాజమాన్యంలో బ్యాంక్ ఆఫ్ అమెరికా, క్యాపిటల్ వన్, జేపీమోర్గన్ చేజ్ ఉన్నాయి. పీఎన్‌సీ బ్యాంక్, ట్రూయిస్ట్, యూఎస్ బ్యాంక్, వెల్స్ ఫార్గో కూడా యజమానుల్లో ఉన్నాయి. జెల్లీ నెట్‌వర్క్ పూర్తిగా పనిచేస్తోందని ఎర్లీ వార్నింగ్ సర్వీసెస్ ప్రతినిధి తెలిపారు. ఇది సైబర్ దాడి ఫలితం కాదని చేజ్ స్పష్టం చేసింది. ఇది ఒంటరి ఘటన అని, సాఫ్ట్‌వేర్ లోపం తప్ప మరేదీ కారణం కాదని ఒత్తిడి చేసి చెప్పింది. వినియోగదారులకు తమ ఖాతాలు, నిధులపై ఇంకా ప్రవేశం ఉందని చేజ్ పేర్కొంది. సోమవారం రోజు ముగిసేలోగా సమస్య పరిష్కారమవుతుందని సంస్థ ఆశిస్తోంది. ఇటీవలి అంతరాయాలు కొద్ది రోజుల వ్యవధిలోనే జరిగాయి. అయినా వాటికి సంబంధం లేదని ప్రభుత్వ అధికారులు, సంస్థల నేతలు చెప్పారు. గురువారం మైక్రోసాఫ్ట్ అంతరాయం గంటల పాటు కొనసాగి, అవుట్‌లుక్, టీమ్స్, కోపైలట్ సేవలను తీవ్రంగా దెబ్బతీసింది. అప్‌గ్రేడ్ సమయంలో తలెత్తిన సాంకేతిక లోపమే అందుకు కారణమని తేలింది. సైబర్ దాడి లేదా కృత్రిమ మేధ ఏజెంట్ల చర్య వల్ల జరిగిందనడానికి ఆధారం లేదని మైక్రోసాఫ్ట్ తెలిపింది.

భద్రతా కమిటీ చైర్



ఎన్‌విడియా తన బోర్డులో కొత్తగా ఏర్పాటు చేసిన కమిటికి సుజానే నోరా జాన్సన్‌ను చైర్‌గా నియమించింది. ఈ కమిటీ జాతీయ భద్రతా విధానాలు, ఎగుమతి నియంత్రణల పాటింపును పర్యవేక్షిస్తుంది. ప్రపంచ వాణిజ్య ప్రమాదాలపై కంపెనీ ఎదుర్కొనే ముప్పును కూడా ఇది పరిశీలిస్తుంది. అధునాతన సెమికండక్టర్ల అంతర్జాతీయ వాణిజ్యంపై పరిశీలన పెరుగుతున్న సమయంలో ఈ నిర్ణయం వచ్చింది. ముఖ్యంగా అధిక సామర్థ్యం గల చిప్‌ల ఎగుమతిపై ఆంక్షలు కంపెనీకి సవాలుగా మారాయి. మంగళవారం, నవంబర్ 17న విడుదల చేసిన ప్రకటనలో ఎన్‌విడియా ఈ విషయం వెల్లడించింది. ఎన్‌విడియా బోర్డు డైరెక్టర్లు శాశ్వత జాతీయ భద్రత, ఎగుమతి నియంత్రణ పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. 2026 జూలైలో బోర్డులో చేరిన జాన్సన్ దీనికి నాయకత్వం వహిస్తారు. డైరెక్టర్లు స్టీఫెన్ సి. నీల్, జాన్ ఓ. దబీరి సభ్యులుగా నియమితులయ్యారు. ఎన్‌విడియా జాతీయ భద్రత, ప్రపంచ వాణిజ్య నిబంధనల పాటింపు బృందాలు ఇకపై నేరుగా ఈ కమిటీకే నివేదిస్తాయి. దీంతో ఈ రంగాల్లో కంపెనీ విధానాలు, ప్రమాద నిర్వహణపై కమిటీకి పర్యవేక్షణ అధికారం లభిస్తుంది. కమిటీ కనీసం త్రైమాసికానికి ఒకసారి సమావేశమవుతుంది. సమావేశాల్లో కంపెనీ యాజమాన్యంతో పాటు కార్యనిర్వాహక సెషన్లు కూడా ఉంటాయి. న్యాయం, జాతీయ భద్రత, వాణిజ్య నిబంధనల పాటింపు రంగాల్లో స్వతంత్ర బయటి నిపుణులను నియమించే అధికారం కమిటీకి ఉంది. అధునాతన ప్రాసెసర్ల సరఫరాలో ఎన్‌విడియా ప్రపంచ ఏఐ రంగంలో ప్రధాన లబ్ధిదారుగా నిలిచింది. జాన్సన్ అమెరికన్ వ్యాపారవేత్త, కార్పొరేట్ న్యాయవాది, గోల్డ్‌మన్ సాక్స్ మాజీ సీనియర్ అధికారి. ఆమె 21 ఏళ్లు గోల్డ్‌మన్ సాక్స్‌లో పనిచేశారు. 1992లో భాగస్వామి అయి, చివరకు వైస్ చైర్మన్ పదవికి ఎదిగారు. ఆమె ప్రస్తుతం ఇంటూట్ బోర్డు చైర్‌గా, ఫైజర్ డైరెక్టర్‌గా ఉన్నారు. 2026 కాదు, 2022 నుంచి యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా ట్రస్టీల బోర్డుకు చైర్‌గా ఉన్నారు; ఆ పదవి చేపట్టిన తొలి మహిళ ఆమె. హార్వర్డ్ లా స్కూల్ నుంచి జూరిస్ డాక్టర్ డిగ్రీ పొందారు.

మరో 1,000 విమానాల కొనుగోలుకు భారత్ సిద్ధం



ఢిల్లీ నుంచి అందిన సమాచారం ప్రకారం, విమాన ప్రయాణ డిమాండ్ పెరగడంతో భారత్ మరో 1,000 విమానాలు కొనుగోలు చేయడానికి సిద్ధమవుతోంది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ఈజిప్ట్ రాజధాని కైరోలో ఈ విషయం చెప్పారు. దేశానికి 2,000కు పైగా విమానాలు అవసరమని ఆయన తెలిపారు. ఇప్పటికే 1,200కు పైగా విమానాలకు ఆర్డర్లు ఇచ్చారు. అయినా కొరత కొనసాగుతోంది. ప్రపంచ ఉత్పత్తి అడ్డంకులు, సరఫరా గొలుసు ఆటంకాలు, ఇంజిన్ల కొరత, నైపుణ్యం ఉన్న సిబ్బంది లేకపోవడం ప్రధాన కారణాలు. విమానాల డెలివరీలో ఏళ్ల తరబడి జాప్యం జరుగుతోంది. కొన్ని సందర్భాల్లో 15 ఏళ్లు కూడా పట్టవచ్చు. త్వరగా సరఫరా చేయాలని విమాన తయారీదారులతో ప్రభుత్వం చర్చిస్తోంది. ఇండిగో ఎయిర్‌బస్‌కు 500 ఎ320 ఫ్యామిలీ విమానాలకు ఆర్డర్ ఇచ్చింది. తర్వాత 60 ఎ350 విమానాలకు కూడా ఆర్డర్ ఇచ్చింది. ఎయిర్ ఇండియా సమూహం 570 విమానాలకు చారిత్రక ఆర్డర్ ఇచ్చింది. ప్రయాణికుల సంఖ్య ఏటా సగటున 8.9 శాతం పెరగవచ్చని అంచనా. 2035 నాటికి వాణిజ్య విమానాల సంఖ్య సుమారు 2,250కు చేరవచ్చు. దీనికి 35,000 పైలట్లు, 34,000 సాంకేతిక సిబ్బంది అవసరం.



దక్షిణాఫ్రికా కోచ్ ఎరాస్మస్ అధికారులపై మ్యాచ్ ఫిక్సింగ్ ప్రశ్న లేవనెత్తారు



దక్షిణాఫ్రికా కోచ్ రాసీ ఎరాస్మస్ సోమవారం విలేకరుల సమావేశంలో అధికారులపై ఆరోపణలు చేశారు. ఫ్రాన్స్ చేతిలో 2119 తేడాతో ఓటమి తర్వాత ఆయన మాట్లాడారు. 17 అక్రమ హెడ్రాప్ ట్యాకిళ్లను అధికారులు గుర్తించలేదన్నారు. టీఎంఓ చూసి పట్టించుకోకపోతే అది మ్యాచ్ ఫిక్సింగ్ కాదా అని ఎరాస్మస్ ప్రశ్నించారు. అయితే ఇది ఆరోపణ కాదని ఆయన స్పష్టం చేశారు. ఐర్లాండ్‌తో జరిగే టెస్టుకు ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఐపీఎల్ నుంచి ధోనీ వీడ్కోలు, ఆర్‌సీబీ సహా నివాళుల వెల్లువ



మహేంద్ర సింగ్ ధోని ఐపిఎల్ నుంచి రిటైర్ అవుతున్నట్లు ప్రకటించడంతో క్రికెట్ ప్రపంచం నివాళులర్పించింది. దాదాపు రెండు దశాబ్దాల కెరీర్‌కు ఆయన ముగింపు పలికారు. చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజాన్ని మాజీ సహచరులు, ప్రత్యర్థులు, ఫ్రాంచైజీలు గుర్తుచేసుకున్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ధోనీ, విరాట్ కోహ్లీని ఆలింగనం చేసుకున్న ఫొటోను పంచుకుంది. ట్రోఫీలు, చిరస్మరణీయ క్షణాలు, చివరి బంతి విజయాలను ఆ జట్టు ప్రస్తావించింది. "ధన్యవాదాలు మహీ భాయ్" అని ఆర్‌సీబీ రాసింది. మాజీ లెగ్‌స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ధోనీ తనకు భారత అరంగేట్ర క్యాప్ ఇచ్చాడని గుర్తుచేశాడు. ధోనీ మార్గదర్శకత్వం తన ప్రయాణాన్ని తీర్చిదిద్దిందని చెప్పాడు. దీపక్ చాహర్ కూడా ధోనీతో ఫొటో పంచుకుని కృతజ్ఞతలు తెలిపాడు. రవీంద్ర జడేజా చెన్నై ఐపీఎల్ 2023 విజయం తర్వాత ధోనీని ఎత్తుకున్న ఫొటోను పంచుకున్నాడు. ఐపీఎల్ అధికారిక ఖాతా ధోనీకి ధన్యవాదాలు తెలిపింది. త్వరలో మెంటార్ ఎంఎస్‌డీని స్వాగతిస్తామని లీగ్ పేర్కొంది. మాజీ తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ధోనీ చెన్నైకు ట్రోఫీలకంటే ఎక్కువ ఇచ్చాడని రాశారు. ధోనీ 278 మ్యాచ్‌ల్లో 5,439 పరుగులు చేసి సీఎస్‌కేకు ఐదు టైటిళ్లు అందించాడు. 2027 సీజన్ నుంచి ఆయన జట్టు మెంటార్‌గా కొనసాగుతాడు. లక్నో సూపర్ జెయింట్స్ థలా శకం ముగియదని, పాత్ర మాత్రమే మారిందని రాసింది.

ఫిఫా వాతావరణ హోదాను సమీక్షించాలని ఐరాసను కోరిన ఫిర్యాదుదారులు

చమురు దిగ్గజం అరామ్‌కో ఒప్పందం, టోర్నమెంట్ విస్తరణపై విమర్శలు

ఫిఫా వాతావరణ చర్యల్లో "వైఫల్య చరిత్ర" కలిగి ఉందని ఫిర్యాదుదారులు ఆరోపించారు. ఐక్యరాజ్యసమితిని సంప్రదించి, ఫిఫా హోదాను సమీక్షించాలని కోరారు. ఇది ఫుట్‌బాల్ పాలక మండలిపై వచ్చిన తీవ్రమైన విమర్శ. ఫిఫా ఐరాస క్రీడా వాతావరణ చర్య చట్రంపై సంతకం చేసిన సంస్థ. ఈ హోదాను సమీక్షించాలనే డిమాండ్ ఇప్పుడు ఐరాస ముందుకు చేరింది. ఈ చట్రం క్రీడా సంస్థలను ఒకే తాటిపైకి తెచ్చే కూటమి. వాతావరణ మార్పును తట్టుకునే భవిష్యత్తు కోసం కలిసి పనిచేయాలని సభ్య సంస్థలను ఇది ప్రోత్సహిస్తుంది. ఫిఫా కూడా ఈ కూటమిలో సంతకందారుగా ఉంది. సంతకం చేసిన సంస్థలు కొన్ని స్పష్టమైన హామీలు ఇవ్వాల్సి ఉంటుంది. వాటిలో ప్రధానమైనది ఉద్గారాల తగ్గింపు. చట్రం ప్రకారం సంతకందారులు 2030 నాటికి గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను 50% తగ్గించాలి. ఈ లక్ష్యం ప్రతి సభ్య సంస్థకూ వర్తిస్తుంది. ఫిఫా కూడా ఈ గడువులోగా లక్ష్యాన్ని చేరుకోవాలి. ఉద్గారాల కోతను నిజంగా సాధిస్తుందా అనేదే ఇప్పుడు ప్రశ్న. సంతకందారులు కీలక భాగస్వాములతో కలిసి ఉమ్మడి వాతావరణ చర్య చేపట్టాలని కూడా చట్రం చెబుతోంది. అంటే ఒంటరిగా కాకుండా ఇతరులతో సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది. ఈ బాధ్యత ఫిఫాకు కూడా వర్తిస్తుంది. ఫిర్యాదుదారులు ఈ హామీల అమలుపైనే సందేహాలు లేవనెత్తారు. హోదా తొలగింపునకు కూడా చట్రంలో అవకాశం ఉంది. పాల్గొనడంలో నిజాయితీ లేదా పాల్గొనే సామర్థ్యంపై ఆందోళన ఉంటే సంతకందారు హోదాను తొలగించవచ్చు. ఫిఫా విషయంలో ఈ నిబంధనను వర్తింపజేయాలని ఫిర్యాదుదారులు కోరుతున్నారు. నిర్ణయం ఇప్పుడు ఐరాస సమీక్షపై ఆధారపడి ఉంది. ఫిఫా నిబద్ధత "నిజాయితీ"ని ఫిర్యాదుదారులు ప్రశ్నిస్తున్నారు. ఉద్గారాల కోత హామీలను నిలబెట్టుకునే సామర్థ్యంపై వారికి అనుమానాలు ఉన్నాయి. ఫిఫా ఇచ్చిన వాగ్దానాలకూ ఆచరణకూ మధ్య అంతరం ఉందన్నది వారి వాదన. ఈ ఆరోపణలే సమీక్ష డిమాండ్‌కు పునాది. ఫిఫా ప్రధాన స్పాన్సర్లలో చమురు దిగ్గజం అరామ్‌కో ఒకటి. ఈ ఒప్పందాన్ని, టోర్నమెంట్ విస్తరణను ఫిర్యాదుదారులు వాతావరణ వైఫల్యానికి ఉదాహరణలుగా చూపుతున్నారు. ఈ అంశాలపై ఫిఫా నుంచి స్పందన ఇంకా తెలియలేదు.



పాలస్తీనాను 4-1 తేడాతో చిత్తు చేసిన భారత్ అగ్రస్థానంలో

ఆసియా కప్ 2027 బెర్త్‌కు భారత్‌కు ఒక్క పాయింట్ మాత్రమే చాలు

కౌలాలంపూర్ ఫుట్‌బాల్ స్టేడియంలో భారత అండర్ 17 జట్టు పాలస్తీనా అండర్17 జట్టును 41 తేడాతో చిత్తు చేసింది. మలేషియాలో జరిగిన ఎఎఫ్‌సి అండర్17 ఆసియా కప్ క్వాలిఫయర్స్ గ్రూప్ ఇ పోటీల్లో ఇది చివరి మ్యాచ్‌కు ముందున్న మ్యాచ్. ఆట ఆరంభం శారీరకంగా, దూకుడుగా సాగింది. ఎనిమిదో నిమిషంలోనే కామ్‌గౌహావో డొంగెల్ గోల్ చేసి బ్లూ కోల్ట్స్‌కు ఆధిక్యం అందించాడు. ఈ గెలుపుతో భారత్ గ్రూప్‌లో అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. కొద్ది నిమిషాలకే మ్యాచ్ మలుపు తిరిగింది. రాజ్ సింగ్‌పై మొహమ్మద్ జమోర్ ఉద్దేశపూర్వకంగా దూకుడుగా ఫౌల్ చేశాడు. రిఫరీ అతనికి నేరుగా రెడ్ కార్డ్ చూపి మైదానం నుంచి పంపేశాడు. దీంతో పాలస్తీనా పది మందితో ఆడాల్సి వచ్చింది. పాలస్తీనా వెంటనే తేరుకుంది. 34వ నిమిషంలో యాజన్ అనస్ ఖలీఫా పెనాల్టీని గోల్‌గా మలిచాడు. దీంతో విరామానికి ముందు స్కోరు సమమైంది. భారత్ సాధించిన ఆధిక్యం కొద్దిసేపటికే కరిగిపోయింది. భారీ వర్షం కారణంగా మ్యాచ్ దాదాపు రెండు గంటలు ఆగిపోయింది. ఆట తిరిగి మొదలయ్యాక భారత్ మళ్లీ ముందంజ వేసింది. 52వ నిమిషంలో ముకుందో శక్తివంతమైన షాట్‌తో ప్రత్యర్థి వలను ఛేదించాడు. ఆ తర్వాత భారత్ పూర్తి నియంత్రణ సాధించింది. సమయం గడిచేకొద్దీ భారత్ పట్టు బిగించింది. గాంగ్టే, జోరమ్‌దింథారా చెరో గోల్ చేసి విజయాన్ని ఖాయం చేశారు. డొంగెల్, ముకుందో, గాంగ్టే, జోరమ్‌దింథారా స్కోరు షీట్‌లో చోటు సంపాదించారు. భారత్ మూడు పాయింట్లతో మైదానం వీడింది. ఈ విజయంతో భారత్ 9 పాయింట్లతో గ్రూప్ ఇ పట్టికలో అగ్రస్థానంలో ఉంది. జట్టు గోల్ తేడా +17కి చేరింది. ఆసియా కప్ 2027కు అర్హత సాధించడానికి భారత్‌కు ఇక ఒక్క పాయింటే అవసరం. ప్రతి గ్రూప్ నుంచి ఒక్క జట్టే తర్వాతి దశకు వెళ్తుంది. పాలస్తీనా మూడు మ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లతో, +4 గోల్ తేడాతో రెండో స్థానంలో ఉంది. సింగపూర్, మలేషియా చెరో మ్యాచ్ గెలిచి సమాన పాయింట్లతో ఉన్నాయి. మెరుగైన గోల్ తేడా (+3) వల్ల సింగపూర్ మూడో స్థానంలో, మలేషియా (1) నాలుగో స్థానంలో నిలిచాయి. గువామ్ ఆడిన అన్ని మ్యాచ్‌ల్లో ఓడి సున్నా పాయింట్లతో, 23 గోల్ తేడాతో చివరన ఉంది. భారత్ చేతిలో 120 తేడాతో ఓడిన ఆ జట్టు ఇప్పటివరకు ఒక్క పాయింట్ కూడా సాధించలేదు. యెమెన్‌కు చెందిన మొహమ్మద్ సాదిక్ అజీజ్ 6 గోల్స్‌తో రెండో స్థానంలో ఉన్నాడు. జోర్డాన్‌కు చెందిన ఫైసల్ అల్‌హౌరానీ 5 గోల్స్ చేశాడు. భారత్‌కు చెందిన రాజ్ సింగ్ 4 గోల్స్ సాధించాడు.



టొరంటో టెంపోకు తొలి పిక్ వాట్కిన్స్ అంచనా



టొరంటో టెంపో జట్టు 2027 డబ్ల్యూఎన్‌బీఏ డ్రాఫ్ట్‌లో నంబర్ 1 పిక్‌ను దక్కించుకుంది. యూఎస్‌సీ స్టార్ జుజు వాట్కిన్స్ అగ్రస్థానంలో ఎంపికయ్యే అవకాశం ఉంది. ఆదివారం జరిగిన లాటరీని టొరంటో గెలుచుకుంది. హ్యూస్టన్ కామెట్స్‌తో సమాన అవకాశాలు ఉన్నా టొరంటోనే విజేతగా నిలిచింది. వాట్కిన్స్ నిర్ణయమే డ్రాఫ్ట్ చుట్టూ ఉన్న అతిపెద్ద ప్రశ్న. ఆమెకు కాలేజీలో మరో ఏడాది అర్హత మిగిలి ఉంది. ప్రొఫెషనల్‌గా మారతారో లేదో ఆమె ఇంకా ధృవీకరించలేదు. ఎస్పెన్నియల్లీస్పోర్ట్స్ తాజా మాక్ డ్రాఫ్ట్‌లో వాట్కిన్స్‌ను టొరంటో మొదటి పిక్‌గా ఎంచుకుంది. నోట్రే డేమ్ గార్డ్ హన్నా హిడాల్గో రెండో స్థానంలో హ్యూస్టన్ కామెట్స్‌కు వెళ్తారు. ఆమె డ్రాఫ్ట్‌లోకి వస్తే ఈ తరగతిలో అగ్ర ప్రతిభావంతురాలిగా భావిస్తున్నారు. వాట్కిన్స్ 202526 కాలేజీ సీజన్‌కు ఏసీఎల్ గాయంతో దూరమైంది. అయినా యూఎస్‌సీ తరఫున మళ్లీ ఆడటం ప్రారంభించింది. ఆమె స్కోరింగ్, డిఫెన్స్ సామర్థ్యం ఆమెను ముందు వరుసలో నిలిపాయి. టెక్సాస్ ఫార్వర్డ్ మాడిసన్ బుకర్ మూడో స్థానంలో వాషింగ్టన్‌కు వెళ్తారు. వాషింగ్టన్ మిస్టిక్స్ చికాగో స్కైతో ట్రేడ్ ద్వారా మూడో పిక్ పొందింది. తర్వాతి రెండు పిక్‌లలో ఎల్ఎస్‌యూ గార్డ్ మికైలా విలియమ్స్ సియాటిల్‌కు, కాన్సాస్ గార్డ్ ఎస్‌మయా నికోల్స్ పోర్ట్‌ల్యాండ్ ఫైర్‌కు వెళ్తారు. లాస్ ఏంజెలెస్ స్పార్క్స్‌కు వరుసగా రెండు పిక్‌లు ఉన్నాయి. ఆరో స్థానంలో కెంటకీ సెంటర్ క్లారా స్లాక్ వెళ్తారు. ఏడో స్థానంలో ఎల్ఎస్‌యూ గార్డ్ మిలేసియా ఫుల్విలీ ఎంపికవుతారు. ఫుల్విలీ ఇటీవల అరెస్టయ్యారు, ఆమెపై అభియోగాలు ఉన్నాయి. దీంతో ఆమె ఎంపికపై అనిశ్చితి నెలకొంది. పోలీసు అధికారిని కొట్టారన్న ఆరోపణను ఆమె ఖండించారని నివేదిక పేర్కొంది. 2027 డబ్ల్యూఎన్‌బీఏ డ్రాఫ్ట్ ఏప్రిల్ 12న జరగనుంది. మాక్ డ్రాఫ్ట్ మొదటి రౌండ్‌లో 15 పిక్‌లను అంచనా వేసింది.

'ఇట్లు అర్జున' ఆద్యంతం ఆకట్టుకుంది..



వుదయం సినిమా: 'ఇట్లు అర్జున' ఆద్యంతం ఆకట్టుకుంది. అనీష్‌కు తొలి సినిమాతోనే ఛాలెంజింగ్ రోల్ రావడం, దాన్ని అద్భుతంగా నిరూపించుకోవడం, ప్రేక్షకుల ఆశీస్సులు పొందడం నిజంగా గొప్ప విషయం. తొలి సినిమాతోనే అంతటి అదృష్టాన్ని, విజయాన్ని అందుకున్న అనీష్‌కు అభినందనలు: థాంక్యూ మీట్‌లో మెగాస్టార్ చిరంజీవి– అనీష్‌ను చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. ఇంత గొప్ప విజయాన్ని అందించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు: కింగ్ నాగార్జునకింగ్ నాగార్జున సమర్పణలో వచ్చిన లేటెస్ట్ హార్ట్‌బ్రస్టర్ 'ఇట్లు అర్జున'. అనీష్ హీరోగా పరిచయమైన ఈ చిత్రంలో అనస్వర రాజన్ కథానాయికగా నటించింది. మహేష్ ఉప్పల ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. దర్శకుడు వెంకీ కుడుముల వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. 'ఇట్లు అర్జున' నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతున్న నేపథ్యంలో చిత్ర బృందం థాంక్ యూ మీట్ నిర్వహించింది. మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. థాంక్ యూ మీట్ లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇక్కడి వాతావరణం చూస్తుంటే నిజమైన సక్సెస్ అంటే ఏంటో మీ ఉత్సాహంలోనే తెలుస్తోంది. ఈ ఎనర్జీ చూస్తుంటేనే సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో అర్థమవుతోంది. హీరో అనీష్ చాలా అదృష్టవంతుడు. ఇండస్ట్రీలో ఉన్న ఎంతోమంది హీరోలు ఒక డెబ్యూ హీరోకు ఈ స్థాయిలో సపోర్ట్ చేయడం చాలా అరుదు. అది ఒక్క అనీష్‌కే దక్కింది. ఈ సినిమాలోని ఒక సాంగ్‌ను నాని రిలీజ్ చేశారు. ట్రైలర్‌ను తారక్ రిలీజ్ చేశారు. కింగ్ నాగార్జున గారు ఈ సినిమాకు వెన్నుముకలా నిలిచారు. రామ్ చరణ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చారు. ఇప్పుడు నేను ఈ వేడుకకు వచ్చాను. అంతేకాదు, ఈ సినిమా ప్రీమియర్స్‌కు వెంకటేష్ గారితో పాటు ఎంతోమంది వచ్చి అనీష్‌ను అభినందించారు. ఇంతమంది ఈ సినిమాను ఎందుకు ప్రేమిస్తున్నారు? ఇంతగా ఎందుకు సపోర్ట్ చేస్తున్నారు? అనే ఆలోచన మీకు రావచ్చు. దానికి కారణం నా మిత్రుడు మహేష్ రెడ్డి. ఆయన చేసుకున్న పుణ్యం, బాబాపై ఆయన కున్న భక్తి, సినిమా మీద ఆయనకున్న ప్రేమ, అభిమానం ఇవన్నీ ఈ సినిమాకు ఇంతటి సపోర్ట్ రావడానికి కారణమయ్యాయి.

'ఆకాశంలో ఒక తార' ట్రైలర్ రిలీజ్



వుదయం సినిమా: వెర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ 'ఆకాశంలో ఒక తార'తో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతున్నారు. పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్‌బాక్స్ మీడియా బ్యానర్లపై సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మించారు. ఈ సినిమాతో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా నటిగా పరిచయమవుతున్నారు. శ్రుతి హాసన్, రుహానీ శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, చార్ట్‌బస్టర్ పాటలు సినిమాపై మంచి అంచనాలను పెంచాయి. తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ సినిమా కథలోని భావోద్వేగాలను, పాత్రలను మరింత దగ్గరగా పరిచయం చేస్తోంది.మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన "మీ కలలు నిజం కావాలంటే ముందుగా మీరు కలలు కనాలి" అనే స్ఫూర్తిదాయకమైన మాటతో ట్రైలర్ మొదలవుతుంది. ఈ కథలో కల్పన అనే చిన్నారి ఆస్ట్రోనాట్ కావాలని కలలు కంటుంది. ఆమె ఆశయాన్ని చుట్టూ ఉన్నవాళ్లు ఎగతాళి చేసినా, తన అమాయకత్వంతో అవేవీ పట్టించుకోకుండా తన లక్ష్యం వైపు అడుగులు వేస్తుంది. ప్రతి కష్టంలోనూ ఆమెకు అండగా నిలుస్తూ, తన కలను నిజం చేయడానికి కృష్ణ అసాధారణమైన ప్రయత్నాలు చేస్తాడు. మరోవైపు, ఓ మిషన్ విఫలం కావడంతో పై అధికారుల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న ఏరోస్పేస్ ఇంజినీర్ రోహిణి రాకెట్ తయారు చేయడానికి సరైన టీమ్ కోసం వెతుకుతుంటుంది.ఒక చిన్నారి తన పట్టుదలతో ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని, అసాధ్యమనుకున్న తన కలను ఎలా నిజం చేసుకుందనే కథను పవన్ సాధినేని అద్భుతంగా తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది.

'ఐ హేట్ మ్యారేజ్' ట్రైలర్ విడుదల!

వుదయం సినిమా: సుగి విజయ్, జుప్పీ భద్ర (తొలి పరిచయం) హీరో హీరోయిన్లుగా నటిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'ఐ హేట్ మ్యారేజ్'. పరమేష్ రేణు కుంట్ల దర్శకుడు. ఆర్య సినిమా పతాకంపై మాదం దయానంద్, కార్తీక్ వెంపటి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి ప్రముఖ ఛాయాగ్రాహకుడు Vijay C Kumar డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీని అందించారు. ఈ నెల 27న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటి వరకు ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రతి కంటెంట్ మంచి ఆదరణ అందుకుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను మేకర్స్ సోమవారం విడుదల చేశారు. ట్రైలర్‌ను చూస్తుంటే నేటి తరం యువతకు నచ్చే అంశాలతో పాటు ప్రతి యువత ఈ సినిమాకు కనెక్ట్ అయ్యే విధంగా కనిపిస్తుంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " ప్రేమ, పెళ్లి, కెరీర్‌తో పాటు స్వతంత్రంగా జీవించాలనే నేటి Gen Z తరం ఆలోచనలు, ఇందులోని భావోద్వేగాలు ఆడియన్స్‌ను కట్టిపడేస్తాయి. ఎలాంటి సినిమాటిక్ అతిశయోక్తులు లేకుండా, నిజ జీవితం



లో యువత ఎదుర్కొనే భావోద్వేగాలు, నిర్ణయాలను సహజంగా ఆవిష్కరించే ప్రయత్నం ఈ చిత్రంలో కనిపించనుంది. కొత్త తరహా సినిమాలను ఆదరించే తెలుగు ప్రేక్షకులు ఈ చిత్రం తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉంది' అన్నారు. సుగి విజయ్, జుప్పీ భద్ర జంటగా నటించిన ఈ చిత్రంలో హారిక రాజేందర్, సాహితి కృష్ణ కీలక పాత్రల్లో నటించారు. పృథ్వీరాజ్, రవివర్మ అడ్డూరి,ప్రభావతి, ఆశిత వేముగంటి, లోహిత్ కుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రంలో బేబి తమోఘ్న, రాధ రాయసం, లక్ష్మి, జాకీర్, విజయ్ కుమార్, దాసరి పద్మ రేఖ, శ్రీదేవి ఆర్‌ఆర్‌ఆర్ మూవీకి సెంథిల్ కుమార్ కెమెరామెన్‌గా, ప్రవీణ్ పూడి ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ ఫిల్మ్ హౌస్‌ను ప్రారంభించారు. ఈ నిర్మాణ సంస్థ నుంచితొలి ప్రయత్నమైన 'కొక్కొరొకో', ఐదు విభిన్న పాత్రలతో కూడిన ఒక ఆంథాలజీ చిత్రంగా రాబోతోంది. ఈ సినిమాతో శ్రీనివాస్ వసంతాల దర్శకుడిగా పరిచయంఅవుతున్నారు. ఇప్పటికే 'కొక్కొరొకో' గ్లింప్స్, పోస్టర్లు అందరినీఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం నాడు ఫస్ట్ సింగిల్‌నురిలీజ్ చేశారు.'కొక్కొరొకో' నుంచి 'సీతాకోకమ్మ' అంటూ సాగే ఫస్ట్ సాంగ్‌ను రిలీజ్చేశారు. శీను, పార్వతిల మధ్య ఉన్న సున్నితమైన ప్రేమను ఒక హృద్యమైన బాణీతోఅందంగా పరిచయం చేస్తుంది. ఎస్. కృష్ణ ప్రసాద్ స్వరపరిచిన ఈ పాటలో శ్వేతామోహన్ తన మధురమైన గాత్రంతో ప్రతి స్వరానికి సున్నితత్వాన్ని జోడించారు.

'కొక్కొరొకో' నుంచి 'సీతాకోకమ్మ' పాట..

వుదయం సినిమా: ప్రముఖ దర్శకుడు, నిర్మాత రమేష్ వర్మ ప్రస్తుతం యంగ్ టాలెంట్‌నిప్రోత్సహిస్తున్నారు. ఇండస్ట్రీలోకి కొత్త తరాన్ని తీసుకు రావాలనేఉద్దేశంతోనే ఆర్వీ



'మైసా' నుంచి బ్యూటిఫుల్ మెలోడీ

వుదయం సినిమా: నేషనల్ క్రష్ రష్మిక మందన్న నటిస్తున్న పాన్ ఇండియా సినిమా 'మైసా'పై రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో అన్‌ఫార్ములా ఫిల్మ్స్ ఈ సినిమాను భారీ స్థాయిలో, హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ 'ఓ మైసా రే'లో రష్మిక చాలా పవర్‌ఫుల్, ఫెరోషియస్ అవతార్‌లో



కనిపించి తన పాత్ర ఎలా ఉండబోతుందో చూపించారు. మొదటి పాటలోని హై ఎనర్జీ, యాక్షన్ మూడ్‌కు భిన్నంగా ఇప్పుడు మేకర్స్ రెండో పాట 'ఏనాటి వరమో నువ్వు'ను రిలీజ్ చేశారు. చక్కని మెలోడీతో పాటు భావోద్వేగాలతో ఈ పాట వినేవారిని ఆకట్టుకుంటోంది.జేక్స్ బిజోయ్ ఈ పాటకు మంచి మెలోడీని అందించారు. వినసొంపైన ట్యూన్‌తో పాటు భావోద్వేగాలు కలిసేలా కంపోజ్ చేశారు. కృష్ణ తేజస్వి తన వాయిస్‌తో పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. రెహమాన్ రాసిన లిరిక్స్ ఒక తండ్రికి తన కూతురిపై ఉండే నిస్వార్థమైన ప్రేమను, ఆప్యాయతను చక్కగా తెలియజేస్తున్నాయి. జీవితంలో అత్యంత స్వచ్ఛమైన, విలువైన బంధాల్లో ఒకటైన తండ్రి, కూతుళ్ల అనుబంధాన్ని ఈ పాట చాలా అందంగా చూపిస్తుంది.

'చీన్ టపాక్ డుండుం' నుంచి లవ్ సాంగ్

వుదయం సినిమా: విలేజ్ టాకీస్ బ్యానర్ మీద శ్రీను నాగులపల్లి నిర్మాణంలో శ్రీనివాస్ గవిరెడ్డి, బ్రిగిడ సాగా ప్రధాన పాత్రల్లో వై.ఎస్. లోహిత్ తెరకెక్కించిన చిత్రం 'చీన్ టపాక్ డుండుం'. ఈ మూవీకి సంబంధించిన మ్యూజికల్ ప్రమోషన్స్‌ని ప్రారంభించారు. ఈ క్రమంలోనే 'మరొక్కసారి' అంటూ సాగే ఫీల్ గుడ్, లవ్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటకు తిరుపతి జవ్వాన సాహిత్యం, పిఆర్ (పెద్దపల్లి రోహిత్) బాణీ చక్కగా కుదిరాయి. ఇక మెలోడీ పాటలకు కేరాఫ్ అడ్రస్ అయిన సింగర్ కార్తీక్ గాత్రం ఈ పాటను మరో స్థాయికి తీసుకు వెళ్లాయి.'మరొక్కసారి' అంటూ సాగే ఈ పాట లిరికల్ వీడియో ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. కొరియోగ్రాఫర్ విష్ణు ప్రెజర్వర్ కంపోజ్ చేసిన హుక్ స్టెప్ కూడా బాగుంది. లీడ్ పెయిర్ ఫ్రెష్‌గా కనిపిస్తున్నారు. గ్రామీణ వాతావరణాన్ని ఈ పాటలో చక్కగా చూపించారు. ఇదొక విలేజ్, లవ్, కామెడీ ఎంటర్టైనర్‌గా రాబోతోందని పాటని చూస్తే అర్థం అవుతోంది. త్వరలోనే మేకర్స్ ఈ సినిమాకి సంబంధించిన రిలీజ్ డేట్‌ని ప్రకటించనున్నారు.ఈ 'చీన్ టపాక్ డుండుం' డిజైనర్‌గా పని చేస్తున్నారు. పీఆర్ పాటలకు సంగీతం అందిస్తుండగా.. సురేష్ బొబ్బిలి నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారు.



'కత్తి కాంతారావు జాతీయ పురస్కారం'

వుదయం సినిమా: తెలుగు ఫిలిం టెలివిజన్ వెల్ఫేర్ పోరం 'మరియు భారత్ కల్చరల్ అకాడమీ సంయుక్తంగా, ప్రతి సంవత్సరం కళా ప్రపూర్ణ కత్తి కాంతారావు జన్మదినోత్సవాన్ని పునస్మరించుకుని గత 24 సంవత్సరాలుగా పలువురు సినీ ప్రముఖులను సన్మానిస్తూ కత్తి కాంతారావు పేరున జాతీయ పురస్కారాలను అందిస్తున్నది. కాగా 2026 జాతీయ పురస్కారానికి గాను ఎంపికయ్యారు నటుడు హీరో సుమన్. దాదాపు 300కు పైగా తెలుగు ..తమిళ, మళయాళ, కన్నడ చిత్రాలలో నటించి, పౌరాణిక పాత్రలైన శ్రీవేంకటేశ్వర స్వామిగా.. శ్రీ రాముడిగా ...శ్రీకృష్ణుడిగా, యంగ్ అండ్ డైనమిక్ పోలీస్ ఆఫీసర్ గా, యాక్షన్ చిత్రాల హీరోగా, కరాటే యోధుడు అయిన సుమన్ అనేక పాత్రలలో నటించి ప్రేక్షకుల హృదయాలలో గొప్ప స్థానం సంపాదించుకున్నసుమన్. ఈ అవార్డు కమిటి చైర్మన్ K.V.రమణా చారి..(IAS). సి.పార్థసారథి. IAS(Rtd) నాగబాల డి. సురేష్ కుమార్ కో చైర్మన్స్ గా వ్యవహరించారు.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sri Rama Avadutha Offset, 9-2-57, Mayuri Centre, Khammam - 507001 and Published from H. No. 10-6-77, Mamillagudem, Khammam - 507001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. APTEL/2013/53008. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.